



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 116 | వెల : 4 | శుక్రవారం 11 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# సంస్థల పనులు మొదలయితేనే లక్ష్యం

**●ఎస్ఐపీబీ సమావేశంలో చంద్రబాబు**

**అమరావతి,ఏప్రిల్ 10:**

రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్న సంస్థలు ఉత్పత్తి మొదలు పెడితేనే లక్ష్యం చేరినట్లు అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ఆయా సంస్థలు త్వరగా పనులు చేపట్టాల్సి ఉందన్నారు. పెట్టుబడుల సాధన ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలన్నారు. సచివాలయంలో గురువారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఎస్ఐపీబీ సమావేశం జరిగింది. మంత్రులు లోకేశ్, టీ-జీ భరత్, అనగాని సత్యప్రసాద్, సుభాష్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలో వివిధ పరిశ్రమల ఏర్పాటు-ప్రతిపాదనలపై చర్చించిన సీఎం.. వాటికి ఆమోదం తెలిపారు. సంస్థల ఏర్పాటు అనంతరం ఉద్యోగాలు పొందిన వారి వివరాలతో త్వరలో పోర్టల్ ఏర్పాటు చేస్తాం. ఐటీ- కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపులు ఉంటాయి. కొత్తగా రాష్ట్రానికి రూ.31,167 కోట్ల పెట్టు-బడులు, 32,633 ఉద్యోగాలు వచ్చాయి. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల కాలంలో 5 ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. కూటమి ప్రభుత్వంలో 11 నెలల్లోనే 5 సమావేశాలు నిర్వహించామని అన్నారు.

# యంగ్ ఇండియా పోలీసు స్కూల్ అత్యంత ముఖ్యమైనది: రేవంత్ రెడ్డి



**హైదరాబాద్:** మంచిరేవులలో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ విద్యాసంస్థ ప్రారంభోత్సవ శిలాఫలకాన్నిసిఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. తదుపరి రంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటించారు. మంత్రి శ్రీధర్ బాబు, పోలీస్ ఉన్నతాధికారులు, పలువురు ప్రజాప్రతిని ధులు పాల్గొన్నారు. తరగతి గదులను సిఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ..పోలీసులకు యంగ్ ఇండియా పోలీసు స్కూల్ అత్యంత ముఖ్యమైనదని తెలిపా రు. పోలీసుశాఖపై తమకు స్పష్టమైన ఆలోచన ఉందని అన్నారు.కొందరు ఉద్యమ

వివరాలు 2లో

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

**● జింకలు చనిపోయినా పట్టించుకోరా..?**

**● కంచె గచ్చిబౌలి భూములపై నివేదిక ఇచ్చాం**

**● మీడియా సమావేశంలో హరీష్ రావు వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్10:** చెట్ల నరికివేత విషయంలో పేద రైతుకు ఒక న్యాయం, రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా.. అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశ్నించారు. తాజ్‌కృష్ణ హోటల్‌లో సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి కంచ గచ్చిబౌలి భూములపై ఫిర్యాదును ఇచ్చిన అనంతరం తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కంచ గచ్చిబౌలిలో రాష్ట్ర ప్రభుత్వం నియమ నిబంధనలు ఉల్లంఘి ంచి పండుగ రోజుల్లో, సెలవు దినాల్లో అడవుల విధ్వంసానికి వన్యప్రాణుల విధ్వంసానికి పాల్పడిన తీరును సెంట్రల్ ఎన్విరాన్‌మెంట్ అడ్వైజర్ కమిటీకి వివరించామని అన్నారు. ఈ రాష్ట్రంలో అడవుల విధ్వంసం, వన్య ప్రాణుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరిస్తుందో పూర్తిగా ఆధారాలతో సహా కమిటీకి అందజేశాం. కమిటీ కొన్ని ప్రశ్నలు వేస్తే వాటికి కూడా వివరంగా సమాధానం ఇచ్చామని హరీశ్‌రావు తెలిపారు. ఒక పేద రైతు తన పొలంలో ఉన్న చింత చెట్టునో, వేప చెట్టును నరికేస్తే

వివరాలు 2లో



# రాణా పాక్ జాతీయుడు కాదు

**అతను కెనడా పౌరసత్వం కలిగి ఉన్నాడు**

**పాకిస్థాన్ తప్పించుకునే యత్నం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** ముంబై ఉగ్రవాద దాడుల్లో 166 మంది మరణానికి కారణమైన పాక్-కెనెడియన్ ఉగ్రవాది తహవూర్ రాణాని భారత్‌కి తీసుకువచ్చారు. అమెరికా అతడిని ఇండియాకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. గురువారం భారతీయ అధికారులు, రాణాని ఢిల్లీకి చేర్చారు. ఇతడిని ప్రశ్నించేందుకు ఎన్ఐఏ, ఇతర ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు ప్రశ్నించేందుకు సిద్ధమయ్యాయి. ఇదిలా ఉంటే, ఈ వ్యవహారానికి పాకిస్తాన్ దూరంగా ఉంది. కెనడాకు వెళ్లిన తర్వాత తన పౌరసత్వాన్ని

వివరాలు 2లో

# కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

**●ప్రభుత్వ అధికారలతో సాధికారిక కమిటీ భేటీ**

**●నివేదిక సమర్పించిన ప్రభుత్వం**



**హైదరాబాద్,ఏప్రిల్10:** నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో పర్యావరణ, అటవీ శాఖల కేంద్ర సాధికారిక కమిటీతో తెలంగాణ ప్రభుత్వ అధికారులు భేటీ అయ్యారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమిని పరిశీలించేందుకు కేంద్ర సాధికారిక కమిటీ హైదరాబాద్‌కు వచ్చింది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేసింది. గచ్చిబౌలి భూముల వ్యవ హారంలో గురువారం కమిటీ వరుస సమావేశాలు నిర్వహించింది. ఉదయం భూములను సందర్శించిన కమిటీ క్షేత్రస్థాయిలో పరిస్థితులపై వివరాలను తెలుసుకుంది. అనంతరం ఎంసీహెచ్‌ఆర్‌డీలో విద్యార్థి సంఘాల నేతలతో భేటీ అయి.. వివరాలు సేకరించింది. అనంతరం అధికారులతో భేటీ అయింది. దాదాపు 3 గంటలపాటు ప్రభుత్వ అధికారులతో కమిటీ భేటీ అయింది. సీఎస్ శాంతకుమారి, పరిశ్రమల శాఖ కార్యదర్శి, టీ-జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి,

వివరాలు 2లో



# దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉంది:రఘునందన్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్10:** హైదరాబాద్ నగరంలోని కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బీజేపీ నేత, మెదక్ లోక్‌సభ సభ్యుడు రఘునందన్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. 400 ఎకరాల భూముల అంశంలో దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉందని కేటీఆర్, హరీశ్ రావునుద్దేశించి అన్నారు. బీఆర్ఎస్ నేతల తీరుపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో భూములను అడ్డగోలుగా అమ్మేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఇప్పుడు ప్రశ్నిస్తున్న కేటీఆర్, హరీశ్ రావు ఎక్కడకు పోయారని నిలదీశారు. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) భూములపై ఎందుకు సమీక్ష చేయలేదో చెప్పాలన్నారు. హెచ్‌సీయూ రికార్డుల్లోకి ఎందుకు ఎక్కించలేదని నిలదీశారు.ఇప్పుడు మాత్రం బీఆర్ఎస్ నేతలు మొసలి కన్నీరు కారుస్తున్నారని ఆరోపించారు.

వివరాలు 2లో

# ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ

**● ప్రతి ఒక్కరూ దీనిని హర్షించాల్సిందే: ● మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్,ఏప్రిల్10:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకం దేశవ్యాప్తంగా మరెక్కడా లేని విధంగా విస్తృతంగా కొనసాగుతోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ పథకాన్ని పూర్తి పర్యవేక్షణతో నిర్వహించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఇది సామాన్య ప్రజల జీవన ప్రమాణాన్ని మెరుగుపరిచే గొప్ప కార్యక్రమం అన్నారు. మూడు కోట్ల మందికి ప్రతి నెలా నాణ్యమైన సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణే. దేశంలో ఎక్కడా ఇటు-వంటి పథకం అమలులో లేదని మంత్రి తెలిపారు. గతంలో సరఫరా చేస్తున్న దొడ్డు బియ్యం పేదలకు చేరకపోవడం వల్లనే ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఎంపిక చేసిందని తెలిపారు. అది మధ్యలోనే దారి మళ్లి, అసలు లబ్దిదారులకు చేరకుండా తేడా వచ్చింది. అందుకే ఈసారి సన్న బియ్యాన్ని తీసుకువచ్చామని వివరించారు. ఈ పథకం విజయవంతం కావాలంటే, ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో పథకం అమలును దగ్గర నుండి పర్యవేక్షించాల్సిందే అని మంత్రి స్పష్టం చేశారు. సన్న బియ్యం పేదలకు న్యాయంగా అందేలా చూసే బాధ్యత ప్రతి ప్రజాప్రతినిధిదని అన్నారు. ప్రతి ప్రజాప్రతినిధి, ఒక్కసారి అయినా సన్న బియ్యం తీసుకునే లబ్దిదారుల ఇంటిలో భోజనం చేయాలి. అప్పుడే వారు తినే అన్నం నాణ్యత ఎలా ఉందో తెలిసి వస్తుంది. ప్రభుత్వం ఈ పథకాన్ని కేవలం రేషన్ సరఫరాగా కాకుండా, ఆహార భద్రతకు సంకేతంగా తీసు కుంటోంది. అన్ని శాఖల సమన్వయంతో సన్న బియ్యం సరఫరాలో అక్రమాలు, లోపాలు

వివరాలు 2లో



**- వారిని అంగన్ వాడీల్లో చేర్పించాలి - పిల్లలకు పోషకాహారం అందించేలా కృషి - అధికారులకు సూచించిన మంత్రి సీతక్క**

# బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

**హైదరాబాద్,ఏప్రిల్10:** బడిబాట తరహాలో పిల్లలను గుర్తించి అంగన్‌వాడీల్లో చేర్పించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క సూచించారు. ప్రస్తుతం 30 కేంద్రాల్లో ఒక్క చిన్నారి కూడా లేకపోవడం, 198 కేంద్రాల్లో 5 మంది లోపే ఉండటం, 586 కేంద్రాల్లో 10 మంది లోపే ఉండటం ఆందోళన కలిగించే విషయం అని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణ సచివాలయంలో సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ, ఇతర అధికారులు, జిల్లా సంక్షేమ అధికారులు పాల్గొన్నారు. సీతక్క పేర్కొన్నట్టుగా, పోషకాహార తెలంగాణే మన లక్ష్యం. అందుకు అంగన్‌వాడీ సిబ్బంది చిత్తశుద్ధితో పని చేయాలన్నారు.. రాష్ట్రంలో 313 అంగన్‌వాడీ కేంద్రాలు ఇంకా తెరుచుకోకపోవడాన్ని తప్పుపడుతూ, చిన్నారులు లేరనే సాకుతో వ్యవస్థను నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. సిబ్బందిని ఉత్తేజపరిచేందుకు త్వరలో గ్రేడింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనున్నట్టు మంత్రి

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india  News9India_  news9telugudaily

## యంగ్ ఇండియా పోలీసు స్కూల్ అత్యంత ముఖ్యమైనది: రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

నేతలం, తెలంగాణ ప్రదాతలమని అనుకుంటున్నారని చెప్పారు. యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని తెలియజేశారు. 16 నెలలైన బ్రాండ్ ఎందుకు సృష్టించుకోలేదని కొందరు అడిగారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాల్లో కనీస వసతులు కూడా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలో ఉందని, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ కు నిధులు సమకూర్చుకోవాలని వెల్లడించారు. రూ. 100 కోట్లతో కార్పస్ ఫండ్ ను సమకూర్చుకోవాలని కోరారు. నిధుల విషయంలో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. యంగ్ ఇండియాలో భాగంగా చదువు, ఉపాధే తమ బ్రాండ్ అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## రాణా పాక్ జాతీయుడు కాదు

(మొదటి పేజీ తరువాయి)

పునరుద్ధరించు కోవడానికి రాణా ఎలాంటి ప్రయత్నాలు చేయలేదని, అంటే కెనడాకు వలస వెళ్లిన వారికి పాకిస్తాన్ ద్వంద్వ పౌరసత్వాన్ని అనుమతించదని, రాణా కెనెడియన్ జాతీయుడిని స్పష్టంగా ఉందని పాకిస్తాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి షఫ్కత్ అలీ ఖాన్ చెప్పినట్లు- పాకిస్తాన్ నివేదించింది. తహవూర్ రాణా గత రెండు దశాబ్దాలుగా పాక్ పత్రాలను పునరుద్ధరించలేదని వెల్లడించారు. అయితే, ఉగ్రవాది రానాకి పాకిస్తాన్ సైన్యం, ఆ దేశ గూఢచార సంస్థ ఇంటర్ సర్వీసెస్ నిషేధిత ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాలు ఉన్నాయి. ఈ మూడింటి సమన్వయంతోనే ముంబై ఉగ్రదాడులు జరిగాయనేది ఓపెన్ సీక్రెట్. రాణా మరో ఉగ్రవాది పాకిస్తానీ అమెరికన్ డేవిడ్ కోల్మన్ హెడ్లీకి సహాయం చేయడంలో కీలక పాత్ర పోషించాడని నిఘా సంస్థలు భావిస్తున్నాయి. అంతకుముందు, కోపెన్‌హాగన్‌లోని ఒక వార్తాపత్రికపై దాడి చేయడానికి ప్లాన్ చేయడం, ముంబై దాడులకు కారణమైనందుకు, పాకిస్తాన్‌కి చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాతో సంబంధాల ఉన్న కారణంగా అక్టోబర్ 2009లో అమెరికా ఎఫ్‌బీఐ రాణాని అరెస్ట్ చేసింది. రెండు ఏళ్ల తర్వాత దోషిగా నిర్ధారించబడ్డాడు.

## కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించిన కేంద్ర కమిటీ

(మొదటి పేజీ తరువాయి)

డీజీపీ జితేందర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్, రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు సమావేశానికి హాజర య్యారు. 400 ఎకరాల భూమికి సంబంధించిన రికార్డులు, ప్రభుత్వ విధివిధానాలు, ఈ క్రమంలో చోటుచేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు కమిటీ-కి నివేదిక సమర్పించారు. తాజ్ కృష్ణలో భారాస నేతలతో భేటీ అయింది. మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలోని బృందం ఈ వ్యవహారంపై కమిటీకి నివేదిక ఇచ్చింది. హెచ్‌సీయూ పాలకవర్గం, భాజపా ఎంపీలతోనూ భేటీ అయిన కమిటీ-.. భూముల అంశంపై సమగ్ర వివరాలు తీసుకుంది. టీ-జీఐఐసీ ఈ భూములను చదును చేపట్టిన నేపథ్యంలో.. సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. దీనిపై క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నివేదిక అందజేయాలని కమిటీకి సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే బుధవారం సెంట్రల్ ఎంపవర్ కమిటీ- ఛైర్మన్ సిద్ధాంత దాస్, మరో ఇద్దరు సభ్యులు హైదరాబాద్‌కు వచ్చారు. వీరు కంచ గచ్చిబౌలి భూముల్లో పరిశీలన జరిపి.. వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేసి సుప్రీంకోర్టుకు నివేదిక అందించనున్నారు.

## ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

లేకుండా చూడటం, అధికారుల కర్తవ్యం అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా.. 'సన్నబియ్యం విషయంలో ప్రతిపక్షాల ఆరోపణలను అధికార పార్టీ ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి. గతంలో సంవత్సరానికి 24 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యం లబ్ధిదారులకు పంపిణీ చేశాం. ఇప్పుడు 30 లక్షల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినపుడు 90 లక్షల రేషన్ కార్డులు ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి కేవలం 49 వేల కార్డులే ఎక్కువ ఇచ్చారు. ఇప్పుడు 30 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. ప్రజాపాలనలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు కలెక్టర్లు పరిశీలిస్తున్నారు. ప్రతీ అర్హునికి రేషన్ కార్డును అందిస్తామని మంత్రి ఉత్తమ్ తెలిపారు.

## దొంగే దొంగ దొంగ అని అరిచినట్లుగా ఉంది:రఘునందన్ రావు

(మొదటి పేజీ తరువాయి)

విశ్వ విద్యాలయ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. హెచ్‌సీయూ భూములను కాపాడాలని తాము కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిశామని, ఇంచు భూమి పోకుండా విద్యార్థుల తరపున పోరాడుతామని హామీ ఇచ్చారు.

# చెట్లను నరికివేస్తే చర్యలేవీ

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మార్వో, ఎస్ఐ వచ్చి కేసులు పెడుతుంటారు. లక్షల రూపాయాల పెనాల్టీ విధిస్తుంటారు. కంచ గచ్చిబౌలిలో వందలాది ఎకరాల్లో వేలాది చెట్లు- నరుకుతుంటే రెవెన్యూ, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ ఏం చేస్తుందని ప్రశ్నించారు. పేద రైతుకు ఒక న్యాయం.. రేవంత్ రెడ్డికి ఒక న్యాయం ఉంటదా..అని హరీశ్‌రావుపేర్కొన్నారు. జూబ్లీ హిల్స్, బంజారాహిల్స్‌తో పాటు- నగరంలో ఎక్కడైనా ఇల్లు కట్టాలంటే.. వాల్టా చట్ట ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో అయితే రూ. 50, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ. 100 చలాన్ కట్టి.. ఇల్లు కట్టాలని చెట్లు నరికేస్తున్నానని దరఖాస్తు చేయాలి. ఆ దరఖాస్తు పరిశీలించిన తర్వాత కమిటీ ఒక్కొక్క చెట్టుకు రూ. 450 డిపాజిట్ చేయమని చెబుతుంది. ఒక చెట్టు కొడితే రెండు చెట్లు- పెంచాలని సూచిస్తుంది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దరఖాస్తు పెట్టలేదు.. అటవీశాఖ అనుమతి తీసుకోలేదు. అటవీ భూముల్లోనే కాదు.. సొంత పట్టా భూమి, ఇంటి నిర్మాణంలోనూ చెట్లు కొడితే అనుమతి తీసుకోవాల్సిందేనని చట్టం చెబుతుంది. లక్షల రూపాయాలు పెనాల్టీ వేస్తుంటారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం వేలాది చెట్లను నరికేస్తుంది. పోలీసుల రక్షణలో 50 బుల్డోజర్లు పెట్టి చెట్లను ఊచకోత కోశారు అని హరీశ్‌రావు తెలిపారు.ఒక్క జింకను చంపిన సల్మాన్‌ఖాన్‌ను జైల్లో వేశారు.. మరి మూడు జింకలను చంపిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై చర్యలేవి అని హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలిలో మూడు జింకలు చనిపోయాయని ఆధారాలతో సహా బయటకు వచ్చాయి. గూడును చెదరగొట్టడంతో దిక్కులేక కుక్కల దాడిలో జింకలు చనిపోయాయి. సల్మాన్‌ను ఒక జింకను చంపితే జైల్లో వేశారు. మరి మూడు జింకల మరణానికి కారణమైన రేవంత్ రెడ్డిపై న్యాయపరమైన చర్య తీసుకోవాలి కదాని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# బడిబాట తరహాలో పిల్లలను గుర్తించాలి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. మంచి గ్రేడింగ్ పొందిన సెంటర్ల సిబ్బందికి మరియు సంబంధిత జిల్లా అధికారులకు అవార్డులు అందిస్తామని చెప్పారు. అలాగే సరఫరా సామాగ్రిలో నాణ్యత లోపించినట్టయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల సంఖ్య పెరగాల్సిన బాధ్యత అధికారులదేనని మంత్రి స్పష్టం చేశారు. కందిపప్పు కొనుగోళ్ల విషయంలో నిబంధనల ప్రకారం ఈ-టెండర్ విధానాన్ని పాటించాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. పాత కాంట్రాక్టర్లకు నామినేషన్ పద్ధతిలో అప్పగించడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇకపై జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని డిస్టిక్ ప్రొక్యుర్‌మెంట్ కమిటీ ద్వారా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. సామ్, మామ్ ద్వారా బలహీన చిన్నారులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, 50 శాతం కేసుల్లో అసలు రిపోర్ట్ చేయకపోవడం వల్ల పలు సమస్యలు తలెత్తుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. అలాగే బాల్యవివాహాలు, పిల్లల అమ్మకాలు, నిబంధనలకు వ్యతిరేకంగా జరిగే దత్తత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# 23 వేల ఎకరాల్లో పంటనష్టం

- తొలుత 8,408 ఎకరాలుగా నిర్ధారణ
- తాజాగా మరో 14,956 ఎకరాల్లో నష్టం
- వివరాలు వెల్లడించిన మంత్రి తుమ్మల



హైదరాబాద్, ఏప్రిల్ 10 : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రాష్ట్రవ్యాప్తంగా 23,364 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. గతనెల కురిసిన వర్షాలకు 8,408 ఎకరాల దెబ్బతిన్నట్టు నిర్ధారణ అయిందని, బాధిత రైతులకు త్వరలోనే పరిహారం అందిస్తామని తెలిపారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు 14,956 ఎకరాల్లో పంటనష్టం జరిగినట్టు ప్రాథమిక అంచనా వేసినట్టు తెలిపారు. 'గ్రామ గ్రామానికి జయశంకర్ వ్యవసాయ వర్సిటీ నాణ్యమైన విత్తనం' అనే నూతన కార్యక్రమాన్ని జూన్ తొలివారంలో సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్టు మంత్రి తెలిపారు. ఈ పథకం కింద వ్యవసాయ యూనివర్సిటీ అభివృద్ధి చేసిన నాణ్యమైన విత్తనాలను అందించనున్నట్టు తెలిపారు. ప్రతి గ్రామంలో మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన అభ్యుదయ రైతులకు ఈ పథకం కింద విత్తనాలను పంపిణీ చేస్తామని తెలిపారు.

# స్లాట్ బుకింగ్ గ్రాండ్ సక్సెస్

**హైదరాబాద్ :** ప్రజలకు సులువుగా న్యాయమైన, వేగవంతమైన సేవలు అందించడ మే లక్ష్యంగా సబ్ రిజిస్ట్రార్ కా ర్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సేవలను ప్రారంభించినట్లు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని 22 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో గురువారం నుంచి స్లాట్ బుకింగ్ విధానం అమల్లోకి వ చ్చిందని, ఇక్కడ వచ్చే ఫలితాలను దృష్టిలో పెట్టుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రెవెన్యూ విభాగంలో ఏ సంస్కరణ చేపట్టినా, ఏవిధానపరమైన నిర్ణయం తీసుకున్నా ప్రజల కోణంలోనే ఉండాలని అధికారులకు ఆయన సూ చించారు. తొలిరోజు స్లాట్ బుకిం గ్ అమలు, ప్రజల నుంచి వస్తున్న స్పందనను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం తొలిరోజు గురువారం నాడు 626 మంది స్లాట్ బుకింగ్ చేసుకున్నారని ఆయన తెలిపారు. సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా రిజిస్ట్రేషన్‌ల కోసం వచ్చి గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించి క్యూ లైన్లలో నిల్చోనే పరిస్థితికి అడ్డుకట్ట వేసేందుకు, సమయాన్ని ఆదా చేసేందుకు, పారదర్శకతను తీసుకురావడానికి ఈ స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చామని మంత్రి పొంగులేటి తెలిపారు. త్వరలో క్యూలైన్లకు గుడ్‌బై చెప్పే రోజులు వస్తాయని, దళారులు ప్రమేయం కూడా ఉండబోదన్నారు. ఈ స్లాట్ బుకింగ్ ద్వారా కేవలం 10 నుంచి 15 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్‌ల ప్రక్రియ పూర్తి అవుతుండడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ శాఖ అధికారిక వెబ్ సైట్ %తీవస్త్రఅం- "తీఫ్అశీత్.వశ్రీఖఅస్త్రుఅఖ.స్త్రశీజ.ఱఅ% స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏరోజు వీలుంటే ఆ రోజు ఆ సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని అలాగే సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలు మెరుగైన సేవలు అందుతా యని ఆయన అన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయిమెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చన్నారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎటువంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చన్నారు.


స్లాట్ బుకింగ్ వల్ల కొనుగోలుదారులు, అమ్మకం దారులు, సాక్షులు తగిన సమయంలోనే రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు చేరుకోవడానికి వీలు కలుగుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. పారదర్శకతతో మధ్యవర్తుల ప్రభావానికి తెరపడనుందని మంత్రి పేర్కొన్నారు. **స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉంది: గట్టు శ్రీనివాస్, రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన వ్యక్తి...** స్లాట్ బుకింగ్ విధానం అద్భుతంగా ఉందని రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన గట్టు శ్రీనివాస్ (మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్) పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఓ ఆస్తి కొనుగోలు కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకున్నానని ఆయన తెలిపారు. ఈ నూతన విధానం ద్వారా క్రయ, విక్రయదారులకు చాలా సౌకర్యంగా ఉందన్నారు. రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని నిర్ణీత సమయానికి వెళ్లాలని, మొదటిరోజే కేవలం 20 నుంచి 30 నిమిషాల వ్యవధిలో ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిందని ఆయన తెలిపారు. తామే రిజిస్ట్రేషన్ మాడ్యూల్లో డాక్యుమెంట్‌లను అప్‌లోడ్ చేశామని అన్నీ ఆన్‌లైన్‌లో జరిగినందున ఎక్కడా ఇబ్బంది పడలేదని, తమకు సమయం ఆదా అయిందని, ఎక్కడా అసౌకర్యం లేదని, రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది చాలా సేవాభావంతో సహకరించారని ఆయన తెలిపారు. ఈ కొత్త స్లాట్ బుకింగ్ విధానం చాలా బాగుందని, అధికారులపై ఒత్తిడి కనిపించలేదని, ఎటువంటి అదనపు ఖర్చులు లేకుండా సులభంగా సాగిందని శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. **కొత్త విధానం బాగుంది: ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)**కొత్త విధానం బాగుందని ఘన శ్యామ్ పటేల్, (శంషాబాద్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్)కు వచ్చిన వ్యక్తి కితాబునిచ్చారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం తొలిరోజున కొంత సమయం తీసుకున్నా రిజిస్ట్రేషన్ ప్రక్రియ సాఫీగా సాగిందని ఆయన తెలిపారు. గురువారం తన ఫ్లాట్‌ను మరొకరికి రిజిస్ట్రేషన్ చేయించానని, మొత్తం ప్రక్రియ చాలా వెసులుబాటుగా, సమయం ఆదా చేసేవిధంగా ఉందని ఆయన ప్రశంసించారు. తనను నిర్దిష్ట సమయానికి పిలిచినప్పటికీ కొన్ని డాక్యుమెంట్ల సమర్పణ సక్రమంగా లేకపోవడంతో సుమారు గంటకుపైగా ఆలస్యం జరిగిందని ఆయన తెలిపారు. ఈ విషయంలో రిజిస్ట్రార్



కార్యాలయం తరపున ఎటువంటి జాప్యం లేదన్నారు. క్రయ, విక్రయదారులు పూర్తి అవగాహన పెంచుకుంటే కేవలం అరగంటలోగానే పనులు పూర్తయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్యాలయంలో ఎటువంటి అవినీతి, రద్దీ లేకుండా సాగిన ఈ ప్రక్రియను ఇలాగే కొనసాగించాలని ఆయన సూచించారు. దీనివలన ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. ముఖ్యంగా కార్యాలయ సిబ్బంది నుంచి సహకారం, మార్గదర్శకత్వం లభించాయని ఆయన తెలిపారు. అందువలన తాము ఎక్కడా ఇబ్బంది పడలేదని ఘనశ్యామ్ పటేల్ చెప్పారు. **అప్పుడు 3 గంటలు ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్, సి.స్వాతి, (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు) వచ్చిన మహిళ..** గతంలో 3 గంటలు పడితే ఇప్పుడు అరగంట లోపే రిజిస్ట్రేషన్ పూర్తి అవుతుందని సి.స్వాతి (వల్లభ్ నగర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు)కు వచ్చిన మహిళ పేర్కొన్నారు. స్లాట్ బుకింగ్ విధానంలో మార్టిగేజ్ ( తనఖా) రిజిస్ట్రేషన్ చాలా సులువుగా సాగిందన్నారు. ఆస్తి మార్టిగేజ్ రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్ చేసుకొని వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చామని 20 నిమిషాల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసుకొని బయటకు వచ్చా మని ఆమె తెలిపారు. మూడు నెలల క్రితం ఇదే ఆఫీసులో రిజిస్ట్రేషన్‌కు వస్తే సుమారుగా 2 నుంచి 3 గంటల సమయం పట్టిందని ఆమె తెలిపారు. ఈ స్లాట్ బుకింగ్ తో సమయం ఆదా అవుతుందని అనుకున్న సమయానికి పనిపూర్తి అయ్యిందని ఆమె పేర్కొన్నారు.

# మా బిడ్డను ఆంజనేయస్వామి కాపాడాడు: చిరంజీవి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితిపై స్పందించిన మెగాస్టార్ చిరంజీవి. మార్క్ శంకర్ ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని చిరంజీవి పేర్కొన్నారు. 'మా బిడ్డ మార్క్ శంకర్ ఇంటికొచ్చేశాడు. మార్క్ శంకర్ ఇంకా కోలుకోవాలి. ఆంజనేయస్వామి దయతో త్వరలో పూర్తి ఆరోగ్యంతో ఉంటాడు. పెద్ద ప్రమాదం నుంచి మా బిడ్డను ఆంజనేయస్వామి కాపాడాడు. మార్క్ శంకర్ కోలుకోవాలని ప్రార్థించినవారందరికీ ధన్యవాదాలు' సోషల్‌మీడియాలో పోస్ట్ చేశారు.పవన్‌కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ ఇటీవల ప్రమాదానికి గురైన విషయం తెలిసిందే. సింగపూర్‌లోని ఓ స్కూల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ శంకర్ చిక్కుకున్నాడు.



# అకాల వర్షం తో నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**బానోత్,వెంకన్న ఐ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు,**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10**
ములుగు జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల కమిషన్ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా బానోతు వెంకన్న మాట్లాడుతూ ఇటీవల అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు, రైతులు పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయంలో అకాల వర్షం కురవడం వల్ల ఎకరానికి 40 వేల వరకు నష్టపోయారని వాపోయారు దీంతోపాటు మామిడి, మిర్చి బొప్పాయి అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారని అన్నారు జిల్లా వ్యాప్తంగా 9100 ఎకరాలలో పంట నష్టం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, పంటను బట్టి నష్టపరిహారం అందే విధంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకోవాలని కోరారు ఈదురుగాలి వర్షానికి దెబ్బతిన్న రేకుల ఇండ్లకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం అమ్ముకోవడానికి వచ్చే రైతులకు అన్ని రకాల వసతులు కల్పించాలన్నారు అకాల వర్షం కురిస్తే పంటను కాపాడుకోవడానికి టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, భూక్య, సునీల్ ఉపాధ్యక్షులు. కంచర్ల రాజు ఆర్గనైజర్ సెక్రెటరీ సంజీవ, సహాయ కార్యదర్శి నందు కో కన్వీనర్ రుద్రబోయిన మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకోవాలి



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10 :** తను నివాసం ఉంటున్న రేకుల షెడ్డు మొన్నటి ఈదురు గాలులకు నేలమట్టం అయిందని, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి తనను ప్రభుత్వమే ఆదుకోవాలని కల్లెపల్లి శంకర్ ప్రభుత్వ అధికారులను కోరారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లోని కేశవాపూర్ గ్రామానికి చెందిన కల్లెపెల్లి శంకర్ తండ్రి కొమురయ్య ఎస్సీ కులానికి చెందిన తాను ఇల్లు కట్టుకుని స్తోమత లేక రేకుల షెడ్డు వేసుకొని గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. ఈ మధ్యలో వచ్చిన వేసవి ఈదురు గాలులకు గాలులకు అతని రేకుల ఇల్లు పైకప్పు లేచిపోవడంతో నివాసం ఉండడానికి, ఇల్లు, కట్టుకోవడానికి స్తోమత లేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. స్థానిక గ్రామ కార్యదర్శి పర్యవేక్షణ చేసి పై అధికారులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇంద్రమ్మ ఇల్లు వచ్చేలా సహాయం చేయాలని శంకర్ కోరారు.

# మావోయిస్ట పార్టీ, శాంత పేరున కర్రెగుట రక్షణ కోసం బాంబులు పెట్టామని ప్రకటన చేయడానికి ఖండించిన

**ములుగు ఎస్పి శబరీష్**



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10**
:నక్సల్స్ అమాయక ఆదివాసులను బాంబులు పెట్టి హతమారుస్తూ ఇన్ఫార్మర్లు అనడం సమంజసం కాదు .ఎస్పీ శబరిష్ ఆదివాసీలు ఎవరికి భయపడకండి పోలీసులు ఎల్లవేళలా రక్షణగా ఉంటారు నక్సల్స్ ,అడవులలో ఉండి సాధించేది ఏమీ లేదు లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవండి

# తెలంగాణరాష్ట్రంలో బీజేపీని అధికారంలో కి రాకుండా అడ్డుకోవడం అంటే ఉద్యమకారులపై ఫైరింగ్ చేసినట్టు కాదు -డా జాడి రామరాజు నేత



**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10 :** ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత మాట్లాడుతు తెలంగాణ ముఖ్యమంత్రి గుజరాత్ రాష్ట్రం అహ్మద్ బాద్ ఏఐసీసీ సమావేశంలో రాహుల్ బాబా మెప్పుకోసం బీజేపీ పార్టీపై అడ్డు అదుపు లేకుండ రౌడీ షీటర్ ల మాటలు బందు పెట్టి తెలంగాణ రాష్ట్రంలో ఇచ్చిన హామీలు నెరవేర్చని నాయకుడుగా చెప్పుకుంటే బాగుండే దానిఅన్నారు అదేవిదంగా నాడు ఆంధ్ర నాయకుల మెప్పుకోసం తెలంగాణ రాకుండా అడ్డుకోవడం కోసం ప్రయత్నం చెయ్యడమే కాకుండా ఉద్యమం చేస్తున్నా విద్యార్థుల పై రైపాల్ తోఫైరింగ్ చేసి బొక్క బోర్ల పడ్డ రేవంత్ రెడ్డి నేడు రాహుల్ బాబా మెప్పుకోసం బీజేపీ పార్టీ ని తెలంగాణ లోఅధికారంలోకి అడ్డుకోవడం అంటే ఆంధ్ర నాయకుల కోసం2013లో ఉద్యమం చేస్తున్నా ఉద్యమకారులపై రైఫాల్ తో ఫైరింగ్ చేసినట్టు కధాని అన్నారు అదేవిదంగా కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు తులం బంగారం కూలీ రైతులకు 12000వేలు మహిళ లకు 2500 వందలు నిరుద్యోగభృతి 4016రూపాయలు పదవతరగతి పసైన విద్యార్థినిలకు స్కూర్టీ లు వృద్ధాప్య పింఛన్ 4000వేలు ఇచ్చిన తర్వాత మాట్లాడితే బాగుంటదాని అన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తదాని బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత అన్నారు

# తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉద్యోగ విభాగ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా గెస్టర్డ్ హెడ్మాస్టర్ ధీరావత్ తావుర్య నాయక్

**తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్ చే నియామక పత్రం**



**మిర్యాలగూడ 10 ఏప్రిల్,( న్యూస్ : 9 )** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగ సంఘాల రాష్ట్ర జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైన ధీరావత్ తావుర్య నాయక్ ఈ సందర్భంగా పత్రికా ప్రతినిధులతో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గిరిజన ఉద్యోగుల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు తనవంతుగా నిర్వహిస్తూ వారి సమస్యల పరిష్కారం కోసం నిత్యం కృషి చేస్తానని తెలిపారు.ఈ ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్రగిరిజన సంఘం వ్యవస్థాపన అధ్యక్షులు ధీరావత్ రవి నాయక్, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్,రమావత్ జవహర్ నాయక్ లకు ప్రత్యేకంగా ధీరావత్ తావుర్య నాయక్ కృతజ్ఞలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు వంకడుత్ అఖిల్ నాయక్,నరేష్ నాయక్,కోటి నాయక్,ముని నాయక్ తోపాటుగా తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు



ఎంపీడీవో రామకృష్ణ

**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 10 :**రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులు ఆందోళన చెందొద్దని ములుగు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకానికి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువపత్రాలను జతపరిచి ములుగుమండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం లోని ప్రజా పాలన రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన సహాయ కేంద్రం ఇంచార్జీ హరీష్‌కు అందజేశారు.ఈ క్రమంలో లబ్ధిదారు లతో ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడారు. దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు పైసా ఖర్చు లేకుండా ప్రభుత్వం అవకాశం కల్పించిందని, అర్హులైన లబ్ధిదారులకు తప్పకుండా అవకాశం ఉంటుందని అన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దు. ఆన్లైన్లోనే కాకుండా ఆఫ్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు సంబంధిత దరఖాస్తు ఫారం ఎంపీడీవో కార్యాలయంలో అందుబాటులో ఉందన్నారు. దరఖాస్తు ఫారం తో పాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు, పాస్ ఫోటో సైజ్ ఫోటో, కులము, రేషన్ కార్డు లేని వారు ఆదాయ



ధ్రువీకరణ పత్రం బ్యాంకు ఖాతా పాసుబుక్ సంబంధిత ధ్రువపత్రాలను జత చేసి కార్యాలయం లోని సహాయక కేంద్రం ఇంచార్జీ హరీష్ కు అందజేయాలని ఆయన పేర్కొన్నారు. ఆన్లైన్లో చేసిన ఆఫ్లైన్లో చేసిన ప్రతి లబ్ధిదారుని దరఖాస్తు ప్రభుత్వానికి అందుతుందని లబ్ధిదారులు ఎలాంటి ఐరానా పడొద్దని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.

# “పోషణ పక్షం” విజయవంతం చేయాలి

**ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి.**
**పోషణ పక్షం గోడ పత్రికల ఆవిష్కరణ.**
**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10** పోషకాహార ప్రాముఖ్యతపై ఈనెల 22 వరకు నిర్వహించనున్న పోషణ పక్షం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తన ఛాంబర్లో జిల్లా పోషణ పక్షం గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోషణ పక్షం-2025 కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ నెల 8 నుండి 22 వరకు మహిలాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆద్వర్యంలో వివిధ శాఖల



సమన్వయ%శీ% తోఅంగన్వాడి కేంద్రం, ప్రాజెక్ట్ మరియు జిల్లా స్థాయిలో (4) రకాల ప్రతి పాదిత నేపద్యాలు(మొదటి 1000 రోజులపై దృష్టి,లబ్ధిదారుల మాడ్యుల్‌ను ప్రజాదరణ పెంపొందించడం, పిల్లల్లో ఉభకాయాన్ని తగ్గించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి) పైన వివిధ రకాలైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అందులో భాగంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించేందుకు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు.జిల్లా వ్యాప్తం గా ఉన్న 4 ఐ సి డిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న 640 అంగన్వాడి కేంద్రంలలో ఆరు సంవత్సరంల లోపు చిన్నారులలో, గర్భిణులు, బాలింతలలో పోశాకాహరలోపంతో భాధ పడుతున్న వారిని గుర్తించి అంగన్వాడి కేంద్రాల ద్వార అందిస్తున్న పోషకాహారం ఇతర సేవలను పూర్తిగా వినియోగించుకోనేల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్ జి, జిల్లా సంక్షేమ అధికారిణి శిరీష, డి ఎం అండ్ హెచ్ ఓ గోపాల్ రావు, డి పి ఆర్ ఓ రఫీక్, తహసీల్దార్ విజయ భాస్కర్, సూపర్ వైజర్, పోషణ్ అభియాన్ కో ఆర్డి నేటర్స్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలి



జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.





**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 10** ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఆత్మస్థైర్యాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని 54 ప్రాథమిక పాఠశాలల్లో రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్ సహకారంతో చేపట్టిన 80 రోజుల లెర్న్ టు రీడ్ (ఇంగ్లీష్ బోధన కార్యక్రమం) ముగిసిందనున జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విజయోత్సవ వేడుకకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్య అతిథిగా పాల్గొని పిల్లల్లో ఇంగ్లీష్ పట్ల భయాన్ని పోగొట్టి ఇంగ్లీష్ మాట్లాడుటలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని కార్యక్రమానికి హాజరైన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు సూచించారు.వివిధ మండలాల నుండి వచ్చిన 1 నుండి 5 వ తరగతి చదివే విద్యార్థులు ఇంగ్లీష్ లో వారి సెల్ఫ్ ఇంట్రడక్షన్,రోల్ ప్లే, సంభాషణ మొదలగు అంశాలను ప్రదర్శించగా కలెక్టర్ సంభ్రమాశ్చర్యానికి గురై పిల్లలను, ఉపాధ్యాయులను దిశా ఫౌండేషన్ వారి కృషిని కొనియాడారు.తదనంతరం ఉత్తమ ప్రతిబ కనపరిచిన ఉపాధ్యాయులకు,విద్యార్థులకు కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ లను అందచేశారు.మొదటి దశలో తీసుకున్న 54 పాఠశాలల్లో ఈ సి ఐ ఎల్ హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయినందున మరో 54 పాఠశాలల్లో చేపట్టాలని మరియు లెవెల్ 1 లో ఉన్న పిల్లలను లెవెల్ 8 వరకు తీసుకెళ్లే వరకు ఈ కార్యక్రమం కొనసాగించాలని కలెక్టర్ సూచించారు.దిశ ఫౌండేషన్, ఈ ఎల్ ఎఫ్ ఇంగ్లీష్‌వారు మొదటగా గత నవంబర్ లో 54 ప్రాథమిక పాఠశాలల్లో ఉన్న ఇంగ్లీషు బోధించే ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చి వీడియో లెసన్స్ తో కూడిన డిజిటల్ మెటీరియల్ వర్క్ బుక్ లను సమకూర్చడం జరిగింది.ఈ మెటీరియల్ ను ఉపయోగించి ఉపాధ్యాయులు గత డిసెంబర్ నుండి పిల్లలకు బోధన చేయడం యాక్టివిటీ లు చేయించడం ద్వారా పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొని ఇంగ్లీష్ పట్ల భయం పోయి అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతున్నారు.గత నెలలో మంత్రి సీతక్క చల్వాయి పాఠశాలను సందర్శించిన సమయంలో విద్యార్థులు ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి మంత్ర ముగ్ధులయ్యారు.ఈ లెర్న్ టు రీడ్ ఇంగ్లీష్ బోధన కార్యక్రమం 80 రోజులు పూర్తి చేసుకొని విజయవంతం అయినందున ఈ రోజు కలెక్టర్ ఆడిటోరియం నందు ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి జి పాణిని, సెక్టోరల్ అధికారి అర్షం రాజు,సాంబయ్య, దిశా ప్రతినిధులు ఐశ్వర్య, ప్రతిభ, వివిధ మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతిని ఏడాదిలో రెండు సార్లు ఎందుకు జరుపుకుంటారో తెలుసా..

హిందూ ధర్మంలో అత్యంత భక్తిశ్రద్ధలతో కొలిచే దైవం హనుమంతుడు. రాము భక్త హనుమాన్ ఆలయం ఎక్కడ చూసినా కనిపిస్తారు. విజయ ప్రదాత, రక్షణ ఇచ్చే దైవంగా భక్తులతో పూజలను అందుకుంటున్నాడు. హనుమంతుడిని ఆంజనేయుడు, బజరంగబలి, మారుతి, అంజనిసుతుడు, పవన పుత్రుడు వంటి ఎన్నో పేర్లతో పిలుస్తారు. అయితే హనుమాన్ జయంతి ఉత్సవాలను ఏడాదిలో రెండు సార్లు జరుపుకుంటారు. ఈ విషయం అందరికీ తెలిసిందే.. అయితే పురాణాల ప్రకారం ఇలా రెండు సార్లు జన్మదినోత్సవాలు జరుపుకోవడానికి కారణం ఉంది. అది ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం..శ్రీరాముని పరమ భక్తుడైన హనుమంతుని ఆరాధన ప్రత్యేక ప్రాముఖ్యత కలిగి ఉంది. హనుమంతుడు కష్టాలను, దుఃఖాలను, బాధలను తొలగిస్తాడు కనుక సంకటమోచనుడు అని పిలుస్తారు. హనుమంతుడు చిరంజీవి కనుక కలియుగంలో ఇప్పటికీ భూమిపై నివసించే ఏకైక దేవుడు హనుమంతుడు అని.. తన భక్తులను కష్టాల నుంచి కాపాడతాడని హిందువుల విశ్వాసం. హనుమంతుడి జయంతి రోజు కూడా ప్రత్యేక ప్రాముఖ్యతను కలిగి ఉంది. అయితే హనుమాన్ జయంతిని సంవత్సరానికి ఒకసారి కాదు, రెండుసార్లు జరుపుకుంటారు. అయితే రెండు సార్లు హనుమాన్ జయంతిలను ఎందుకు జరుపుకుంటామో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? ఈ రోజు హనుమాన్ జయంతి ని రెండుసార్లు ఎందుకు జరుపుకుంటారో తెలుసుకుందాం

2025 హనుమాన్ జన్మదినోత్సవం ఎప్పుడు?

ఈ సంవత్సరం చైత్ర పౌర్ణమి ఏప్రిల్ 12న వచ్చింది. పంచాంగం ప్రకారం చైత్ర పూర్ణిమ తిథి ఏప్రిల్ 12న తెల్లవారుజామున 3:20 గంటలకు ప్రారంభమవుతుంది. అదే సమయంలో, ఏప్రిల్ 13న ఉదయం 5:52 గంటలకు ముగుస్తుంది. కనుక ఏప్రిల్ 12నహనుమంతుడి జన్మదినోత్సవ వేడుకలను జరుపుకుంటారు.

హనుమాన్ జయంతిని రెండుసార్లు ఎందుకు జరుపుకుంటారు?

హనుమాన్ జయంతిని సంవత్సరానికి రెండుసార్లు జరుపుకుంటారు. ఒకటి చైత్ర పూర్ణిమ (పుట్టినరోజు) , రెండవది కార్తీక కృష్ణ చతుర్దశి (విజయ అభినందన మహోత్సవం). ఎందుకంటే ఒక కథ హనుమంతుడి జన్మకు సంబంధించినది.. మరొకటి అతను స్పృహ కోల్పోయిన తర్వాత తిరిగి జీవించడానికి సంబంధించినది.వాల్మీకి రామాయణం ప్రకారం హనుమంతుడు స్వాతి నక్షత్రంలో కార్తీక మాసంలోని కృష్ణ పక్షం చతుర్దశి రోజున జన్మించాడు. అందువల్ల ఈ రోజును హనుమంతుని అవతార ఉత్సవంగా జరుపుకుంటారు. అదే సమయంలో, చైత్ర మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి రోజున హనుమంతుడి విజయ అభినందన మహోత్సవంగా జరుపుకుంటారు.చైత్ర పూర్ణిమ నాడు మనం హనుమాన్ జయంతిని ఎందుకు జరుపుకుంటాము?హనుమంతుడు చైత్ర పూర్ణిమ రోజున రెండవ జన్మ లభించింది. కనుక ఈ రోజును అతని విజయ అభినందన



మహోత్సవంగా జరుపుకుంటారు. కార్తీక కృష్ణ చతుర్దశి రోజున హనుమాన్ జయంతిని ఎందుకు జరుపుకుం టారు?హిందూ మత విశ్వాసాల ప్రకారం కార్తీక కృష్ణ చతుర్దశి నాడు, తల్లి సీత హనుమంతుడికి అమరత్వం అనే వరం ఇచ్చింది. అందుకే ఈ రోజున హనుమాన్ జయంతిని కూడా జరుపుకుంటారు. హనుమాన్ జయంతి మొదటి కథ పురాణాల ప్రకారం ఒకసారి హనుమంతుడు చాలా ఆకలితో ఉన్నాడు. అప్పుడు అతనికి సూర్యుడిని ఒక పండుగా కనిపించదు. దీంతో దానిని తినడానికి పరిగెత్తడం ప్రారంభించాడు. దేవేంద్రుడు ఇంద్రుడు హనుమంతుడిని ఆపడానికి ప్రయత్నించి అతనిపై దాడి చేశాడు. అప్పుడు బాల హనుమాన్ స్పృహ కోల్పోయాడు. తన వరంతో జన్మించిన హనుమంతుడిని చూసి పవనుడికి కోపం వచ్చింది. దీంతో అతను గాలిని ఆపాడు. ఇది మొత్తం విశ్వంలో సంక్షోభ పరిస్థితిని సృష్టించింది.అప్పుడు దేవతలు అందరూ కలిసి హనుమంతుడికి రెండవ జన్మ ఇచ్చారు. అది చైత్ర మాసంలోని పౌర్ణమి రోజు, అందుకే ఈ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు.హనుమాన్ జయంతి రెండవ కథ మరొక పురాణం ప్రకారం హనుమంతుని భక్తి, అంకితభావాన్ని చూసిన సీతాదేవి అతనికి అమరత్వాన్ని ప్రసాదించింది. హనుమంతుడు ఈ వరం పొందిన రోజు అది కార్తీక మాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి తిథి. అందుకే ఈ రోజును హనుమాన్ జయంతిగా జరుపుకుంటారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కాంగ్రెస్ నేతలు బ్రిటీష్ వారి పిల్లలే..
## కంగనా రనౌత్ తీవ్ర వ్యాఖ్యలు



**హిమాచల్‌ప్రదేశ్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఎంపీ, నటి కంగనా రనౌత్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ నేతలు బ్రిటిష్ వారు వదిలి వెళ్లిన "పిల్లలు" అని, వారి పాలనలో దేశం అవినీతికి నిలయంగా మారిందని ఆమె ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్‌కు పాకిస్తాన్‌తో సంబంధాలు ఉన్నాయని, ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దేశంలో ఉగ్రవాదం వ్యాప్తి చెందిందని కంగనా రనౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు.తాజాగా ఆమె ఒక సభలో మాట్లాడుతూ "2014కి ముందు దేశం అవినీతితో అట్టుడికింది. ప్రధాని మోదీ వచ్చాక అన్నీ మారాయి. తన బలమైన నిర్ణయాలతో దేశం పట్ల నిబద్ధతతో ఆయన దేశంపై నెలకొన్న మచ్చను తొలగించారు" అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బ్రిటిష్ వలసవాద వారసత్వాన్ని పుణికిపుచ్చుకుందని, గతంలో జరిగిన ఉగ్రవాద చర్యలకు ఆ పార్టీ కూడా బాధ్యత వహించాలని ఆమె ఆరోపించారు."కాంగ్రెస్‌కు పాకిస్తాన్‌తో సంబంధాలు ఉన్నాయి. ఆ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో దేశంలో అశాంతి, భయానక వాతావరణం ఉండేది" అని కంగనా రనౌత్ పేర్కొన్నారు. అంతేకాకుండా అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం ఎంతో కష్టంతో పాలన సాగిస్తుంటే, కాంగ్రెస్ నేతలు పార్లమెంటుపై దాడికి కుట్ర చేశారని ఆమె ఆరోపించారు.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను కూడా కంగనా రనౌత్ తప్పుబట్టారు. మహిళలకు నెలకు రూ. 8,000, ఏడాదికి రూ. 50,000 ఇస్తామని కాంగ్రెస్ నేతలు అబద్ధపు హామీలు ఇచ్చారని ఆమె విమర్శించారు.

ఇటీవల పార్లమెంటులో వక్ఫ్ సవరణ బిల్లు ప్రయోజనాలను కేంద్ర మంత్రి అమిత్ షా వివరిస్తుండగా, కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు గొడవ చేసి సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించారని కంగనా రనౌత్ తెలిపారు. ఈ చట్టం ప్రకారం, అన్ని రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు వక్ఫ్ ఆస్తుల రికార్డులను డిజిటలైజ్ చేసి, వాటిని ఒకే పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆమె వివరించారు. అంతేకాకుండా కొత్తగా నియమించబడిన వక్ఫ్ ట్రిబ్యునళ్ల ద్వారా భూ వివాదాలను పరిష్కరించడానికి ఒక కాలపరిమితితో కూడిన కమిటీలను ఏర్పాటు చేసుకునే అధికారం ఈ చట్టం కలిగిస్తుందని ఆమె వెల్లడించారు.మొత్తానికి బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ కాంగ్రెస్ పార్టీపై చేసిన

ఈ తీవ్రమైన ఆరోపణలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ ఎలా స్పందిస్తుందో చూడాల్సి ఉంది.

# మాజీ సీఎం మనవరాలిని కాల్చిచంపారు



**బీహార్ :**బీహార్ మాజీ ముఖ్యమంత్రి , ప్రస్తుత కేంద్ర మంత్రి జీతన్ రామ్ మాంఝీ మనవరాలు దారుణ హత్యకు గురయ్యారు. 32 ఏళ్ల సుష్మా దేవిని ఆమె భర్త రమేష్ గృహ కలహాల కారణ ంగా కాల్చి చంపాడు. ఈ ఘటన బుధవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో గయా జిల్లాలోని టెటువా గ్రామంలో జరిగింది.సుష్మా దేవికి రమేష్‌తో 14 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వారికి పిల్లలు కూడా ఉన్నారు. కొంతకాలంగా వారిద్దరి మధ్య మన స్పర్థలు ఉన్నట్లు తెలుస్తోంది. బుధవారం మధ్యా హ్నం రమేష్ సుష్మా ఇంటికి వచ్చి గొడవ పడ్డాడు. తీవ్ర వాగ్వాదం జరుగుతుండగా రమేష్ కోపోద్రిక్తుడై నాటు తుపాకీతో సుష్మాను కాల్చాడు. ఈ కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన సుష్మా అక్కడికక్కడే మృతి చెందింది.సుష్మా తన పిల్లలను తీసుకొని భర్తకు దూరంగా తన సోదరి పూనం కుమారితో కలిసి నివసిస్తోంది. ఘటన జరిగిన సమయంలో పూనం కూడా ఇంట్లోనే ఉంది. తుపాకీ శబ్దం విన్న వెంటనే పిల్లలు భయంతో కేకలు వేశారు. అనంతరం పూనం వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.నిందితుడు రమేష్ కాల్పులు జరిపిన వెంటనే అక్కడి నుంచి పరారయ్యాడు. అతడిని పట్టుకునేందుకు గయా పోలీసులు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. నిందితుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్ఎస్‌పి ఆనంద్ కుమార్ తెలిపారు. తన సోద రిని చంపిన రమేష్‌కు కఠినమైన శిక్ష పడాలని, అతనికి మరణశిక్ష విధించాలని పూనం డిమాండ్ చేసింది.సుష్మా దేవి గ్రామ అభివృద్ధి కార్యకర్త (వికాస్ మిత్ర)గా పనిచేస్తుండగా రమేష్ ట్రక్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. దంప తుల మధ్య నెలకొన్న వివాదాలను పరిష్క రించేందుకు పూనం అక్కడికి వచ్చిందని సమాచారం. ప్రస్తుతం కేంద్ర సూక్ష్మ, చిన్న , మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) శాఖ మంత్రిగా ఉన్న జీతన్ స్పందించలేదు.

# ఎక్కడున్నావు కాకాణి.. జల్లెడ పడుతున్న పోలీసులు



**పొదలకూరు :**వైసీపీ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి కోసం పోలీసు వేట మొదలైంది. నెల్లూరు జిల్లా పొదలకూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని క్వార్జ్ మైనింగ్ కేసులో ఆయనకు ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు నిరాకరించడంతో కాకాణి అరెస్టుకు మార్గం సుగమమైందని అంటున్నారు. అక్రమ మైనింగుతోపాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో విచారణకు రమ్మంటూ కాకాణికి ఇప్పటికే పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే ఆయన విచారణకు సహకరించకుండా తప్పించుకు తిరుగుతున్నారు. ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. అక్కడా కాకాణికి ఎదురుదెబ్బ తగలడంతో ఇప్పుడు ఏం జరుగుతుందోనని వైసీపీ టెన్షన్ పడుతోంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేసిన కాకాణి నాలుగుసార్లు సర్వేపల్లి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. గత ఎన్నికల్లో ఓటమి చెందిన ఆయనపై తీవ్ర అవినీతి ఆరోపణలు వ్యక్తమయ్యాయి. ప్రధానంగా పొదలకూరు మండలంలో అక్రమ మైనింగు ద్వారా కోట్ల రూపాయలు కొల్లగొట్టారని ప్రభుత్వం ఆరోపిస్తోంది. దీనిపై ఈ ఏడాది ఫిబ్రవరి 16న కేసు నమోదు చేసింది. తనపై కేసు నమోదు చేయడాన్ని తొలుత తేలిగ్గా తీసుకున్న కాకాణి, దమ్ముంటే అరెస్టు చేయాల్సిందిగా పోలీసులకు సవాల్ విసిరారు. అయితే కాకాణిని పక్కాగా బుక్ చేసేందుకు ప్రణాళిక రచించిన పోలీసులు కీలక ఆధారాలు సేకరించి విచారణకు పిలిచారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యాలు ఉన్నాయని తెలుసుకున్న కాకాణి అరెస్టు భయంతో అండర్ గ్రౌండుకు వెళ్లిపోయారు.మరో వైపు కాకాణి కోసం పోలీసులు నెల్లూరు, హైదరాబాదులో వెతకడం ప్రారంభించారు. దీంతో ఆయన ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు. ఇన్నాళ్లు కోర్టు బెయిల్ మంజూరు చేస్తుందని వైసీపీ శ్రేణులు ఆశించాయి. అయితే కోర్టు నుంచి ప్రతికూల తీర్పు వెలువడటంతో కాకాణికి చిక్కులు తప్పవనే టాక్ వినిపిస్తోంది. ముందస్తు బెయిల్ పిటిషన్ పెండింగులో ఉందనే కారణంగా కాకాణిపై చర్యలు తీసుకోకుండా పోలీసులను నిలువరించలేమని స్పష్టం చేయడంతో మాజీ మంత్రి అరెస్టుకు లైన్ క్లియర్ చేసినట్లైందని అంటున్నారు. ఎఫ్ఐఆర్, ఇతర రికార్డులను పరిశీలిస్తే కాకాణి పాత్ర ఉన్నట్లు ప్రాథమికంగా స్పష్టమవుతోందని కోర్టు అభిప్రాయపడింది. ఈ మొత్తం వ్యవహారంపై లోతైన, సమగ్ర విచారణ చేపట్టాల్సిన అవసరం ఉందని న్యాయమూర్తులు వ్యాఖ్యానించడంతో కాకాణి అన్నివిధాలా చిక్కుకున్నట్లే అంటున్నారు.

ఇక కోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ లభించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. కాకాణి కోసం గాలింపు మొదలుపెట్టారు. నెల్లూరు వైసీపీలో కాకాణి కీలక నేతగా చెలామణి అవుతున్నారు. మరోవైపు ఆయన రాజకీయ ప్రత్యర్థి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై చర్యలకు ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో కాకాణిపై చర్యలకు పోలీసులు పకడ్బందీగా వ్యూహరచన చేశారంటున్నారు.

# చెప్పినట్లు జీతం ఇవ్వాలన్న మనమ్మాయి మీద యాసిడ్ దాడి



**వైఎస్సార్ జిల్లా:**అరబ్ షేకుల దారుణాలు అప్పుడప్పుడు బయటకు వస్తుంటాయి. అరబ్ దేశాల్లో చట్టాలు చాలా కఠినంగా ఉంటాయని చెప్పినా.. ఆ దేశాలకు పని కోసం వెళ్లే వారిపై దాష్టీకాల్ని ప్రదర్శించే ఆ దేశస్తులకు మాత్రం శిక్షలు పడవా? అన్న రీతిలో కొన్ని ఉదంతాలు వెలుగు చూస్తుంటాయి. తాజాగా ఆ కోవలోకే వస్తుంది కువైట్ లో తెలుగు మహిళకు ఎదురైన దారుణ అనుభవం. చెప్పిన జీతం ఇవ్వాలన్న దానికి యాసిడ్ దాడికి పాల్పడటమే కాదు.. పిచ్చిదన్న ముద్ర వేసి పిచ్చి ఆసుపత్రిలో చేర్చిన వైనం బయటకు వచ్చింది.ఆసుపత్రి సిబ్బంది ఫోన్ ద్వారా బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వటంతో ఈ దారుణం వెలుగు చూసింది. అసలేం జరిగిందంటే..కాకినాడ జిల్లా పొన్నాడకు చెందిన లక్ష్మి భర్త మరణించారు. దీంతో ఉపాధి కోసం రెండు నెలల క్రితం వైఎస్సార్ జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ కు వెళ్లారు. అక్కడ ఇంట్లో పని చేస్తే నెలకు 150 దీనార్లు వేతనంగా ఇస్తామన్న ఒప్పందం జరిగింది.

ఉద్యోగంలో చేరిన తర్వాత యజమానులు కేవలం 100 దీనార్లు ఇవ్వటంతో లక్ష్మి వారిని ప్రశ్నించింది. దీంతో వారు ఆగ్రహంతో ఊగిపోతు ఆమెపై యాసిడ్ పోశారు. అనంతరం పిచ్చాసుపత్రిలో చేర్చారు. ఈ దారుణం జరిగి దాదాపు పది రోజులు అవుతోంది. యాసిడ్ దాడి నేపథ్యంలో ఇప్పుడి ప్పుడే ఆమె కోలుకుంటోంది.తనకు జరిగిన దాని గురించి ఆసుపత్రి సిబ్బందికి చెప్పటంతో వారు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేయించారు. మరోవైపు బాధితురాలి పాస్ పోర్టు ఇంటి యజమాని వద్దనే ఉండటంతో.. కేసు వెనక్కి తీసుకుంటేనే పాస్ పోర్టు ఇస్తామని బెదిరిం పులకు దిగుతున్నారు. దీంతో ఏం చేయాలో తో చని లక్ష్మి.. పిచ్చాసుపత్రిలో మగ్గుతోంది. ఆమె ను కువైట్ పంపిన ఏజెంట్ ను సం( పదిస్తే.. డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లుగా చెబు తు న్నారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం స్పం దిం చి..లక్ష్మికి సాయం చేయాలని కోరుతున్నారు.

# ఇప్పుడు జోగి రమేశ్ నెంబర్.. ఏం చేస్తారో



**అమరావతి :**వైసీపీ నేతల వరుస అరెస్టుల నేపథ్యంలో ఇప్పుడు మాజీ మంత్రి జోగి రమేశ్ నెంబర్ వచ్చిందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటిపై దాడికి వెళ్లారనే ఆరోపణలతో పోలీసు కేసు ఎదుర్కొంటున్న జోగిని విచారణకు రమ్మంటూ సీఐడీ పోలీసులు తాజాగా నోటీసులు జారీ చేశారు. ప్రస్తుతం ఈ కేసులో జోగి ముందస్తు బెయిల్ పై బయట ఉన్నారు. అయితే విచారణ అనంతరం జోగిపై సీఐడీ ఎలాంటి యక్షన్ తీసుకుంటుందనేది ఉత్కంఠ రేపుతోంది.వైసీపీ అధికారంలో ఉండగా, అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబు ఇంటిపై దాడికి ప్రయత్నించారని మాజీ మంత్రి జోగి రమేశ్ పై కేసు నమోదైంది. ఎన్ఎస్జీ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబుపై దాడికి యత్నించడంపై అప్పట్లోనే సీఆర్ఫీఫ్ పోలీసులు ఫిర్యాదు చేశారు. అయితే వైసీపీ ప్రభుత్వం ఆ ఫిర్యాదును తేలిగ్గా తీసుకోవడంతో జోగి రమేశ్ పెద్దగా ఇబ్బందులు ఎదుర్కోలేదు. ఈ సంఘటన తర్వాతే ఆయనకు మంత్రి పదవి దక్కింది. దాంతో జోగిపై పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోయారు.ఇక గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ కేసును సీరియస్ గా తీసుకున్నారు. విచారణను సీఐడీకి అప్పగించారు. దీంతో మాజీ మంత్రి జోగికి కష్టాలు మొదలయ్యాయి. అదేసమయంలో అరెస్టు భయంతో అప్పట్లో అండర్ గ్రౌండుకి వెళ్లిన జోగి రమేశ్ స్థానిక కోర్టు నుంచి సుప్రీంకోర్టు వరకు బెయిల్ కోసం ప్రయత్నించారు. అన్ని స్థాయిల్లోనూ ఆయనకు ఎదురుదెబ్బ తగలగా, సుప్రీంకోర్టు మాత్రం అరెస్టు నుంచి రక్షణ కల్పించింది. విచారణకు సహకరించమంటూ ఆదేశాలిచ్చింది. ఇప్పటికే పలుమార్లు సీఐడీ విచారణ ఎదుర్కొన్న జోగి రమేశ్ కు కొన్నాళ్లు గ్యాప్ ఇచ్చారు. ఆకస్మాత్తుగా మళ్లీ రమ్మంటూ నోటీసులు జారీ చేయడంతో ఆసక్తికర చర్చ జరుగుతోంది.గత ప్రభుత్వంలో నోటి దురుసుతో వ్యవహరించిన నేతల్లో జోగి రమేశ్ పేరు కూడా మంత్రి నారా లోకేశ్ రెడ్ బుక్ లో రాశారంటున్నారు. దీంతో ఆయనపై కూటమి ప్రభుత్వం రాగానే ఫోకస్ చేశారు. ముందుగా అగ్రిగోల్డ్ ల్యాండ్ స్కాంలో జోగి కుమారుడిని అరెస్టు చేశారు. ఈ విషయంపై బాగా కుంగిపోయిన జోగి రమేశ్ టీడీపీతో సత్సంబంధాలకు ప్రయత్నించారు. ఆ పార్టీ చేరేందుకు కూడా ప్రయత్నించారని ప్రచారం జరిగింది. అయితే

ఆయన రాకను టీడీపీలోని అన్ని స్థాయిల్లో వ్యతిరేకించడంతో వైసీపీలో ఉండిపోవాల్సివచ్చిందని అంటున్నారు. జోగిని తీవ్ర ంగా వ్యతిరేకిస్తున్న ప్రభుత్వం ఆయ నను అరెస్టు చేయి ంచేందుకు పావులు కదుపుతోందని ప్రచారం జరుగుతోంది.

# పిడుగుల వర్షం.. 13 మంది ప్రాణాలు గాల్లో కలిశాయి

**బిహార్ :**భారీ ఈదురు గాలులు.. వడగళ్ల వాన.. దీనికి తోడు వణికించే పిడుగుల వర్షం పెను విషాదానికి కారణమయ్యాయి. బిహార్ లో తాజాగా చోటు చేసుకునన పిడుగుల వర్షానికి పదమూడు మంది ప్రాణాలు కోల్పోయిన వైనం షాకింగ్ గా మారింది. బిహార్ రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో పడిన పిడుగుల ధాటికి ఇంత



భారీగా ప్రజలు ప్రాణాల్ని కోల్పోయారు. మధుబనీ, బెగూసరాయ్, దర్ బంగా జిల్లాల్లో ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. ఇందులో బెగూసరాయ్.. దర్ బంగా జిల్లాల్లో చోటు చేసుకున్న వేర్వేరు ఘటనల్లో తొమ్మిది మంది చనిపోయారు. మధుబనీ లో ముగ్గురు చనిపోగా.. ఈ ముగ్గురు ఒకే కుటుంబానికి చెందిన వారే. సమస్తిపుర్ లో మరొకరు పిడుగు కారణంగా ప్రాణాలు పోగొట్టుకున్నారు.ఈ పెను విషాదంపై బిహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ స్పందించారు. పిడుగుల ధాటికి 13 మంది మరణించటంపై తీవ్ర విచారాన్ని వ్యక్తం చేసిన సీఎం నితీశ్ కుమార్.. బాధిత కుటుం బాలకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అకాల వర్షాల విషయంలో అప్రమ త్తంగా ఉండాలని కోరారు. బాధిత కుటుం బాలకు రూ.4 లక్షలు చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించారు.పిడుగుల కారణంగా ప్రాణాలు పోగొట్టుకునే రాష్ట్రాల్లో బిహార్ ఒకటి. 2023లో పిడుగుల ధాటికి ఆ రాష్ట్రంలో ఏకంగా 275 మంది ప్రాణాల్ని పోగొట్టుకున్నారు. ఇదే విషయాన్ని బిహార్ ఆర్థిక సర్వే రిపోర్టు వెల్లడించింది. విపత్తు నిర్వహణ శాఖ జారీ చేసే సూచనల్ని రాష్ట్ర ప్రజలంతా పాటించాలని.. ప్రకృతి ప్రకోపం నుంచి బయటపడాలన్న సూచన చేస్తున్నారు. ఏమైనా.. పిడుగుల ధాటికి ఒకే రోజు ఒక రాష్ట్రంలో ఇంత మంది మరణించటం ఇటీవల కాలంలోచోటు చేసుకోలేదనే మాట వినిపిస్తోంది.

# నోటీసు లేకుండానే వీసాలు రద్దు..
## అమెరికా విద్యార్థులపై మరో పిడుగు

**అమెరికా :**ప్రతి సంవత్సరం లక్షలాది మంది భారతీయ విద్యార్థులు ఉన్నత విద్య , మెరుగైన ఉపాధి అవకాశాల కోసం యునైటెడ్ స్టేట్స్ కు వెళుతున్నారు. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల నుండి ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా ఉంటుంది. అయితే డొనాల్డ్ జె. ట్రంప్ యునైటెడ్ స్టేట్స్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల భవిష్యత్ కు నీలినీడలు కమ్ముకున్నాయి. వారి పరిస్థితి క్షీణించడం ప్రారంభించింది. మొదట పార్ట్-టైమ్ పనిపై నిషేధం విధించారు. ఇది అంతర్జాతీయ విద్యార్థులకు ఆర్థిక వనరులను పరిమితం చేసింది. ఇప్పుడు వీసా రద్దు ప్రక్రియ మొదలై ంది.నివేదికల ప్రకారం.. ట్రంప్ పరిపాలన నిబంధనలను ఉల్లంఘించిన ఉటాలోని రెండు విశ్వవిద్యాలయాల్లోని అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేయబడ్డాయి. ఇప్పుడీ కేసులు హాట్ టాపిక్ గా మారాయి. కొన్ని సందర్భాల్లో విద్యార్థికి లేదా విశ్వవిద్యాలయానికి ముందు నోటీసు ఇవ్వకుండానే వీసాలు రద్దు చేయబడడం ఇక్కడ అందరినీ షాక్ కు గురిచేస్తున్నాయి.ఏదైనా విద్యా సంవత్సరంలో అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేయబడవచ్చు లేదా అరెస్టు లేదా నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడినందుకు వారి సేవిస్ రికార్డులు రద్దు చేయబడవచ్చు. ఇందుకు విద్యార్థులపై గృహ హింస ఆరోపణలు ,మద్యం సేవించి వాహనం నడపడం వంటివి కారణాలుగా ఉండవచ్చు. ప్రస్తుతం భిన్నంగా ఉన్న విషయం ఏమిటంటే కొన్నిసార్లు విశ్వవిద్యాలయానికి లేదా విద్యార్థికి ఎటువంటి నోటీసు



లేకుండానే రికార్డులు రద్దు చేయబడుతున్నాయి.నివేదికల ప్రకారం.. ఉటా విశ్వవిద్యా లయం లో 17 మంది అంతర్జాతీయ విద్యార్థుల వీసాలు రద్దు చేయబడినట్లు సమాచారం. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటి కేసులు మరిన్ని ఉన్నాయి. ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే ఈ ధోరణి దేశవ్యాప్తంగా త్వరగా వ్యాపించే అవకాశం ఉంది.గృహ హింస, మద్యం సేవించి వాహనం నడపడం లేదా ఇతర నాన్-ఫెలోనీ నేరారోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులు ఇప్పుడు అమెరికా నిఘాలో ఉన్నారు. ట్రంప్ పరిపాలనలో మరింత కఠినంగా వ్యవహరించాలని నిర్ణయిస్తే వారు ప్రమాదంలో పడవచ్చు.ఆశ్చర్యకరంగా ఈ విద్యార్థులకు దేశం విడిచి వెళ్లడానికి కేవలం 15 రోజులు మాత్రమే గడువు ఇవ్వబడింది.

# ఏపీలో నలుగుతున్న 'నాలుగో' సింహం

**అమరావతి :**కరవమంటే కప్పకు కోపం.. వదల మంటే పాముకు కోపం అన్నట్టుగా తయారైంది.. ఏపీ పోలీసుల పరిస్థితి. వారి తలపై ఉండే మూడు సింహాలు.. చట్టానికి, న్యాయానికి, ధర్మానికీ ప్రతీకలైతే.. యూనిఫాం ధరించి ప్రజల కోసం పనిచేసే పోలీసును నాలుగో సింహంగా భావిస్తుంది.. సమాజం! అలాంటి నాలుగో సింహం ఇప్పుడు రాజకీయ ఒత్తిళ్ల మధ్య సతమతం అవుతూ.. నలిగిపో తోంది. అటు అధికార పార్టీ నేతల ఒత్తిళ్లు- ఇటు ప్రతిపక్ష నాయకుల బెదిరింపులు, హెచ్చరికల మధ్య నాలుగో సింహం నిజంగానే నలుగుతోంది!!వాస్తవానికి పోలీసు ఉద్యోగం అంటేనే.. కత్తిపై సాము. సాధారణ పౌరుల విషయంలో దురుసుగా వ్యవహరించే ఖాకీలు.. రాజకీయ నేతల విషయానికి వస్తే.. ఆచితూచి అడుగులు వేసే పరిస్థితి గత దశాబ్ద కాలంగా ఏపీలో కొనసాగుతోంది. టీడీపీ అధికారం లో ఉన్న2014-19 మధ్య, తర్వాత.. వైసీపీ అధికారంలో ఉన్న 2019-24 మధ్య పోలీ సులు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నారు. టీడీపీ హ యాంలో కొంత ఫర్వాలేదని అనిపిం చినా..వైసీపీ హయాంలో హద్దులు దాటేశా రన్న ది.. అధికార పక్షానికి సేవ చేశారన్నది ప్రధాన ఆరోపణ. అందుకే పలు సందర్భాల్లో హైకోర్టు మెట్లు ఎక్కాల్సి వచ్చింది.వాస్తవానికి దేశవా ్యప్తంగా కూడా పరిస్తితి ఇలానే ఉందని.. నేర నిర్ధారణ కన్నా.. వ్యాఖ్యానించింది.

# అల్పపీడనం ఏపీలోని ఈ జిల్లాలకు భారీ వర్ష హెచ్చరిక



**అమరావతి** :తెలుగు రాష్ట్రాల్లో భిన్నమైన వాతావరణ పరిస్థి తులు ఏర్పడ్డాయి. ఎండలు – అకాల వర్షాలతో పలు జిల్లాల్లో విచిత్రంగా మారింది. ఇదే సమయంలో వర్షాల పైన వాతావరణ శాఖ బిగ్ అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం కారణంగా ఏపీలోని పలు జిల్లాలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఇక, ఎండ తీవ్రత పెరుగుతోంది. తెలంగాణలో ఉష్ణోగ్ర ˇతలు క్రమంగా పెరిగే అవకాశం ఉందని వాతా వరణ శాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీ డనంబంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడన ప్రభావంతో ఏపీలోని పిలు జిల్లాల్లో రానున్న రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారా మరాజు, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, గుం టూరు, ప్రకాశం, నంద్యాల, అనంత పురం, సత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని అధికా రులు వెల్లడించారు. అదే విధంగా రేపు (శు క్రవారం) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీ పురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖ పట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, ప్రకాశం, నెల్లూరు, శ్రీ సత్యసాయి, అన్నమయ్య జిల్లాల్లో వర్షాలు కురిసే ఛాన్స్ ఉంది.అదే విధంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడు గులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది. మరో వైపు ఉష్ణోగ్రతలు పలు ప్రాంతాల్లో భారీగా నమోదు అవుతున్నాయి. కర్నూలు జిల్లా ఉలిందకొండలో అత్యధికంగా 40.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ప్రకాశం జిల్లా దరిమడుగలో 40.3 డిగ్రీలు, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 40.1 డిగ్రీలు, కడప జిల్లా అమ్మలమడుగులో 39.9 డిగ్రీలు, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎర్రంపేటలో 38.7, అమ వతి లో 38.7 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతల నమోదైనట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అటు.. తెలంగాణలోనూ భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకున్నాయి.పొడి వాతావరణం ఉత్తర భారత నుంచి దక్షిణ భారతం వైపు పొడి వాతావరణంతో కూడిన ఈదురు గాలులు వీస్తున్నా ని వాతావారణ శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో ఉష్ణోగ్రతలు క్రమం పెరిగే అవకాశం ఉంద న్నారు. హైదరాబాద్‌లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఈ రోజు, రేపు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశముందని తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్ప పీడనం కొనసాగుతుందని పేర్కొంది. రానున్న ఇరవై నాలుగు గంటల్లో ఇది బంగాళాఖాతం వైపు కదిలే అవకాశం ఉందని వాతావరణ శాఖ చెప్పింది. అనంతరం ఉత్తర, ఈశాన్య దిశగా తిరిగి ఇది బంగా ళాఖాతంలో బలహీనపడు దని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో నేడు కూడా అకస్మాత్తుగా పిడుగులతో కూడిన వర్షాలు పడే ఛాన్స్ ఉందని పేర్కొంది.

# కువైట్‌లో కాకినాడ మహిళపై యాసిడ్ అటాక్

**కడప** :భర్త మరణంతో కుటుంబానికి ఆమె అండగా నిలబడాలని నిర్ణయించుకుంది. అందుకే కష్టం అయినా కానీ జీవనోపాధి కోసం కువైట్ పయనం అయ్యింది. రెండు నెలల క్రితం వైఎస్సార్ కడప జిల్లాకు చెందిన ఒక ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లింది. అక్కడ ఓ ఇంట్లో పనిచేస్తే 150 దీనార్లను వేతనంగా ఇస్తారని ఒప్పందం కుదిరింది. కట్ చేస్తే ఇస్తామని హామీ ఇచ్చిన జీతం ఇవ్వకపోవడంతో ఇదేంటని ప్రశ్నించింది. దాంతో ఆమెపై యాసిడ్ తో దాడి చేయడమే కాకుండా పిచ్చి



ఆసుపత్రిలో చేర్పించారు. హాస్పిటల్ సిబ్బంది బాధితురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో ఈ విషాద గాథ వెలుగులోకి వచ్చింది.ఈ దారుణ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. కాకినాడ జిల్లా ఈ.కొత్తపల్లి మండలం పొన్నాడకు చెందిన కాకాడ లక్ష్మి భర్త మృతి చెందడంతో కుటుంబ పోషణ కోసం 2 నెలల క్రితం కడప జిల్లాకు చెందిన ఓ ఏజెంట్ ద్వారా కువైట్ వెళ్లారు. ఉద్యోగంలో చేరే ముందు నెలకు 150 దీనార్లు వేతనంగా ఇస్తామని చెప్పారు. అయితే తీరా అక్కడకి వెళ్లిన తర్వాత 100 దీనార్లు ఇవ్వడంతో ఇదేంటని ఆమె యజమానులను ప్రశ్నించింది.దాంతో వారు కోపంతో లక్ష్మిపై యాసిడ్ పోసి, పిచ్చాసుపత్రిలో చేర్పించారు. పది రోజుల క్రితం ఈ ఘటన జరిగింది. బాధితురాలు కోలుకున్న తర్వాత జరిగిన విషయాన్ని ఆసుపత్రి సిబ్బందికి చెప్పింది. దీంతో వారు ఆమెతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించారు. అలాగే, కుటుంబ సభ్యులకు కూడా సమాచారం ఇచ్చారు. అయితే లక్ష్మి పాస్‌పోర్టు యజమానుల వద్ద ఉండిపోవడంతో, తమపై పెట్టిన కేసును వెనక్కి తీసుకుంటేనే దానిని తిరిగి ఇస్తామని వేధిస్తున్నట్లు లక్ష్మి వాపోతుంది.ఈ పరిస్థితుల్లో ఏం చేయాలో తెలియక ఆసుపత్రిలోనే మగ్గిపోతోంది ఆ మహిళ. లక్ష్మిని కువైట్‌కు పంపిన ఏజెంట్‌ను సంప్రదిస్తే డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి లక్ష్మిని ఆదుకోవాలని.. స్వదేశానికి తీసుకురావాలని వేడుకుంటున్నారు.

# బీ అలర్ట్.. తెలంగాణలో మళ్లీ భూకంపం.. అమరావతి వరకు ఎఫెక్ట్



**అమరావతి** :ఈ మధ్య ప్రపంచవ్యాప్తంగా భూకంపాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా హిమాలయ, మయన్మార్– చైనా సరిహద్దుల్లో భూకంపాలు ఎక్కువగా వస్తుంటాయి. అయితే తాజాగా ఎర్త్‌క్వేక్ సంస్థ బాంబ్ పేల్చింది. త్వరలో తెలంగాణలో మళ్లీ భూకంపం రాబోతోందని హెచ్చరించింది. తమ పరిశోధన ప్రకారం తెలంగాణలోని రామగుండం సమీపంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని తమ సర్వేలో తేలిందిని వివరించింది. అయితే ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. అవి కొన్నిసార్లు నిజం అయ్యాయి.తెలంగాణలో త్వరలో భూకంపం రాబోతో ందని.. ఎపిక్ ఎర్త్‌క్వేక్ అంచనా వేసింది. తమ పరిశోధన ప్రకారం.. తెలంగాణలోని రామగుండం సమీప ంలో భూకంపం వచ్చే అవకాశం ఉందని స్పష్టం చేసింది. దీని ప్రభావం రాష్ట్రంలోని వరంగల్, హైదరాబాద్ వరకు ఉంటుందని వివరించింది. అటు ఏపీలోని అమరావతి వరకు ఈ భూకంప తీవ్రత ఉండొచ్చని అంచనా వేసింది. మహారాష్ట్ర వరకు దీని ప్రభావం ఉంటుందని స్పష్టం చేసింది. ఎపిక్ ఎర్త్‌క్వేక్.. గతంలో కొన్ని ప్రాంతాల్లో భూకంపం వస్తుందని ముందుగానే అంచనా వేసింది. ఆ అంచనాలు కొన్నిసార్లు నిజం అయ్యాయి. డిసెం బర్ 4, 2024న ములుగు జిల్లా మేడా రం వద్ద 5.3 తీవ్రతతో భూకంపం సంభవి ంచింది. దీని ప్రభావం హైదరాబాద్, వరంగల్, ఖమ్మం

# ఏమిటీ ఓపీటీ యూఎస్ లో 3 లక్షల మంది మనోళ్లకు నిద్ర పోనివ్వని ఓటీపీ

**అమెరికా:**అగ్రరాజ్యం అమెరికాకు రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్ చేస్తున్న విధ్వంసం అంతా ఇంతా కాదు. అమెరికాను నంబర్ వన్ లో నిలపటమే తన లక్ష్యంగా పేరుకునే ఆయన.. ఎడాపెడా నిర్ణయాలు తీసుకుంటూ ప్రపంచ దేశాలకు షాకుల మీద షాకులు ఇస్తున్నారు. అదే పనిగా నోటికి.. చేతికి పని చెబుతూ ఎవరికి మనశ్శాంతి లేకుండా చేస్తున్నారు. ట్రంప్ తాజా విధానాల నేపథ్యంలో అమెరికాలో ఉన్న విదేశీయులకు దినదిన గండగా పరిస్థితులు ఉంటున్నాయి.అమెరికాలో ఉన్నత విద్య పూర్తైన తర్వాత మూడేళ్లు అక్కడే ఉండి.. ఉద్యోగం వెతుక్కునేందుకు.. పని చేసుకునేందుకుఇచ్చే ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ ను సింపుల్ గా చెప్పాలంటే 'ఓటీపీ'గా వ్యవహరిస్తారు. అయితే.. ఈ ఓటీపీ అనుమతిని రద్దు చేసేందుకు వీలుగా ట్రంప్ సర్కారు సమాలోచనలు చేస్తుంది. అదే జరిగితే.. అమెరికాలోని మూడు లక్షల మంది భారతీయులు ఎఫెక్టు అవుతారని చెబుతున్నారు. ఓటీపీని రద్దు చేసేందుకు వీలుగా బిల్లును తీసుకురావాలని భావిస్తున్నారు.ఈ నిర్ణయంతో.. అమెరికాలోని విదేశీ విద్యార్థులకు నిద్ర లేకుండా చేస్తోంది. అంతేకాదు.. ఉద్యోగం సాధించి హెచ్ 1బీ వీసాల మీద ఉన్న వారు ప్రశాంతంగా



లేకుండా వీసా విధానాల్ని కఠినతరం చేశారు. వీటికి తోడు శాశ్వత పౌరసత్వాన్ని ఇచ్చే గ్రీన్ కార్డులున్న వారినీ ఎయిర్ పోర్టుల్లో గంటల తరబడి తనిఖీలు చేయటంతో గ్రీన్ కార్డు హోల్డర్స్ సైతం టెన్షన్ పుట్టిస్తోంది.ట్రంప్ ప్రభుత్వం కానీ ఓటీపీని రద్దు చేసేలా బిల్లునుకాంగ్రెస్ లో ప్రవేశపెట్టి.. అందుకు తగ్గట్లు నిర్ణయం తీసుకుంటే దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులు కష్టాల్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని చెబుతున్నారు.

సైన్స్.. టెక్నాలజీ.. ఇంజినీరింగ్.. మ్యాథ్స్ రంగాల్లో ఉన్నత చదువు కోసం అమెరికాకు వచ్చే విదేశీ విద్యార్థులకు ఓటీపీ సౌకర్యం లభిస్తుంది. ఇప్పుడు అందుకు భిన్నంగా చదువు పూర్తైన వెంటనే వారి వారి దేశాలకు తిరిగి వెళ్లేందుకు వీలుగా ప్లాన్ చేస్తున్న వైనం విదేశీ విద్యార్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తేలా చేస్తున్నాయి. నిజానికి ఈ ఓపీటీ వల్ల అత్యధికంగా లాభ పడుతోంది మనోళ్లే. ఇప్పుడు ఆ విధాన్ని తప్పు పడుతూ.. ఆ అనుమతుల్ని రద్దు చేయాలన్న ఆలోచనలో అధికార పక్ష నేతలు భావిస్తున్నారు.ఒకవేళ ఓపీటీ విధానాన్ని రద్దు చేస్తే.. ఉన్నత చదువు పూర్తైన వెంటనే విద్యార్థులంతా అమెరికాను విడిచిపెట్టి వెళ్లాల్సి ఉంటుంది. దీంతో వారి కెరీర్ మీద తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు. ఇక్కడ మరో విషయం ఉంది. ట్రంప్ సర్కారు తీసుకునే ఈ నిర్ణయంతో విదేశీ విద్యార్థుల మీదే కాదు.. అమెరికాలోని విశ్వవిద్యాలయాల మీదా ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఓపీటీ సౌకర్యాన్ని ట్రంప్ ప్రభుత్వం రద్దు చేస్తే.. వర్సిటీల్లో ఆడ్మిషన్లకు ఆదరణ తగ్గుతుందని.. చివరకు తమ మీదా తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని విశ్వవిద్యా లయాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మరి.. ఈ విషయంలో ట్రంప్ సర్కారు ఆలోచన ఎలా ఉం టుందˇన్నది ఆసక్తికరంగా మారింది.

# రైతులకు అదిరిపోయే శుభవార్త.. ఆ డబ్బులు మీ ఖాతాలలో

**హైదరాబాద్** :తెలంగాణ ప్రభుత్వం రైతులకు శు భవార్త చెప్పింది. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు తెలంగాణ రైతాంగానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీని అమలు చేయడానికి సిద్ధమైంది. అందులో భాగంగా త్వరలోనే అన్నదాతల ఖాతాలలో నగదు జమ చేయనున్నట్లు పేర్కొంది. సన్న ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పిన తెలంగాణ ప్రభుత్వం ఆ హామీని నెరవేర్చే పనిలో పడింది.సన్న ధాన్యం కొనుగోళ్లను మొదలుపెట్టిన ప్రభుత్వంఈ క్రమంలోనే ప్రస్తుతం యాసంగి సీజన్లో రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్లకు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే కామారెడ్డి, నల్గొండ, సిద్దిపేట, నిజామాబాద్ జిల్లాలలో కొనుగోలు మొదలు కాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ సన్న ధాన్యం కొనుగోళ్లను జరిపి ధాన్యం సేకరించిన వెంటనే రైతులకు క్వింటాల్ కు 500 రూపాయలు వారి ఖాతాలలో జమ చేసేలాగా కార్యచరణ రూపొందించి ముందుకు సాగుతుంది.ఈ సీజన్లో 30



లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని ప్రభుత్వ అంచనా వేస్తుంది. అయితే ఈ ధాన్యం కొనుగోలు చేయడానికి 1500 కోట్ల రూపాయలు అవసరం అవుతున్నాయి.

ఇక మరోవైపు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నాణ్యతను నిర్ధారించటం కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. గింజ పొడవు వెడల్పును కొలిచేందుకు మైక్రో మీటర్లను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.సన్న రకం వడ్లు పండించేలా ప్రభుత్వ ప్రోత్సాహంతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు సన్న బియ్యం ఇస్తున్న క్రమంలో రాష్ట్రంలో సన్న బియ్యం పండించేలా రైతులను ప్రోత్సహిస్తోంది ప్రభుత్వం. క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇచ్చి రైతన్నలకు అండగా నిలుస్తుంది. ఈ క్రమంలోనే రైతులు ధాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని అలాగే ప్రభుత్వం ఇస్తున్న బోనస్ ను కూడా పొందాలని చెప్తోంది.

యాసంగి ధాన్యం కొనుగోళ్ళు.. బోనస్ ఖాతాలోఎట్టి పరిస్థితులలోనూ దళారులను ఆశ్రయించ కూడదని రేవంత్ రెడ్డి సర్కార్ సూచిస్తుంది. ఏది ఏమైనా సన్నరకం వడ్లు పండించిన వారికి ప్రస్తుతం యాసంగి సీజన్లో 500 రూపాయల బోనస్ ను ఇస్తుంది. ఈ డబ్బులు సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మిన రైతుల ఖాతాలలో నేరుగా పడనున్నాయి

# మరో ప్రధాన ఎక్స్ ప్రెస్ రైలు చర్లపల్లి నుంచే



**సికింద్రాబాద్** :దక్షిణ మధ్య రైల్వే అధికారులు మరో కీలక ప్రకటన చేసారు. ఇప్పటికే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే పలు రైళ్లను చర్లపల్లి టెర్మినల్ కు మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు మరో ప్రధాన రైలు రాకపోకల్లోనూ మార్పులు చేసారు. సికింద్రాబాద్ స్టేషనల్ లో ఆధునీక రణ పనులు జరుగుతుండటంతో రైళ్ల రాకపోకల్లో మార్పులు చేస్తున్నారు. సికింద్రాబాద్ లో రైళ్ల రద్దీని తగ్గించడానికి చర్లపల్లి టెర్మినల్‌ను రైల్వేశాఖ సిద్ధం చేసింది. ఇప్పుడు సికింద్రాబాద్ నుంచి వెళ్లే మరో రైలుకు సంబంధించి ప్రకటన చేసారు.

తాజా మార్పులుసికింద్రాబాద్–రేపల్లెమధ్య నడిచే(17645) ఎక్స్‌ప్రెస్ బయల్దేరే టెర్మినల్ ఈ నెల 15 నుంచి చర్లపల్లికి మారుస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ రైలు చర్లపల్లి నుంచి ఇంతకు ముందు ప్రకటించిన సమయం మధ్యాహ్నం 1.30గంటలకు బదులు మధ్యాహ్నం ఒంటి గంటకు (అరగంట ముందుగా) బయల్దేరుతుందని వెల్లడించారు. ఈ మార్గంలో ఆగే ఇతర స్టేషన్లు/ వేళల్లో ఎటువంటి మార్పులేదని పేర్కొన్నారు. సుదీర్ఘ కాలంగా ఈ రైలు ఈ మార్గంలో కొనసాగు తోంది. తొలుత ప్యాసింజర్ రైలుగా ప్రారంభమై.. తరువాత ఎక్స్ ప్రెస్ గా మార్పు చేసారు. ఈ మార్గంలో పెద్ద సంఖ్యలో ప్రయాణీకులు ఈ రైలును వినియోగిస్తారు.ఇప్పటికే పలు రైళ్లు చర్లపల్లి నుంచి నడుస్తున్నాయి. తిరుపతి–ఆదిలాబాద్?కృష్ణా ఎక్స్‌ప్రెస్(17405) చర్లపల్లి టెర్మినల్‌నుంచి రాత్రి 8.10 గంటలకు బయలుదేరుతుంది. ఈ రైలు బొల్లారం స్టేషన్?లో రాత్రి 9.14కి ఆగుతుంది. మళ్లీ ఆదిలాబాద్?నుంచి తిరుగు ప్రయాణంలో ఈ రైలు(17406) బొల్లారం స్టేషన్‌కు ఉదయం 4.29 గంటలకు, చర్లపల్లికి 5.45 గంటలకు వస్తుంది. కాకినాడ–లింగంపల్లి ప్రత్యేక రైలు (07446) ఉదయం చర్లపల్లి నుంచి 7.20 గంటలకు బయలుదేరుతుంది. లింగంపల్లికి 9.15కి చేరుతుంది.రైల్వే అధికారుల నిర్ణయం

తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07445) లింగంపల్లి నుంచి సాయంత్రం 6.30 గంటలకు బయ లుదేరి చర్లపల్లికి 7.30 గంటలకు చేరుతుంది. ఈ నిర్ణయం జులై 1 వరకు అమల్లో ఉంటుంది. కాజీపేట–హదాప్పర్ఎక్స్‌ప్రెస్(17014) చర్లపల్లికి రాత్రి 8.20 గంటలకు వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17013) చర్లపల్లికి తెల్లవారుజామున 3 గంటలకు చేరుతోంది. ఇక,లింగంపల్లి–విశాఖపట్టణం(12806)జన్మభూమి ఎక్స్‌ప్రెస్ఉదయం 7.15కి చర్లపల్లికి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (12805) సాయంత్రం 6.05 గంటలకు చర్లపల్లి చేరుతుంది. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయ్యే వరకూ ఉండనున్నాయి.

# పాత వాహనదారులకు కేంద్ర హెచ్చరిక.. హెచ్‌ఎస్‌ఆర్‌పీ లేకుండా రోడ్డెక్కితే కేసు

**హైదరాబాద్** :మీ వాహనం 2019 ఏప్రిల్ 1వ తేదీకి ముందు తయారైందా? అయితే ఇకపై మీకు హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్ తప్పనిసరి! కేంద్ర రవాణాశాఖ తాజా ఉత్తర్వుల ప్రకారం, ప్రతి వాహన యజమానుడు తన వాహనానికి హెచ్‌ఎస్‌ఆర్‌పీ అమర్చుకోవాల్సిందే. ఈ నిబంధన అన్ని రకాల వాహనాలకు వర్తించనుంది . సెప్టెంబర్ 30, 2025న గడువు ముగియ నుం డగా, ఆలోగా కొత్త నంబర్ ప్లేట్‌ను అమర్చకపోతే జరిమానాలు తప్పవు.ఈ నూతన మార్గదర్శకాలు బుధవారం విడుదలైన గెజిట్ నోటిఫికేషన్‌తో అధికారికంగా అమలులోకి వచ్చాయి. ఈ చర్య ప్రధానంగా రోడ్డు భద్రతను మెరుగుపర్చడం, నకిలీ నంబర్ ప్లేట్లను అరికట్టడం, చోరీల నివారణ వంటి అంశాలపై




దృష్టిసారించింది. అంతేగాక, ఇది సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తీసుకున్న కీలక నిర్ణయం తీసుకుంది..

పాత వాహన యజమానులు తప్పక ఈ నంబర్ ప్లేట్‌ను అమర్చుకోవాల్సిందే. అది లేకుండా వాహనాన్ని అమ్మడం, కొనడం, ట్రాన్స్‌ఫర్ చేయడం, బీమా చేయించడం, పొల్యూషన్ సర్టిఫికెట్ పొందడం సాధ్యం కాదు. సెప్టెంబర్ 30 తర్వాత హెచ్‌ఎస్‌ఆర్‌పీ లేని వాహనాలపై కఠినంగా వ్యవహరించనున్నారు. రవాణాశాఖ నిబంధనల ప్రకారం, ఇటువంటి వాహనాలపై కేసులు నమోదు చేయబడతాయి.వాహన తయారీ కంపెనీలు తమ డీలర్ల వద్ద హెచ్‌ఎస్‌ఆర్‌పీ అమర్చే సౌకర్యాన్ని కల్పించాలి. అలాగే, ఈ సేవకు సంబంధించిన రుసుములు స్పష్టంగా ప్రదర్శించాలి. వాహనదారులు ఇంటికే నంబర్ ప్లేట్ సర్వీసు కోరితే అదనంగా సేవా రుసుము వసూలు చేయవచ్చు. ఎలా దరఖాస్తు చేయాలి?వాహనదారులు వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమ వాహన వివరాలు నమోదు చేయాలి. అనంతరం సమీప ఫిట్మెంట్ సెంటర్‌లో అపాయింట్మెంట్ బుక్ చేసుకోవచ్చు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఇండిగో అదరగొట్టేసింది.. ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎయిర్ లైన్స్



**ఢిల్లీ :** :విమానయాన రంగంలో దేశీయంగా తిరుగులేని అధిక్యతను ప్రదర్శించే ఇండిగో సంస్థ బుధవారం ఆసక్తికర స్థానానికి చేరుకుంది. కొద్దిసేపు మాత్రమే అయినా.. మార్కెట్ విలువ ప్రకారంగా ప్రపంచంలోనే అత్యంత విలువైన ఎయిర్ లైన్స్ గా అవతరించింది. నెంబరు వన్ స్థానంలో నిలిచింది. అయితే.. షేర్ ధర ఆధారంగా నిర్ణయించే ఈ స్థానంలో కాసేపు ఉన్న ఇండిగో తర్వాత రెండో స్థానానికి పరిమితమైంది. దీంతో.. ప్రపంచంలో అత్యంత మార్కెట్ విలువ ఉన్న విమానయాన సంస్థగా ఇండిగో రెండు స్థానంలో నిలిచింది.
ఇండిగో బ్రాండ్ మీద కార్యకలాపాల్ని నిర్వహించే ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ షేరు ధర బుధవారం మధ్యాహ్నం రూ.5265కు చేరుకుంది. దీంతో.. ఈ సంస్థ మార్కెట్ విలువ 23.24 బిలియన్లకు చేరింది. మన రూపాయిల్లో చెప్పాలంటే రూ. 2,01,514 కోట్లు. అదే సమయంలో అమెరికా విమానయాన సంస్థ డెల్టా మార్కెట్ విలువ రూ.2,00,994 కోట్లు మాత్రమే. అంటే.. డెల్టా కంటే ఇండిగో అధిక్యంలో నిలిచింది. దీంతో.. మార్కెట్ విలువ ఆధారంగా టాప్ వన్ స్థానానికి ఇండిగో చేరింది.అయితే.. ట్రేడింగ్ ముగిసే సమయానికి ఇండిగో షేరు రూ.5194కు తగ్గటంతో మార్కెట్ విలువ మళ్లీ తగ్గింది. దీంతో.. ఇండిగో మార్కెట్ విలువ రూ.2,00,698 కోట్లుగా నిలిచింది.దీంతో.. రెండో స్థానానికి పరిమితం కావాల్సి వచ్చింది. అయితే.. ప్రపంచ విమానయాన సంస్థల్లో మార్కెట్ విలువ ఆధారంగా రెండో స్థానంలో నిలిచింది ఇండిగో. ప్రపంచంలో టాప్ 10 విమానయాన సంస్థ స్థానాన్ని సొంతం చేసుకున్న ఏకైక భారతీయ ఎయిర్ లైన్స్ ఇండిగో కావటం విశేషం.అమెరికాకు చెందిన డెల్టా ఎయిర్ లైన్స్ తన కార్యకలాపాల్ని 1929లో ప్రారంభిస్తే.. ఇండిగో ప్రయాణం 2006లో మొదలైంది.ఆరేళ్ల క్రితం డెల్టా మార్కెట్ విలువ 36.67 బిలియన్ డాలర్లు కాగా.. ఇండిగో మార్కెట్ విలువ కేవలం 7.72 బిలియన్ డాలర్లే. అయితే.. చాలా వేగంగా ముందుకు వెళుతోంది. ఇండిగో వద్ద ప్రస్తుతం 437 విమానాలు ఉండగా.. వారానికి ఈ సంస్థ 15,768 సర్వీసుల్ని నడుపుతోంది. 982 విమానాలు ఉన్న డెల్టా ప్రస్తుతం వారానికి 35,114 సర్వీసుల్ని నడుపుతోంది.

# ఎడారిలో తప్పిపోయిన కుటుంబం..
## రేడియేటర్ నీటితో నిలిచిన ప్రాణాలు



**అరేబియా** :ఎడారి ప్రయాణం ఎంత ప్రమాదకరమో చెప్పడానికి ఈ సంఘటనే నిదర్శ నం. సౌదీ అరేబియాలో ఒక కుటుంబం ఏకంగా నీళ్లు, ఆహారం లేకుండా కొన్ని రోజులు ఎడారిలో చిక్కుకుపోయింది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వారు ఎలా బతికారో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. దాహం వేస్తే కారులోని రేడియేటర్ నీళ్లు తాగారు, ఆకలికి మొక్కల ఆకులు తిన్నారు.రియాద్‌కు దాదాపు 239 కిలోమీటర్ల దూరంలో ఉన్న హల్బాన్ ఎడారిలో తప్పిపోయిన ఒక సౌదీ కుటుంబం కొన్ని రోజుల పాటు నీళ్లు, ఆహారం లేకుండా ప్రాణా లతో పోరాడింది. చివరికి ఒక రక్షణా బృందం వారిని సురక్షితంగా కాపాడింది. వివరాల్లోకి వెళితే.. సౌదీకి చెందిన ఒక కుటుంబం ఎడా రిలో చిక్కుకుపోయింది. వారికి ఆహారం లేదు, తాగడానికి నీరు లేదు. సహాయం కోసం ఎదురు చూస్తూ వారు చాలా కష్టమైన పరిస్థి తులను ఎదుర్కొన్నారు. వారి దాహాన్ని తీర్చు కోవడానికి కారులోని రేడియేట ర్ నీటిని తా గారు. ఆకలిని కొంతవరకు తగ్గించుకోవడానికి మొక్కల ఆకులను తిన్నారు.ఈ రక్షణా చర్యను ఎన్‌జాద్ అనే సౌదీ లాభాపేక్షలేని సంస్థ చేపట్టింది. ఈ సంస్థ ఎడారి ప్రాంతాల్లో తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ప్రత్యేక నైపుణ్యం కలిగి ఉంది. ఎన్‌జాద్ 40 బృందా లను ఏర్పాటు చేసి, అధునాతన డ్రోన్‌లు, డిజిటల్ మ్యాపింగ్ టూల్స్‌ను ఉపయోగించి గాలింపు చర్యలు చేపట్టింది.రెండు రోజుల పాటు విస్తారమైన ఎడారి ప్రాంతాన్ని నిరం తరంగా గాలించిన తర్వాత, ఒక డ్రోన్ కుటుం బానికి సంబ ంధించిన దృశ్యాలను గుర్తిం చడంతో పురోగతి లభించింది. వారి స్థానం త్వరగా నిర్ధారించారు. దీంతో వారిని సురక్షి తంగా రక్షించగలిగారు. ఈ సంఘటన వారి ప్రాణా లను అరచేతిలో పెట్టుకుని గడిపిన భయానక తెలియజేస్తోంది.

# వంశీ ఇప్పట్లో బయటకు రారేమో



**విజయవాడ** :వైసీపీ నేత కం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ టైం ఏ మాత్రం బాగోలేదు. ఆయన చేస్తున్న ప్రయత్నాలకు ఎదురుదెబ్బ తగులుతోంది. తాజాగా ఆయనకు కోర్టు నుంచి షాక్ ఎదురైంది. ఎమ్మెల్యేగా ఉన్న వేళలో చట్టవ్యతిరేకంగా బెదిరింపులకు పాల్పడి వారి ఆస్తుల్ని లాక్కున్నట్లుగా ఉన్న ఆరోపణల నేపథ్యంలో.. తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని వల్లభనేని వంశీ కోరారు.అయితే.. ఈ తరహా కేసులలో ముందస్తు బెయిల్ ఇచ్చే విచక్షణాధికారాన్ని తాను వినియోగించలేనని పేర్కొన్నారు విజయవాడ 12వ అదనపు జిల్లా జడ్జి రిజెక్టు చేశారు. ఇంతకూ వంశీ మీద ఉన్న కేసు ఏమిటంటే.. గత ప్రభుత్వంలో వంశీ ఎమ్మెల్యేగా ఉండేవారు. ఆ సమయంలో ఒక భూవివాదాన్ని పరిష్కరిస్తానని తమను పిలిచి.. తన బినామీ పేర్ల మీద ఆ భూముల్ని రాయించుకున్నట్లుగా ఆరోపించారు.విజయవాడకు చెందిన హైకోర్టు న్యాయవాది సుంకర క్రిష్ణమూర్తి.. తనకు ఎదురైన చేదు అనుభవంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఈ వ్యవహారంలో వల్లభనేని వంశీని ఏ1గా చేరుస్తూ గన్నవరం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ వంశీ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. ఈ కేసులో ముందస్తు బెయిల్ తాను జారీ చేయలేనని స్పష్టం చేస్తూ.. వంశీ పిటిషన్ ను డిస్మిస్ చేశారు.ఈ కేసులో వంశీకి ఎలాంటి సంబంధం లేదని.. అయినా కేసు నమోదు చేశారని.. కేసును కొట్టేయాలంటూ వంశీ తరఫు లాయర్ బలమైన వాదనల్ని వినిపించారు. అయితే.. దీనిపై పిటిషనర్ తరఫు లాయర్ తన వాదనను వినిపిస్తూ..వంశీ తన అనుచరులనుపెట్టి బినామీ పేర్లతో సేల్ డీడ్ రాయించుకున్నారన్నారు. ఈ అంశంపై మరిన్ని వివరాలు బయటకు రావాలంటే ఆయన్ను కస్టడీకి తీసుకొని విచారించాల్సి ఉందని వాదనలు వినిపించారు. ముందస్తుబెయిల్ ఇవ్వాల్సిన అవసరం లేదని కోరారు. ఈ నేపథ్యంలో పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనల్ని పరిగణలోకి తీసుకున్న న్యాయమూర్తి.. వంశీకి ముందస్తు బెయిల్ ఇవ్వటం కుదరదని తేల్చేశారు.

# వైఎస్ భారతిని తిట్టిన కేసులో చేబ్రోలు కిరణ్ అరెస్ట్
## గతంలో రోజాను ఏమన్నాడో తెలుసా



**గుంటూరు:**ఏపీలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై తీవ్ర వ్యాఖ్యలు చేసిన కేసులో టీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కు చుక్కలు కనిపిస్తున్నాయి. భారతిని ఉద్దేశించి చేబ్రోలు కిరణ్ ఓ యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలపై రాష్ట్రంలో తీవ్ర దుమారం రేగుతున్న నేపథ్యంలో టీడీపీ నష్ట నివారణ చర్యలకు దిగింది. టీడీపీ అధిష్టానం నుంచి వచ్చిన ఆదేశాలతో రంగంలోకి దిగిన గుంటూరు పోలీసులు చేబ్రోలు కిరణ్ ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.టీడీపీ కార్యకర్త అయిన చేబ్రోలు కిరణ్ వైఎస్ భారతిని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి లింక్ చేస్తూ చేసిన విమర్శలు రాజకీయ వర్గాల్లో తీవ్ర కలకలం రేపాయి. ఎక్స్ లో ఈ విమర్శల్ని ఆయన సొంత పార్టీ టీడీపీ నేతలే తీవ్రంగా తప్పుపడుతూ పోస్టులు పెడుతున్నారు. ఇదే క్రమంలో ఇవాళ సీరియస్ గా స్పందించిన టీడీపీ అధిష్టానం చేబ్రోలు కిరణ్ పై చర్యలు తీసుకోవాలని పోలీసుల్ని ఆదేశించింది. దీంతో గుంటూరు పోలీసులు ఇవాళ అతన్ని అదుపులోకి తీసుకున్నారు.అయితే చేబ్రోలు కిరణ్ గతంలో వైసీపీ మాజీ మంత్రి ఆర్కే రోజాపైనా తీవ్ర విమర్శలు చేశారు. ఛాంపి యన్స్ ట్రోఫీ సందర్భంగా మరో యూట్యూబ్ ఛానల్ తో మాట్లాడుతూ రోజాను ఫైనల్ గురించి మాట్లాడొద్దని కోరాడు. ఆమె నోరు విప్పితే ఫైనల్లో ఇండియా ఓడిపోతు ందన్నాడు. అంతే కాదు రోజా ఐరన్ లెగ్ అని, ఆమె కుంభమేళాకు వెళ్తే అక్కడ భక్తులు తొక్కిసలాట జరిగి చనిపోయారంటూ వ్యాఖ్యలు చేశాడు. దీన్ని కొందరు సోషల్ మీడియాలో షేర్ చేశారు.చేబ్రోలు కిరణ్ గుంటూరు టీడీపీ ఆఫీసులో టీబాయ్ గా పనిచేసినట్లు తెలుస్తోంది. ఇతను టీడీపీ పెద్దల మెప్పు కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుంటాడని సమాచారం. అయితే ఈసారి మాత్రం వైఎస్ భారతిపై చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలది ంచుకునేలా ఉండటంతో స్వయంగా సొ ంత పార్టీ టీడీపీ స్పందించి చర్యలు తీసు కోవాల్సిన పరిస్థితి ఎదురైంది. దీంతో అతను సారీ చెప్తూ వీడియో విడుదల చేశాడు. అయినా ఈ వ్యవహారంలో టీడీపీ ఆత్మరక్షణలో పడుతోంది.

# ఒకటికి రెండు ఇచ్చేలా అమెరికాకు చైనా ఆన్సర్



**అమెరికా:**ఇద్దరు మొండోళ్ల మధ్య పోరు మొదలైతే ఎలా ఉంటుంది? అదేదో వ్యక్తుల మధ్య అయితే అదో లెక్క. అందుకు భిన్నంగా రెండు మొండి దేశాల మధ్య మొదలైన వాణిజ్య జగడం ఇప్పుడు అనూహ్య పరిణామాలను తెర మీదకు తీసుకొస్తోంది. ప్రపంచ దేశాల మీద ప్రతీకార సుంకాల్ని వేస్తామని ట్రంప్ ప్రకటించటం.. ఆ వెంటనే ప్రపంచ దేశాలు అగ్రరాజ్యాన్ని ప్రసన్నం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్న వేళ.. చైనా మాత్రం అందుకు భిన్నంగా తగ్గేదేలే.. అన్నట్లుగా రియాక్టు అవుతోంది.తన నిర్ణయానికి ప్రపంచ దేశాలన్ని దెబ్బకు లైన్లోకి వచ్చిన వేళ.. అందుకు భిన్నంగా చైనా మాత్రం సై అంటే డబుల్ సై అన్న రీతిలో రియాక్టు అవుతున్న వైనం ఇప్పుడు అందరి చూపు ఈ రెండు దేశాల మీద పడేలా చేసింది. తొలుత చైనా మీద 20 శాతం సుంకాల్ని ట్రంప్ విధించారు.ఆ తర్వాత దానిని 34 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో చైనా మీద సుంకం 54 శాతానికి పెరిగినట్లైంది.దీనికి ప్రతీకారంగా అమెరికా మీద 34 శాతం సుంకాల్ని చైనా ప్రకటించింది. ఈ నిర్ణయంపై ట్రంప్ అగ్గి మీద గుగ్గిలంలా మారారు. చైనా తగ్గకపోతే విపరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ హెచ్చరించారు. అయినా.. అందుకే పెద్దగా రియాక్టు కాని చైనా మీద అదనంగా 50 శాతం సుంకాలు విధిస్తామని వార్నింగ్ ఇచ్చారు.అయినా.. చైనా పట్టించుకోలేదు దీంతో బుధవారం మరో యాభై శాతం కలిపి మొత్తం సుంకాల్ని 104 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు.ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై చైనా తీవ్రంగా రియాక్టు అయ్యింది. తాము తక్కువ తినలేదన్నట్లుగా అమెరికా పై 50 శాతం ప్రతీకార సుంకాల్ని బాదేసింది. దీంతో గతంలో ఆ దేశం విధించిన 34 శాతానికి 50 శాతం అదనంగా చేరటంతో మొత్తం 84 శాతం సుంకం విధించినట్లైంది. దీనిపై తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించిన ట్రంప్.. చైనాపై 125 శాతం సుంకాన్ని పెంచేస్తూ బుధవారం సాయంత్రం నిర్ణయాన్ని ప్రకటించింది. తమ నిర్ణయం గురువారం నుంచి అమల్లోకి వస్తుందని చెప్పింది. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయంపై చైనా స్పందిస్తూ.. ప్రపంచ వాణిజ్య సంస్థలో తాము కేసు వేయనున్నట్లుగా ప్రకటించింది. మిగిలిన దేశాలకు భిన్నంగా ట్రంప్ తీరుపై పోరాడుతున్న చైనా తీరు ఇప్పుడు ఆకర్షిస్తోంది.ట్రంప్ ప్రకటించిన 125 శాతం సుంకం షాక్ నేపథ్యంలో స్పందించిన చైనా.. ఆ నిర్ణయాలు తమనేమీ చేయలేవన్నట్లుగా ఉండటం గమనార్హం. అమెరికా సుంకాలపై చైనా ప్రధాని లీ కియాంగ్ రియాక్టు అయ్యారు. ప్రతికూల పరిస్థితుల్ని ఎదుర్కొని.. తగిన విధంగా బదులు ఇచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నట్లుగా పేర్కొన్నారు. సుంకాల పేరుతో అమెరికా బ్లాక్ మెయిల్ కు పాల్పడుతోందని.. దీనిపై తాము చివరి వరకు పోరాడతామని స్పష్టం చేశారు.ఎలాంటి అనిశ్చితులైనా తట్టుకునేలా తమ ఆర్థిక విధానాల్ని రూపొందించామన్న ఆయన.. "వాణిజ్య భాగస్వాములందరి పైనా ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు.. అమెరికా ఏకపక్ష ధోరణికి నిదర్శనం. ఆర్థికప రంగా బలవంతపు చర్యలకు అద్దం పడుతున్నాయి. మేం దీనికి ప్రతిస్పందిస్తాం. సొంత ప్రయోజనాలు మాత్రమే కాదు అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలకు కాపాడేందుకు పోరు చేస్తాం" అని స్పష్టం చేశారు.అంతేకాదు.. సుంకాలపై చర్చలకు తమకు ఎలాంటి ఆసక్తి లేదని తేల్చేసిన చైనా.. ఒకవేళ అమెరికా తమతో చర్చల కోసం ముందుకు వస్తే.. సమానత్వ ప్రాతిపదికన అప్పుడు ఆలోచిస్తామంటూ చైనా విదేశాంగశాఖ అధికార ప్రతినిధి చేసిన వ్యాఖ్యలు.. ట్రంప్ కానీ తెలిస్తే మరో పాతిక శాతం సుంకాన్ని చైనా మీద వేసినా ఆశ్చర్యం లేదేమో. ఇదంతా ఒక ఎత్తు అయితే.. మిగిలిన దేశాల మాదిరి కాకుండా ట్రంప్ మొండికి తీసిపోనట్లుగా చేసిందని చెప్పాలి.

# వైఎస్ భారతిపై నీచపు వ్యాఖ్యలు
## టీడీపీ కార్యకర్త అరెస్టుకు బాబు ఆదేశం





**గుంటూరు:**ఏపీలో గత ఐదేళ్లలో వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఇంట్లో మహిళలపై కూడా దారుణ వ్యాఖ్యలు చేశారంటూ గగ్గోలు పెట్టిన కూటమి పార్టీలకు ఓ టీడీపీ కార్యకర్త షాకిచ్చాడు. గుంటూరుకు చెందిన చేబ్రోలు కిరణ్ అనే టీడీపీ కార్యకర్త వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిని ఉద్దేశించి తీవ్రమైన వ్యాఖ్యలు చేశాడు. ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అతను చేసిన వ్యాఖ్యలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. దీనిపై చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చింది.వైఎస్ భారతి క్యారెక్టర్ ను తప్పుబట్టేలా చేబ్రోల్ కిరణ్ అనే ఉన్మాది చేసిన వ్యాఖ్యలు వైసీపీనే కాదు అన్ని పార్టీల్నీ కలవరపెట్టాయి. చేబ్రోలు కిరణ్ ఉన్మాద చర్యపై సోషల్ మీడియాలో నెటిజన్లు విరుచుకు పడుతున్నారు. ఇన్నాళ్లూ వైసీపీ కార్యకర్తలు అలా చేశారంటూ విమర్శలు చేసిన టీడీపీ ఇప్పుడు ఏమంటుందని ప్రశ్నిస్తున్నారు. ఈ సెగ టీడీపీ అధిష్టానాన్ని సైతం తాకింది. దీంతో సీఎం చంద్రబాబు స్పందించారు.
వైఎస్ భారతి పై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన టీడీపీ అధిష్టానం ...మహిళలపై ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారిని ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పసింది. టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలతో కిరణ్ పై కేసు నమోదు చేసిన పోలీసులు.. కాసేపట్లో గంటూరులో అతన్ని అరెస్టు చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఈ మేరకు ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు వెళ్లినట్లు తెలుస్తోంది.ఈరోజు జరిగిన దానికి చేబ్రోలు కిరణ్ క్షమాపణ చెప్పాడు మరోవైపు చేబ్రోలు కిరణ్ తాజా పరిణామాలపై ఎక్స్ లో స్పందించాడు. తాను వైఎస్ బారతిపై చేసిన వ్యాఖ్యలకు సారీ చెపా ్డు. మరోసారి ఎలాంటి నని ప్రకటించాడు.

# ఎయిర్ ఇండియా ప్రయాణం.. టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా టైం ఇవ్వరా ఏంటి




**ఢిల్లీ** :విమాన ప్రయాణం ఒక్కోసారి ఎన్నో వింత అనుభవాలను కలిగిస్తుంది. కొన్ని ఆహ్లాదకరంగా ఉంటే, మరికొన్ని షాకింగ్‌గా ఉంటాయి. తాజాగా ఎయిర్ ఇండియా విమానంలో జరిగిన ఒక దారుణమైన సంఘటన ప్రయాణికులందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఢిల్లీ నుండి బ్యాంకాక్ వెళ్తున్న విమానంలో ఒక ప్రయాణికుడు తోటి ప్రయాణికుడిపై మూత్రం పోయడంతో కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.ఏప్రిల్ 9, 2025 బుధవారం ఢిల్లీ నుండి బ్యాంకాక్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో ఒక అసహ్యకరమైన సంఘటన చోటు చేసుకుంది. ప్రయాణిస్తున్న సమయంలో ఒక వ్యక్తి తోటి ప్రయాణికుడిపై మూత్రం పోశాడని సమాచారం. ఈ విషయంపై ఎయిర్ ఇండియా డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ తెలియజేసింది.
ఈ ఘటనపై స్పందించిన పౌర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎయిర్‌లైన్‌తో మాట్లాడి, వివరాలను ధృవీకరించిన తర్వాత అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఎయిర్ ఇండియా విమానం 2336లో జరిగిన ఈ సంఘటనపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఎయిర్‌లైన్ ప్రకారం, ఒక ప్రయాణికుడు అనుచితంగా ప్రవర్తించినట్లు క్యాబిన్ సిబ్బందికి సమాచారం అందింది. ప్రోటోకాల్ ప్రకారం, ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు నివేదించారు. బాధ్యత కలిగిన ప్రయాణికుడిని హెచ్చరించారని, బాధిత ప్రయాణికుడిని బ్యాంకాక్‌లోని అధికారులకు ఫిర్యాదు చేయమని సూచించినట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.అయితే, ఈ సమయంలో సిబ్బంది స్పందన ఆశించిన స్థాయిలో లేదని నివేదికలు సూచిస్తున్నాయి. అవసరమైతే ఈ కేసును పరిశీలించడానికి ఒక స్వతంత్ర కమిటీని ఏర్పాటు చేస్తామని ఎయిర్ ఇండియా పేర్కొంది. నిర్దేశించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ తాము అనుసరి ంచామని కూడా ఎయిర్ ఇండియా ధృవీకరించింది.

# వైసీపీకి బిగ్ షాక్.. తోపుదుర్తిపై కేసు నమోదు చేసిన పోలీసులు



**సత్యసాయి జిల్లా** :ఇటీవల సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం లోని పాపిరెడ్డి పల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని జగన్మోహన్ రెడ్డి పరామర్శించడానికి వచ్చిన క్రమంలో హెలిప్యాడ్ వద్ద చేసుకున్న తోపులాట, ఆపై జరిగిన రగడ తెలిసిందే. ఒక్కసారిగా వందలాది మంది కార్యకర్తలు హెలిప్యాడ్ వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించటం వెనుక తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కారణమయ్యారని పోలీసులు చెబుతున్నారు.తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసుఈ క్రమంలోనే ఆయన పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. జగన్ పర్యటన సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చోటు చేసుకున్న తోపులాట ఘటనలో గాయపడిన కానిస్టేబుల్ నరేంద్ర కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన రామగిరి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. హెలిప్యాడ్ వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లు సరిగ్గా లేవని పోలీసులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆయన పట్టించుకోలేదని పోలీసులు చెబుతున్నారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి వస్తున్న హెలిప్యాడ్ నిర్వహణ సరిగ్గా లేదని డిఎస్పి స్వయంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి చెప్పినప్పటికీ, ఆయననే వైసిపి కార్యకర్తలు అందరూ హెలిప్యాడ్ వద్దకు వెళ్లాలని చెప్పి పంపించారని, తోపులాట ఘటనకు ఆయన కారణమయ్యారని పోలీసులు అంటున్నారు. హెలిపాడ్ వద్ద డిఎస్పి తో ప్రకాష్ రెడ్డి ఈ క్రమంలోనే వాగ్వాదానికి దిగారని పోలీసులు పేర్కొన్నారు.వైసిపి కార్యకర్తలు బారికేడ్లను తోసుకొని లోపలికిప్రకాష్ రెడ్డి రెచ్చగొట్టడంతోనే వైయస్ జగన్ వచ్చినప్పుడు వైసిపి కార్యకర్తలు బారికేడ్లను తోసుకొని లోపలికి వెళ్ళినట్టు పోలీసులు చెబుతున్నారు. దీంతో వివిధ సెక్షన్ల కింద రామగిరి పోలీసులు వైసీపీ నేత మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి పైన కేసు నమోదు చేశారు.

# కాంగ్రెస్ కుల రాజకీయం ప్రమాదం!

కులరహిత సమాజాం కావాలని ఎలుగెత్తుతున్న వారికి..రాహుల్ లేదా కాంగ్రెస్ తీర్మానాలు చెంపపెట్టు లాంటివి. దేశంలో కులగణన అవసరమా లేదా అన్నది వీరు చెప్పాలి. ముఖ్యంగా లెఫ్ట్ పార్టీలు ఈ విషయంలో తమ అభిప్రాయం చెప్పాల్సిన అవసరం ఏర్పడింది. కులాలతో సమాజాన్ని చీల్చడం అవసరమా అన్నది తేల్చాలి. రాజకీయ పార్టీలు తమ ఓటు బ్యాంక్ కోసం చేసే దుర్మార్గపు ఎత్తులను అందురూ ఓ కన్నేసి నిలదీయాలి. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో మరోమారు కులగణనకు ప్రాముఖ్యతను ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం కులగణన చేసి అద్భుతం చేసిందని రాహుల్ అన్నారు. ఇలా దేశమంతా కుల గణన చేయాలని కాంగ్రెస్ కోరుకుంటోంది. తెలంగాణలో చేశారు. ఏం సాధించారన్నదానికి సమాధానం లేదు. వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని రాహుల్ కన్నీరు ఒలకబోసారు. ముందుగా కాంగ్రెస్ నుంచే సంస్కరణలు రావాలి. తమ కుటుంబం నుంచి ముగ్గురు ఎంపిలు ఉన్నారు. సోనియా, రాహుల్, ప్రియాంకల్లో ఒకరుమాత్రమే ఎంపిలుగా ఉండి, మిగతా రెండి ఆదివాసీ లేదా దళితులకు కేటాయించి ఆదర్శం చాటాలి. అప్పుడే వారి మాటలకు అర్థం ఉంటుంది. కేవలం డమ్మీగా మల్లికార్జున ఖర్గేను కూర్చోబెడితే సరిపోదు. కులగణన, కటుంబ పాలన పోతే తప్ప ఈ దేశం బాగుడపదు. ప్రధాని మోదీ మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విభజించాలని చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి కూడా స్థాయికి మించి విమర్శలు చేశారు. మతాల మధ్య బ్రిటిషర్లు చిచ్చు పెడితే దానిని కొనసాగించిందే కాంగ్రెస్ పార్టీ. ఈ విషయం చరిత్ర చూస్తే తెలుస్తుంది. మోదీ కులగణన వద్దనే అంటున్నారు. సమాజాన్ని చీల్చవద్దని అంటున్నారు. చీల్చాలని చూస్తున్న కాంగ్రెస్ మోడీని ఎలా విమర్శిస్తుందన్నది సిఎం రేవంత్ రెడ్డి చెప్పాలి. గాంధీ సిద్ధాంతాలకు వ్యతిరేకంగా పనిచేస్తూ గాడ్సే సిద్దాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని రేవంత్ చేసిన వ్యాఖ్యల్లో కూడా బలం లేదు. కేవలం రాహుల్ మెప్పుకోసం సిఎం రేవంత్ తంటాలు పడుతున్నారు. కులగణనపై తెలంగాణలో విమర్శలు వచ్చాయి. అసమగ్రంగా ఉందని అన్నారు. ముస్లింలను బిసిల్లో చేర్చడంపై బిజెపి విమర్శిస్తోంది. దీనికి సమాధానం లేదు. దేశ యువత ఏకం కావాల్సిన సమయం వచ్చిందంటున్న వారు...కులాలతో విభజించిన తరవాత ఇక ఎలా ఏకమవుతారో కాంగ్రెస్ పెద్దలు ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రజల్లో ఐక్యత లేకుండా కులాల కుంపట్లు రాజేయడం ద్వారా రాజకీయ చలి కాచుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది. ఈ ఉచ్చులో ప్రజలు పడకపోవడమే మంచిది. ఇప్పుడిప్పుడే విదేశాల్లో అవకాశాలతో అమెరికా,తదితరదేశాల్లో ఉద్యోగాలు పొందిన యువత, కులాల కుంపట్లకు దూరంగా ఉన్నారు. దేశాన్ని విభజించడమే మోదీ లక్ష్యం అంటున్న రేవంత్ రెడ్డి..దేశాన్ని ఎవరు ఎప్పుడు ఎలా విభజించారో..దాని పర్యవసానాలు ఎలా ఉన్నాయో గుర్తిస్తే మంచింది. తెలంగాణలో బీజేపీని, మోదీని అడుగు పెట్టనివ్వం అని అంటున్న రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలబొప్పి కట్టిన విషయం మరచి పోయినట్లు ఉన్నారు. రాజకీయాల్లో హుందాగా మాట్లాడడం అవసరం అని గుర్తిస్తే మంచిది. ఇకపోతే కాంగ్రెస్ సమావేశం ప్రధానంగా కులగణన చుట్టే తిరిగింది. కులగణన ద్వారా తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని, దేశమంతా కలుగణన జరగాలన్నదే కాంగ్రెస్ లక్ష్యమని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పి , ఆయన దేశంలో విభజనకు బీజం వేస్తున్నారు. ఆయా వర్గాలకు వారి హక్కులు లభించాలంటే ఎవరు ఎంతమంది ఉన్నారన్న లెక్క తేలాల్సి ఉందన్న భాష్యం చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో దళితులు, ఆదివాసీలు, ఇతర వెనకబడిన వర్గాలకు వారి వాటా దక్కడం లేదని వాపోయారు. ఆదానీ, అంబానీ కంపెనీల ఉద్యోగుల జాబితా తీయాలన్నారు. తరచూ అమెరికా వెళుతున్న రాహుల్ అక్కడకి వెళ్లి భారత్ నుంచి ఎంపిక చేసుకునే వారిని కులాల వారీగా ఎంచుకోవాలని చెబితే బాగుంటుంది. ఆయా కంపెనీలత సిఇవోలతో సమావేశాలు పెట్టి ఇలాంటి డిమాండ్ చేయాలి. అంతెందుకు వారసత్వ పార్టీకి నాయకుడుగా ఉన్న రాహుల్ తమ కుటుంబానికి ఉన్న మూడు ఎంపి సీట్లు త్యాగం చేసి పోరాడితే బాగుంటుంది. కానీ ఆ పని మాత్రం చేయరు.



ఇకపోతే రాజ్యాంగమే కాంగ్రెస్ ఆత్మ అని, దానిని పరిరక్షించు కునేందుకు మనమంతా కలసి పోరాడాలని పిలుపునిచ్చారు. నిజానికి రాజ్యాంగానికి వచ్చిన ప్రమాద మేమిటో చెప్పలేదు. బీజేపీ, ఆర్‌ఎస్‌ఎస్ మత స్వేచ్ఛ మీద దాడి చేస్తున్నాయని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలు నమ్మడానికి దేశ ప్రజలు సిద్ధంగా లేరు. దేశంలో కాంగ్రెస్ ఏలుబడిలో మెజార్టీ హిందువులు ఎలా ఊచకో తకు గురయ్యారో మననం చేసుకోవాలి. ఉమ్మడి ఎపిలో కాంగ్రెస్ పాలనలో మతకల్లోలాల్లో ఎంతమంది అమాయకులు బలయ్యారో గుర్తు చేసుకోవాలి. 370 ఉక్కు చట్రంలో కాశ్మీర్‌లో మెజార్టీ హిందువుల ఊచకోత ఎలా జరిగిందో చెప్పాలి. కాంగ్రెస్ ఐడియా లజీ రాజ్యాంగమని.. అందుకే బీజేపీ ధ్వంసం చేస్తోందని ఆరోపి ంచినంత మాత్రాన కాంగ్రెస్ అరాచకాలు దాచితే దాగే సత్యాలు కావు. ఆధునిక సమాజంలో ఎవరికి వారు తమ కులవృత్తులను వదిలేశారు. తమకోసం అవసరమైన వృత్తులను ఎంచుకున్నారు. అలా వారు ప్రపంచంతో కలసి నడుస్తున్నారు. కులాల కుంపట్లకు దూరంగా ఉండాలని దేశంకోరుకుంటుంటే రాహుల్ కులాల కుంపట్లు పెట్టి రాజకీయ లబ్ధికోసం పోరాడు తున్నారు. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుం ది. దాంతో ఏం చేస్తారు. ఎస్సీ,ఎస్టీ, బిసిల్లో కొందరు ఇప్పుడు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగారు. వారిని ఫలాన కులం అని చెప్పగలమా అన్నది ఆలోచన చేయాలి. దళితులను.

## ట్రంప్ సుంకాలకు అనుగుణంగా వ్యూహాలు

**● వ్యవసాయ ఉత్పత్తులకు ఎగుమతులు పెంచాలి**



**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** ట్రంప్ సుంకాలు విధిస్తున్న తరుణంలో మనం కూడా జాగ్రత్తగా ఉండాలి. మన ఎగుమతులకు డిమాండ్ పెంచుకోవాలి. ట్రంప్ సుంకాలకు అనుగుణంగా మన ఉత్పత్తులకు డిమాండ్ పెంచుకోవాలి. దేశీయంగా వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నందున వాటిని ఎగుమతి చేయడం ద్వారా రైతులకు లబ్ది చేకూర్చాలి. ఒక్క అమెరికానే కాకుండా మిగా ప్రపంచం వైపు దృష్టి సారించాలి. వ్యవసాయరంగంలో విప్లవాత్మకనిర్ణయాలు తీసుకోవాల్సిన సమయం వచ్చింది. పంటల ఎగుమతులు లక్ష్యంగా వ్యవసాయం మారాలి. సేంద్రియం వైపు సాగు మళ్లకుంటే ప్రజలు మరింతగా అనారోగ్యం పాలు కాగలరని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బహుళ జాతి కంపెనీలకూ ఎర్ర తివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు మారాల్సి ఉంది. స్వాతంత్ర్యం లభించి 78సంవత్సరాలు పూర్తయినా ఈ ఆధునిక ఆర్థిక వ్యవస్థలో రైతుల సమస్యలు మరింత జఠిలం అవుతున్నాయే తప్ప పరిష్కారం కావడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన వ్యవసాయిక విధానం లేకపోవడం రైతుల పాలిట శాపంగా మారిపోయింది. ఫ్రీ మార్కెట్ అనేది ఒక అభూత కల్పన మాత్రమే అయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ 8నుంచి 9శాతం వరకూ వృద్ధి జరుగుతున్నప్పటికీ, వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతన్నా రైతుల ఆర్థిక వ్యవస్థ మాత్రం బాగుపడడం లేదు. అవసరం లేకున్నా ఇబ్బడిముబ్బడిగా ఆహారధాన్యాలను దిగుమతి చేసుకోవడం కూడా రైతులకు శాపంగా మారింది. కల్తీలు కూడా రైతును కాటేస్తున్నాయి. పంటల విధానంలో శాస్త్రీయ దృక్పథం లోపించడం, సేంద్రియ ఎరువుల బదులు రసాయన ఎరువులు వాడడం వల్ల భూమి సారం తగ్గుతోంది. ఏ పంటపండించినా గిట్టుబాటు ధరలు లభించడం లేదు. మనరైతులనే ప్రోత్సహించి పంటల దిగుబడి పెంచుకోవాలి. పెరిగిన ఉత్పత్తులను ఎగుమతి చేసుకునేలా విధానాలు రూపొందించాలి. రైతులను కాపడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. కరువులు వచ్చినా, వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పూ కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారుతున్నారు. వ్యవసాయభూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చలేక, అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు వేయాలి. చిత్తశుద్ధితో పనిచేసే వ్యవస్థను రూపొందించాలి. రైతులను ఓటు బ్యాంకుగా చూడకుండా మనకు పట్టెడు అన్నం పెట్టే తల్లిగా చూసుకోవాలని సూచించారు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి.ఏటా ఒక విధానంగా గాకుండా, రుణమాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. సస్య విప్లవానికి నాంది పలకాలి. మన అసవరాలకు సరిపడా కందులు, మిరప, ఇతర పంటలను రైతులు చెమటోడ్చి పండించినా వాటిని కొనుగోలు చేయడం లేదు. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరించడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు. గిట్టుబాటు ధరలు లేక వచ్చిన ఆదాయం కూలీల ఖర్చుకు సరిపోతుంది. మార్కెట్‌లో రైతును దోచుకునే శక్తులు నిరాటంకంగా విజృంభిస్తూనే ఉన్నాయి. వ్యవసాయ ఉత్పత్తి వ్యయాలు అనేక రెట్లు పెరిగిపోవడంతో పాటు విత్తనాల దగ్గర నుంచి నకిలీలు రైతులను కుంగదీస్తున్నాయి.

## ఓదార్పులతో మళ్లీ జగన్ రాజకీయం

**● రాజకీయ పటాటోపం ప్రదర్శించేలా కార్యక్రమం**

**● పోలీసులను తిట్టి చిల్లర నేతగా విమర్శలపాలు**



**అమరావతి,ఏప్రిల్10:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి బాగా ఇష్టమైన ఓదార్పు ఇప్పుడు మళ్లీ మొదలు పెట్టారు. కేవలం ఓదార్పుకే పరిమితం కాకుండా ఓదార్పు రాజకీయాలు చేపట్టారు. ఇటీవల కాలంలో ఆయన తన పటాటోపం చూపేందుకు ఓదార్పులను ఎంచుకున్నారు. రాజకీయంగా బలప్రదర్శన చేస్తున్నారు. అంతేగాకుండా పోలీసులను బట్టలూడదీసి కొడతానని అంటున్నారు. ఐదేళ్ల పాటు సిఎంగా పనిచేసిన వ్యక్తి ఇలాంటి మాటలు మాట్లాడి పోలీస్ వ్యవస్థ ప్రతిష్టను దెబ్బతీసారు. గతంలో తన రాజకీయ ప్రస్థానంలో ఆయన ఓదార్పు యాత్రలతో ప్రజల వద్దకు వెళ్లేవారు. అధికారంలో ఉన్నప్పుడు ఎవరు ఆపదలో ఉన్నా వారికి ఓదార్పు దక్కడలేదు. అంగన్‌వాడీలు రెండునెలలుగా సమ్మెచేస్తున్నా కనీసం వారిని ఓదార్చలేదు. అలాగే అమరావతి రైతులను ఐదేళ్లుగా దూరం పెట్టారు. అమరావతి రైతుల నుంచే ఆయన ఓదార్పు మంత్రాన్ని పక్కన పెట్టారు. అప్పుడు ఎలాంటి విషయంలోనూ ఓదార్పును ప్రకటించడం లేదు. అలాగే ఎవరు ఎలాంటి ఆందోళనతో ఉన్నా అస్సలు పట్టించుకోలేదన్న విమర్శలు ఉన్నాయి. పాదయాత్రతో అమరావతి ఉద్యమాన్ని తారాస్థాయికి తీసుకుని వెళ్లినా చడీచప్పుడు లేకుండా పోయింది. అంగన్‌వాడీలు, మున్సిపల్ సిబ్బంది, టీచర్ల ఆందోళన వంటి విషయాల్లో కూడా జగన్ ఏనాడు కూడా ఓదార్పు చేపట్టలేదు. అప్పుడు ఆందోళనలపై ఎక్కడా స్పందించకుండా ఉన్నారు. ఆందోళన చేసిచేసిన అమరావతి రైతులకు కూడా నీరసం వచ్చేలా చేయడంలో జగగన్ విజయం సాధించారనే చెప్పాలి. మొత్తంగా ఐదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా చేసుకున్న ఘనత జగన్‌కే దక్కుతుంది. ఇకపోతే సమస్య ఏదైనా ప్రజలు ఆందోళన చేస్తున్నా వారిని పలకరించి ఓదార్చ లేదు. గతంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ప్రతిరోజూ తన క్యాంప్ కార్యాలయంలో ప్రజలను కలిసి విజ్ఞప్తులు స్వీకరించేవారు. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి ఇందుకు పూర్తి భిన్నంగా పాలనా వ్యవహార శైలి సాగింది. తనకు నచ్చిన లేదా అవసరమైన అతి కొద్దిమంది వ్యక్తులను మినహా ఎవరినీ ఆయన కలవరన్న విమర్శలు ఉన్నాయి. రాజధాని అమ రావతికి భూములు ఇ చ్చి న రైతులతోపాటు ఇతర వర్గాల ప్రజలు ఆందోళన బాట పట్టినా జగన్మోహన్ రెడ్డి చలించ లేదు. వారిని కలసి ఓదార్చ లేదు. రైతులకు అపా యింట్‌మెంట్ ఇవ్వ డానికి కూడా ఆయన ముందుకు రాలేదు. రైతులకు ఏమి కావాలో కనుక్కుని సమస్య పరిష్కరించండని కూడా చెప్పలేదు. వారిని పెయిడ్ ఆర్టిస్టులుగానే చూశారు. రాజధాని విషయమై ప్రజలలో గందరగోళం నెలకొన్నప్పటికీ ఈ విషయంలో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి తాను పట్టిన రాజధానికి మూడు పట్టణాలు అన్న తీరులో కాలం గడిపారు. అధికారంలో లేనప్పుడు రాషట్రమంతా ఓదార్పు చేశారు. ప్రజలు నమ్మి ఓటేశారు. మొత్తంగా సిఎం అయ్యాక జగన్ వైఖరి చాలా మందికి ఆశ్చర్యం కలిగించింది. అంగన్‌వాడీలను ఉద్యోగాల నుంచి తొలగించ మని ఆదేశాలు ఇచ్చారే తప్ప పిలిచి మాట్లాడాలని ఎక్కడా చెప్పలేదు. తమ ఆవేదనను ఎవరికి చెప్పుకోవాలో తెలియక అనేకవర్గావారు మదనపడ్డ రోజులు చూశాం. ఇదంతా గతం. ఇప్పుడు మళ్లీ ఓదార్పులు అసవరం. రాజకీయంగా నిలదొక్కుకోవాలంటే నిలవాలి. గెలవాలంటే ప్రజలను ఓదార్చాలి. అందుకే రాప్తాడు పర్యటనలో డ్రామాలకు తెరలేపారు. నానా హంగామా సృష్టించారు. ఓదార్పుగా కాకుండా తన రాజకీయ దర్పం ప్రదర్శించే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పోలీసులపై నోరు పారేసుకున్నారు. వారిని అనరాని భాషలో తిట్టారు.

## నకిలీ విత్తనాలతో జాగ్రత్త

**● గుర్తింపు దుకాణాల నుంచే కొనాలి**

**నిజామాబాద్,ఏప్రిల్10:** ఎవరు విత్తనాలు కొనుగోలు చేసనా, దుకాణాదారు నుంచి పక్కాగా రశీదు తీసుకోవాలని వ్యవసాయాధికారులు హెచ్చరించారు. విత్తనాల విషయంలో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని, లైసెన్స్ కలిగిన ఫర్టిలైజర్ దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయడంతోపాటు విధిగా బిల్లు తీసుకోవాలని వ్యవసాయాధికారులు సూచించారు. వ్యవసాయ వానాకాలం సీజన్‌లో రైతులకు అందజేసేందుకు విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. వరి, జీలుగు, పెసర, కందులు తదితర విత్తనాలను ఆయా మండలకేంద్రాల్లోని సహకార సంఘాలు ద్వారా రైతులకు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రైవేటుగా కొనుగోలు చేసేందుకు గానూ హైబ్రీడ్‌కు చెందిన పత్తి విత్తన ప్యాకెట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇదిలావుంటే జిల్లాలోధాన్యం కొనుగోలు కేంద్రాలను



ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రైతులు పండించిన ప్రతి ధాన్యంగింజ కొనడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రాల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్న మిల్లర్లు, ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో ధాన్యం కొనుగోలు వివరాలు పొందుపరిచేలా చర్యలు తీసుకున్నారు. ప్రతిరోజు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత నిలువ చేసింది, రైతులకు ఏ రోజు బిల్లులు చెల్లించనున్నారనే సమా చారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు.


న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# ఘనంగా మంత్రాలయంలో టీటీడీ పాలకమండల సభ్యులు వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలు



**మంత్రాలయం :** రాంపురం రెడ్డి సోదరుల ల్లో ఒక్కరైన పెద్దాయన టీటీడీ మాజీ పాలక మండలి సభ్యులు వై. సీతారామిరెడ్డి జన్మదిన వేడుకలను మంత్రాలయం మండల కేంద్రంలో వైస్సార్సీపీ మండల ఇన్‌చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి, వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య. ఆధ్వర్యంలో నిర్వహించారు. రాఘవేంద్ర సర్కిల్ లోని రాఘవేంద్ర స్వామి విగ్రహాలకు, దుర్గా మాత, గణపతి విగ్రహాలకు పూలమాలలు వేసి నమస్కరించారు. అనంతరం గోరుకల్లు కృష్ణ స్వామి నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అంతకుముందు మంత్రాలయం గ్రామంలో వెలసిన అన్ని దేవాల యాల్లో దేవత మూర్తులకు వైస్సార్సీపీ మండల ఉపాధ్యక్షులు, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య ఆధ్వర్యంలో నారికేళాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచ్‌లు హోటల్ పరమేష్, ఎంపిటిసి సభ్యులు వెంకటేష్ శెట్టి, మాజీ వ్యవసాయ సలహా మండలి సభ్యులు మల్లికార్జున, జనార్దన్ రెడ్డి, వీకేసీ రాఘవేంద్ర, వడ్డే నారాయణ, శివకుమార్, మాధవరం రాజశేఖరరెడ్డి అనుచరులు వీరన్న స్వామి, గోపీనర సింహులు,ఫరీద్, ఖాసీం, షేక్షావలి, నర్సన్న, ముత్తు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# చింతలపూడి ప్రభుత్వా డిగ్రీ కాలేజీలో భారీ జాబ్ మేళా



**చింతలపూడి:-** ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఒక అరుదైన ఉద్యోగ అవకాశాన్ని అందించేందుకు చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా ఉద్యోగ మేళా నిర్వహించబడుతోంది. ఈ నెల 16వ తేదీ (16.04.2025) బుధవారం రోజున ఈ కార్యక్రమం జరగనుంది.ఈ ఉద్యోగ మేళా గౌరవ శాసన సభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్, చింతలపూడి నియోజక వర్గం వారి ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, చింతలపూడి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏలూరు జిల్లా మరియు జిల్లా ఉపాధి కార్యాలయం, ఏలూరు సంయుక్తంగా నిర్వహించనున్నాయి.ఈ ఉద్యోగ మేళాలో 15కి పైగా జాతీయ మరియు బహుళ జాతీయ సంస్థలు పాల్గొననున్నాయి. ముఖ్య సంస్థల వివరాలు ఇవే:మోహన్ స్పింటెక్స్ వీల్స్ ఇండియా లిమిటెడ్ ఎన్.ఎస్. ఇన్‌స్ట్రుమెంట్ ఇండియా లిమిటెడ్ డైకిన్ ఎయిర్ కండిషనింగ్ సొల్యూషన్స్ నవతా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ టెక్నో టాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ గ్రీన్‌టెక్ ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వరాహ క్లైమేట్ అగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఇన్నోవ్‌సోర్స్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఫోర్ట్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ మరియు ఇతర సంస్థలు కూడా పాల్గొనబోతున్నాయి.ఈ మేళాలో 10వతరగతి నుండి పీజీ వరకు విద్యార్హతలు కలిగిన అభ్యర్థులు (10వ తరగతి, ఇంటర్మీడి యట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, బీఏ, బీకాం, బీఎస్సీ, బీ ఫార్మసీ, ఎంఎస్సీ, ఎంకాం, ఎంబీఏ, ఎంఏ) పాల్గొనవచ్చు.తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవాలనుకునే ప్రతి నిరుద్యోగ యువతీ, యువకుడు ఈ అవకాశం వినియోగించుకోవాలని గౌరవ శాసన సభ్యులు శ్రీ సొంగ రోషన్ కుమార్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసరావు సంయుక్తంగా ఈ ప్రకటన జారీచేశారు.

# గర్భిణీ స్త్రీలకు భోజన కార్యక్రమం




**ప్యాపిలి:** మండల పరిధిలోని జలదుర్గం ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు గర్భిణీ స్త్రీలకు ఉచితంగా భోజనం అందించడం జరిగినది. సొసైటీ ఫర్ వర్కింగ్ ఎడ్యుకేషనల్ ట్రైనింగ్ హ్యూమన్ ఆక్టివిటీస్ వారి స్వచ్ఛంద సంస్థ ప్రారంభించి 8 సంవత్సరాలు అయినా సందర్భంగా సొసైటీ ఫౌండర్ కొండ లోకేష్ రావు పౌష్టిక ఆహార భోజనాన్ని గర్భిణీ స్త్రీలకు అందించారు. ఈ కార్యక్రమంలో జలదుర్గం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిశ్వర్ సుల్తాన మరియు సొసైటీ ఫౌండర్ కొండా లోకేష్ రావు , ట్రెజరర్ ప్రతాప్ కుమార్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారుగా 80 మంది గర్భిణీ స్త్రీలకు భోజనాన్ని అందించడం జరిగినది. ప్రతినెల జలదుర్గం ప్రైమరీ హెల్త్ సెంటర్ నందు దాతలు ఎవరైనా సరే ముందుకు వచ్చి గర్భిణీ స్త్రీలకు భోజనం అందించాలని సొసైటీ ఫౌండర్ కొండా లోకేష్ రావు దాతలను కోరారు. ఈ కార్యక్రమంలో జలదుర్గం ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్నటువంటి సూపర్వైజర్లు, ఆశ వర్కర్లు. సొసైటీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ప్రతి రోజూ వెండి పాత్రల్లో ఆహారం తింటే ఏమౌతుందో తెలుసా..?

పురాతన కాలంలోనే కాదు.. ఆధునిక వైద్య శాస్త్రం కూడా వెండి పాత్రల్లో ఆహారం తినడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని చెబుతోంది. వెండి పాత్రలు శరీర శుద్ధి, జీర్ణక్రియ మెరుగుదల, రోగ నిరోధక శక్తి పెంపు వంటి ప్రయోజనాలను అందిస్తాయి.మన భారతీయ సంప్రదాయాల్లో పాతకాలం నుంచే వెండి పాత్రలకు ప్రత్యేక స్థానం ఉంది. అప్పట్లో వృద్ధులు, రాజులు, పూజారులు, వాస్తవానికి చాలా మంది నిత్యం వెండి గిన్నెల్లో ఆహారం తీసుకునే వారు. ఇప్పుడు సైన్స్ కూడా వెండి ఉపయోగాన్ని సమర్థిస్తుంది. ఈ వెండి పాత్రలు ఆరోగ్య పరంగా ఎన్నో విలువైన ప్రయోజనాలను అందిస్తాయి.వెండి పాత్రల్లో తినడం అనేది ఆధ్యాత్మికం, సంప్రదాయం అనే భావనలకే కాదు, ఆరోగ్యానికి కూడా అనుకూలంగా ఉంటుందని పెద్దలూ చెబుతారు. ఈ పద్ధతిని మన పూర్వీకులు అనుసరించినదానికి ప్రధాన కారణం.. వెండిలో ఉండే సహజ శుద్ధి గుణాలు.వెండిలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు సహజంగా ఉంటాయి. వెండి పాత్రల్లో నీళ్లు నిల్వ చేస్తే నీటిలో ఉండే హానికరమైన సూక్ష్మజీవులు చనిపోతాయి. దీనివల్ల నీరు శుభ్రంగా మారుతుంది.. తద్వారా శరీరానికి శుభ్రత కలుగుతుంది. వేసవిలో ఈ నీరు తాగితే శరీరంలో వేడి తగ్గుతుంది.వెండి గ్లాసుల్లో నీళ్లు సహజంగా చల్లగా ఉండటంతో వేసవిలో వేడి తీవ్రంగా ఉన్నప్పుడు ఈ నీరు తాగడం ద్వారా తక్షణ ఊరట లభిస్తుంది. ఇది శరీర ఉష్ణోగ్రతను తగ్గించి మానసికంగా తేలికగా అనిపించేలా చేస్తుంది.ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో వెండి గ్లాసులో నీళ్లు తాగడం వల్ల జీర్ణతంత్రానికి ఎంతో మేలు జరుగుతుంది. అజీర్తి, మలబద్ధకం, పేగు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఇది శరీరంలోని విషపదార్థాల్ని బయటకు పంపించే ప్రక్రియకు సహాయపడుతుంది.వెండి పాత్రల్లో తినే ఆహారం ద్వారా రోగనిరోధక శక్తి బలపడుతుంది. చిన్న వయస్సు నుంచే అటువంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకుంటే వైరల్ జ్వరాలు, దగ్గు, జలుబు వంటి సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చు. వెండి పాత్రలు వాడటం వల్ల శరీరానికి అవసరమైన ఖనిజాలు సులభంగా శోషించబడి శక్తి, బలాన్ని అందిస్తాయి.ఆర్థరైటిస్ వంటి జాయింట్ సమస్యలతో బాధపడేవారు వెండి పాత్రల వాడకం ద్వారా ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వెండి శరీరంలో వేడిని తగ్గించి వ్యాధినిరోధకతను పెంచుతుంది.ఈ తరంలో కూడా కొంతమంది సెలబ్రిటీలు వెండి పాత్రలను ఉపయోగిస్తున్నారు. ఆరోగ్యాన్ని ప్రధానంగా పరిగణించే వారు వెండి పాత్రల్లో నీళ్లు తాగడం, ఆహారం తినడం వంటి అలవాట్లను నిత్యం పాటిస్తున్నారు.

# అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పాలన...

**భీమవరంలో రూ 6 కోట్ల 30 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ, పిఎసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే అంజిబాబు....**





**,భీమవరం :** రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం మున్సిపాలిటీలోని 4,5,33 వార్డుల పరిధిలో రూ 6 కోట్ల 30 లక్షల నిధులతో కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి బుధవారం కేంద్రమంత్రి శ్రీనివాస్ వర్మ, పిఎసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి శంకుస్థాపన చేశారు. కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ గత కొంతకాలంగా అభివృద్ధిలో భీమవరం త్రీ టౌన్ చాలా వెనకబడిందని, నిర్లక్ష్యానికి గురయ్యిందన్నారు. భీమవరం త్రీ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టమని, రూ 3 కోట్ల 20 లక్షలతో బస్ డిపో నుండి కుమ్ముదవల్లి రోడ్డు వరకు సిసి రోడ్ నిర్మాణం చేయటంతోపాటు సెంటర్ లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. ఎటువంటి నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, భీమవరం ప్రజల తాగునీటి సమస్య త్వరలోనే పూర్తి పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే అంజిబాబుతో కలిసి సమన్వయంతో అన్ని విధాల భీమవరం లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఎమ్మెల్యే రామాంజ నేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని, ఎన్డీఏ కూటమి నాయకులందరూ సమన్వయంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. భీమవరం నియోజక వర్గాన్ని మోడరన్ నియోజక వర్గంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడానికి వాటర్ ప్లాంట్ ఏర్పాటు అభినందనీయం...

**భీమవరంలోని కొత్త బస్టాండ్ లోను, కలక్టరేట్ లో యూవీ వాటర్ ప్లాంట్ లను ప్రారంభిం చిన ప్రారంభించిన కేంద్రమంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే....**





**భీమవరం :** ప్రయాణికుల దాహార్తి తీర్చ డానికి రక్షిత తాగునీటి కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం ఉద్దరాజు ఆనందరాజు ఫౌండేషన్ సహకారంతో సుమారు రూ 8 లక్షలతో కొత్త బస్టాండ్ లోనూ, కలక్టరేట్ లోనూ రెండు యూవీ వాటర్ ప్లాంట్ లను కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసవర్మ, జిల్లా కలెక్టర్ నాగరాణి, 20 సూత్రాల చైర్మన్ దినకర్, ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించారు. వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని కేంద్రమంత్రి వర్మ, ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. బస్టాండ్ లో ప్రయాణికులకు, కలెక్టరేట్ కు వచ్చే ప్రజలకు దాహార్తి సమస్య లేకుండా ఈ వాటర్ ప్లాంట్లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్ ఎంవిఆర్ వరప్రసాద్, డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ సురేష్, ఉద్దరాజు కాశీ విశ్వనాధరాజు, కంతేటి వెంకటరాజు,వబిలిశెట్టి రామకృష్ణ,పొత్తూరి బాపిరాజు, చెరుకు వాడ రంగసాయి, కారుమూరి సత్యనారాయణ మూర్తి, కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ఆర్టీసీ ఉద్యోగులు, యూనియన్ నాయకులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు

# దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ చొరవతో తీరనున్న ప్రజల త్రాగునీటి కష్టాలు



**.దెందులూరు:-** ఆర్ఎంసి నుంచి గోదావరి జలాల తరలింపుపై డీపీర్ సిద్ధం అధికారులతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గ పరిధిలోని దెందులూరు, పెదవేగి, పెదపాడు, ఏలూరు రూరల్ మండలాల పరిధిలోని పలు గ్రామాల ప్రజల త్రాగునీటి కష్టాలను తీర్చడానికి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో ప్రజల త్రాగునీటి కష్టాలు తీరబోతున్నాయి.కృష్ణ కెనాల్ కి టెయిల్ ఎండ్ లో ఉన్న దెందులూరు నియోజకవర్గ పరిధిలోని అనేక గ్రామాల ప్రజలు ఎంతో అపరిశుభ్రంగా ఉన్న కృష్ణా కెనాల్ నీటినే త్రాగునీరుగా తాగవలసిన దుస్థితి ఉండడంతో నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు సురక్షితమైన గోదావరి త్రాగునీటి జలాలను అందిస్తామని ఎన్నికల ప్రచారవేళ దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు నియోజకవర్గ ప్రజలకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశంలో సైతం దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గం లోని 4 మండలాల ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి కష్టాలను సత్వరమే పరిష్కరించేలాగా, వారికి కొవ్వాక వద్ద నుంచి పోలవరం రైట్ మెన్ కెనాల్ ద్వారా గోదావరి జలాలను తరలించి సురక్షితమైన త్రాగునీరు అందించేలాగా అధికారులు చర్యలు చేపట్టాలని సమావేశంలో తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా గోదావరి జలాల తరలింపు పై ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని ఏలూరు జిల్లా కలెక్టర్ వేట్రీ సెల్వి సమావేశంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి తెలియ జేశారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం పెదవేగి మండలం కొవ్వాక వద్ద పోలవరం కుడి కాలువ నుంచి గోదావరి జలాలను కొవ్వాక చెరువులో స్టోరేజ్ చేసి, రాపిడ్ సాండ్ ఫిల్టర్ విధానం ద్వారా వాటికి శుభ్రపరిచి తద్వారా ఆ నీటిని ఓహెచ్చిఆర్ విధానం ద్వారా దెందులూరు నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలలో గల గ్రామాల ప్రజలకు అందిస్తూ వారి త్రాగునీటి కష్టాలను తీర్చడానికి రూపొందించబడిన డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డిపిఆర్) ను దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు గ్రామీణ నీటి సరఫరా అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. గోదావరి జిల్లాల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించడంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పలు సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షక ఇంజనీర్ త్రినాథ్ బాబు, డి ఈ.రామారావు, ఏఈ వర్మ, శ్రీకాంత్, శ్రీనివాస్, సహా పలువురు కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు

# పేదోళ్ళ సొంతింటి కల కూటమి ప్రభుత్వం..తీర్చేది ఎప్పుడు? సీపీఐ

**అర్హులైన వారందరికీ ఇల్లు ,ఇంటి స్థలాలు, బంజరు భూమి వెంటనే ఇవ్వాలి. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్డమాను వీరశేఖర్ డిమాండ్**




**,బద్వేల్/నెల్లూరు బ్యూరో :** పోరుమామిళ్ల మండలంలోని స్థానిక అంబేద్కర్ సర్కిల్ వద్ద పేదవాడికి సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం, సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వీరశేఖర్, మాట్లాడు తూ పేదవాడి ఇళ్ల గురించి గొప్పగా చెప్పే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కాలయా పన చేయకుండా వెంటనే పరిష్కరించాలని వారన్నారు. అలాగే అర్హులైన వారందరికీ రెండు సెంట్ల ఇళ్ళ స్థలాలు, ఏర్పరచాలి, ఇల్లు ఇవ్వాలని, భూ అక్రమ దారుల నుండి భూమి స్వాధీనం చేసుకొని బంజర భూమి కేటాయించాలని,, , ఇళ్ళు లేని పేదల కు అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇండ్ల స్థలం మంజూరు చేసి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని,, సచివాలయాల్లో ఇచ్చిన 350 అప్లికేషన్ను ఎంక్వయిరీ చేసి అర్హుల జాబితా తేల్చి ,కుటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని నిరూపించుకోవాలని వారు కోరారు.అదేవిధంగా తిరుపతి రెడ్డి కాలనీ వాసులకు జీవో నెంబర్ 30 ప్రకారం క్రమబద్ధకరించి వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని, మౌలిక సదుపా యాలు కల్పించాలనివారు అన్నారు.నేటి పాలక ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం కాలయాపన చేయకుండా గ్రామీణ ప్రాంతా లలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి రెండు ఎకరాల బంజర భూమి ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ అలుపెరగని పోరాటం చేస్తున్నదని చేస్తూ ఉంటుందని పేదవాడి కళ నెరవేరేంతవరకు పోరాటం ఆపదని వారి హెచ్చరించారు. అలాగే ఇంటి పట్టాల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షలు, ఆర్డీవో ఆఫీస్ వద్ద ధర్నా, నియోజకవర్గాల వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జరుగు తున్న కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్దిష్ట సమయాన్ని కేటాయించుకుని ప్రజలకు, పట్టాలు పంపిణీ చేయాలని వారి కోరారు లేనిపక్షంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట దీక్షలు చేపడతామని వారన్నారు.ఈ కార్యక్రమంలో ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవి కుమార్,కార్యవర్గ సభ్యులు పివిరమణ,కేశవ,సలమాల చెన్నయ్య ,సునీల్,ప్రసాద్, మండల నాయకులు రవీంద్ర, శ్రీనివాసులు షాహిదా,విశ్వాసమ్మ,జ్యోతి,బాలమ్మ, రామసుబ్బయ్య, చంద్ర, అధిక సంఖ్యలో మహిళలు లబ్ధిదారులు పాల్గొన్నారు

# గుండెపోటు వచ్చే వారం రోజుల ముందు కనిపించే లక్షణాలు ఇవే.. వెంటనే అప్రమత్తం అవ్వండి



ఈ మధ్యకాలంలో గుండెపోటుతో మరణించారన్న వార్తలు తరచూ వింటున్నాం. కానీ గుండెపోటు అనేది అకస్మాత్తుగా రాదని, ముందస్తు హెచ్చరికలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. గుండెపోటు వచ్చే వారం రోజుల ముందే ఈ లక్షణఆలు కనిపించడం మొదలవుతాయి. ఈ హెచ్చరికలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం. కొందరు నిపుణులు గుండెపోటు లక్షణాలు 1-2 నెలల ముందే కనిపిస్తాయని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.ఛాతీలో అసౌకర్యం లేదా నొప్పి: ఛాతీ మధ్యలో ఒత్తిడి, బిగుతు లేదా నొప్పి ఉండవచ్చు, ఇది కొన్ని నిమిషాలు లేదా ఎక్కువసేపు ఉండవచ్చు. సాధారణంగా ఎడమ చేతిలో నొప్పి మొదలై.. రెండు చేతులకూ పాకవచ్చు.శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: ఊపిరి తీసుకోవడంలో ఆటంకం కలగడం లేదా శ్వాస ఆడకపోవడం, అన్నటికంటే ముఖ్యంగా ఛాతీ నొప్పితో కలిసి వస్తే. వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మంచిది.అలసట లేదా బలహీనత: అసాధారణమైన అలసట, శరీరం బలహీనంగా అనిపించడం, ముఖ్యంగా స్త్రీలలో ఈ లక్షణం స్పష్టంగా కనిపిస్తుంది. నేషనల్ హార్ట్, బ్లడ్ అండ్ లంగ్ ఇన్స్టిట్యూట్ ప్రకారం పురుషుల కంటే మహిళల్లో ఈ లక్షణం ఎక్కువగా కనిపిస్తుంది.చేయి, భుజం లేదా దవడలో నొప్పి: ఛాతీ నుండి ఎడమ చేయి, భుజం లేదా దవడ వైపు వ్యాపించే నొప్పి లేదా అసౌకర్యం. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలవాలి.వికారం లేదా చెమటలు: కడుపులో అసౌకర్యం, వాంతులు వచ్చేలా ఉండటం లేదా చల్లని చెమటలు పట్టడం వంటివి కూడా గుండె పోటుకు సంకేతాలు అని చెప్పవచ్చు.తల తిరగడం లేదా మూర్ఛ: రక్తప్రవాహం తగ్గడం వల్ల తల తిరగడం లేదా స్పృహ కోల్పోయే భావన కలగడం కూడా హార్ట్ అటాక్ కు సంకేతాలు. ఇలాంటి సమయం లో వెంటనే వైద్యుడిని కలవడం మంచిది.

# రీ సర్వే సమాచారాన్ని సిద్ధం చేయండి

### జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: రాష్ట్రంలోనే మొట్ట మొదటిసారిగా తాడేపల్లిగూడెంలో చేపట్టిన రీ సర్వే పైలెట్ ప్రాజెక్ట్ సమాచారాన్ని సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్, రెవిన్యూ, సర్వే అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఐ ఎస్ ఎఫ్ అధికారి డిజిటల్ ఇండియా ల్యాండ్ రికార్డ్స్ సంయుక్త కార్యదర్శి కునాల్ సత్యార్థి శుక్రవారం రీ సర్వే పనులను పరిశీలించేందుకు రానున్నారని అని చెప్పారు. సంయుక్త కార్యదర్శి సత్యార్థి పరిశీలించే ప్రాంతం సంబంధించిన రిసర్వే చేసిన రికార్డులను సిద్ధంగా ఉం చాలన్నారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్న యజమానులతో డిజిటలైజేషన్ ఫలితాలు త్వరితగతిన అప్డేట్ చేయాలని అన్నారు. రీ సర్వే జరిగిన ప్రాంతాల్లో గతంలో ఉన్న సమస్యలు రికార్డులలో ఆధునికరించడం వలన ఎన్ని సమస్యలు పరిష్కరించామనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వ అధికారి రైతులను అడిగి తెలుసుకుంటారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ అధికారి పర్యటించే ప్రాంతాల వివరాలను సంబంధిత ప్రాంతంలోని ప్రజలకు, రైతులకు ముందుగా సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. సర్వేకి సంబంధించిన సరైన వివరాలను తెలియజేసే విధంగా రికార్డులు కచ్చితంగా ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. తొలుత జిల్లా జాయింట్ కలెక్టర్ తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలో విలీనం అయ్యే పెంటపాడు మండలంలోని దరిశిపర్రు గ్రామంలోని అగ్రికల్చర్ ల్యాండ్ రీ సర్వే పనులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. సర్వే కి సంబంధించిన రికార్డులు కచ్చితంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం ఆర్డిఓ కతీబ్ కౌసర్ భానో, జిల్లా సర్వే అధికారి కె.జాషువా, మున్సిపల్ కమిషనర్ ఎం ఏసుబాబు, తహసిల్దార్లు ఎం.సునీల్ కుమార్, ఎం.సితారత్నం, మున్సిపల్, రెవిన్యూ, సర్వే అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# అవినీతిని సహించేది లేదు

### ఎమ్మెల్యే బొలిశెట్టి హెచ్చరిక



పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: ప్రైవేట్ ఆస్పత్రులకు దీటుగా తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించాలని, రోగుల పట్ల వైద్యులు సిబ్బంది మర్యాదగా నడుచుకోవాలని స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ సూచించారు. అవినీతిని ఎట్టి పరిస్థితిలో కూడా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ థియేటర్లలో నూతనంగా ఏర్పాటు చేసిన సామాగ్రిని సామాగ్రిని పరిశీలించారు. డిజిటల్ ఎక్సరే యూనిట్లో కొత్తగా ఏర్పాటు చేసిన రెండు సిజి క్యాట్రజ్లను ప్రారంభించారు. పోస్టుమార్టం షెడ్ లో సదుపాయాలను, డయాసిస్ సెంటర్ ఏర్పాటుకు కావలసిన స్థలాన్ని పరిశీలించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏవిఆర్ఎస్ తాతారావు ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన సౌకర్యాలను ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ ఏరియా ఆసుపత్రి జిల్లాలోని ప్రథమ స్థానంలో ఉండేలాగా కృషి చేయాలని దాతల సహకారంతో మరిన్ని సౌకర్యాలు అందజేస్తామన్నారు. రోగులకు ఇస్తున్న మందులు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో వారి నుంచి సమాచారాన్ని సేకరించాలని వైద్యులకు సూచించారు. కొన్ని వేల కోట్ల రూపాయలతో ఉచితంగా మందులు అందిస్తుందని ఆ మందుల నాణ్యత ప్రమాణాలపై పరిశీల చేయాలన్నారు. అవసరమైతే బయటి నుంచి నాణ్యమైన మందులు తెప్పించి రోగులకు అందజేయాలని చెప్పారు. ఆసుపత్రికి అవసరమైన సాంకేతిక ఏర్పాటు చేస్తామన్నారు. నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, కేంద్ర సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్నారని చెప్పారు. ప్రసూతి వార్డులో మరో రెండు ఏసీలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు వర్తన పల్లి కాశి, అడబాల నారాయణమూర్తి, పైబోయిన వెంకట్రామయ్య, ఎన్ వి సత్యనారాయణ, పుల్లా బాబి పాల్గొన్నారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, ఐదు సంవత్సరాలుగా పీఎఫ్ కట్టడం లేదని కాంట్రాక్టు ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ కాంట్రాక్టర్ మాట్లాడాలని సూపర్డెంట్ ను ఆదేశించారు.

# రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు

### మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి
### హామిలు అమలు చేయమంటే రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారు
### జిల్లా వైఎస్సార్సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం



నెల్లూరు బ్యూరో :కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతిపక్ష పార్టీల నాయకులు, ప్రజలు ఇచ్చిన హామిలు అమలు చేయమని బహిరంగంగా ప్రశ్నిస్తే వారిపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజకీయ కక్ష సాధింపులు చేస్తున్నారని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు.వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో గురువారం జిల్లాలోని పలు నియోజకవర్గాల కన్వీనర్లు, ఆత్మకూరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, కన్వీనర్లతో కలసి మీడియా సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గత 10, 15 రోజుల నుంచి నెల్లూరుజిల్లాలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డిని కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలకు పాల్పడుతుందన్నారు.ప్రభుత్వం ప్రజలకు అమలు చేయాల్సిన సంక్షేమ కార్యక్రమాలు, ఇచ్చిన హామిలపై ఆయన ప్రశ్నిస్తుండడంతో ఇలా ఆయనపై రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేశారన్నారు.నిన్నటి ఈనాడు దినపత్రికలో తొలి పేజిలోనే కాకాణి గోవర్ధన్ రెడ్డి గురించి పెద్ద ఆర్టికల్ ప్రచురించారని, ఆయన దోషి అంటూ రాశారని అన్నారు. గౌరవ కోర్టు తీర్పు ఏం ఇచ్చిదంటే దర్యాప్తు కొనసాగుతుంది, పూర్తి ఆధారాలు లేవు అంటూ తెలియచేసిందన్నారు. ఈనాడు వద్దనున్న ఆధారాలు కోర్టుకు ఎందుకు ఇవ్వలేదని, ఇది కుట్రగా భావిస్తున్నామన్నారు.తొలుత ఒక ఆరోపణ చేయడం, దానిని మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లడం, కేసులు నమోదు చేయించడం వంటి పనులు చేస్తున్నారని అన్నారు. పోసాని మీద కూడా ఇలాగే చేశారని, వారిని అనేక రకాలుగా ఇబ్బందులు పెట్టారన్నారు. టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన హామిలు అమలు చేయలేక ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నాయకులపై కేసులు పెట్టి దానిని సెన్షేనల్ చేసి ప్రజలకు పక్కదారి పట్టించడమే పనిగా పెట్టుకున్నారన్నారు ప్రస్తుతం అమలవుతున్న రెడ్ బుక్ రాజ్యాంగంలో ఇదొక భాగమని భావిస్తున్నామని, సాక్షాత్తు ముఖ్యమంత్రే ఒక సభలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలకు ఎలాంటి పనులు చేయవద్దని చెప్పారని, వైఎస్సార్సీపీకి 40 శాతం ప్రజలు ఓట్లు వేశారని, వారందరికి ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ఎలాంటి లబ్ది పొందకూడదా అని ప్రశ్నించారు.జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ప్రతి రోజు ప్రశ్నిస్తున్నారు కాబట్టి, ప్రభుత్వ లోపాలను బయటపెడుతున్నారు కాబట్టి ఆయనను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ నష్టాలు తగ్గించాలని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రవేశపెట్టారని,నెల్లూరుజిల్లాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెటితే 10 నెలల వ్యవధిలో జరిగిన దోపిడి మీకే తెలుస్తుందన్నారు. ఇసుక, మైనింగ్, మట్టి ఇలా అన్ని చోట్ల జరుగుతున్న అవినీతి బయటపడుతుందన్నారు.40 సంవత్సరాల టీడీపీ పార్టీ చరిత్రలో 20సంవత్సరాలు వారు అధికారంలో ఉంటే మిగిలిన 20 సంవత్సరాల్లో కాంగ్రెస్, వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చాయని, అధికారం ఎప్పుడు శాశ్వతంగా ఉండదని గుర్తుంచుకోవాలని అన్నారు. 10 నెలల కూటమి ప్రభుత్వ పాలన చూస్తే వైఎస్సార్సీపీ పార్టీ ఉండకూడదనే విధంగా సాగుతుందని, సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అరెస్టులు చేయండి అనే విధంగా చేస్తున్నారని, 40 శాతం ప్రజలు వైఎస్సార్సీపీ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారని, అది 50 శాతానికి కూడా చేరుతుందన్నారు.30 సంవత్సరాల క్రితం నందమూరి తారక రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తన తండ్రి మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి ఉదయగిరి శాసనసభ్యునిగా ఉన్నారని, ఉదయగిరికి సీయంగా ఆయన వచ్చిన సందర్భంగా అభివృద్ధి గురించి ఆయనను అడిగిన వెంటనే స్పందించి స్టేజ్ మీదనే అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని, అలాంటి పాలన మంత్రి లోకేష్ నేర్చుకోవాలని, ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేసేలా పాలన సాగించాలని అన్నారు.

# బండారు హయాంలో రైతులకి సాయం

### ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యానందరావు



ఆత్రేయపురం:రైతుల వద్దకే ప్రభుత్వాన్ని తీసుకొస్తున్నామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం లొల్ల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఆధ్వర్యంలో గ్రామాల్లోని రైతు సేవ కేంద్రాల ద్వారా రబీ సీజన్ ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు.గత ప్రభుత్వంలో ధాన్యం అమ్ముకోవడానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని ధాన్యం ఎక్కడో సుదూర ప్రాంతాల మిల్లుకు తీసుకెల్లేవారని గుర్తు చేసారు. సరైన పద్ధతి లేక ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు.నానా కష్టాలు పడి ధాన్యం అమ్మితే ఆ సొమ్ము ఎప్పుడు వస్తాదో కూడా అర్థం కాని పరిస్థితి ఉందన్నారు.కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామాల్లోనే రైతుల ధాన్యం రైతుల సమక్షంలోనే కొనుగోలు చేయడం జరుగు తుందన్నారు.ధాన్యం సొమ్మును రైతుల ఖాతాల్లో వేయడానికి 48 గంటలు సమయం ఇచ్చినా కేవలం రెండు గంటల వ్యవధిలో సొమ్ములు జమ చేయడం జరిగిందని చెప్పారు.ఈ రబీ సీజన్లో సాధారణ రకం ధాన్యం క్వింటాకు 2300 రూపాయలు,75 కేజీలకు 1725 రూపాయల చొప్పున కనీస మద్దతు ధర ఇస్తున్నామన్నారు.అలాగే ఎ రకం గ్రేడ్ ధాన్యం క్వింటాకు 2320 రూపాయలు,75 కేజీలకు 1740 రూపాయలు కనీస మద్దతు ధర ఉందన్నారు.అంతే కాకుండా గోనె సంచుల,హమాలీ రవాణా చార్జీలను రైతుల ఖాతాల్లోకి చెల్లించే వెసులుబాటును కూటమి సర్కార్ కల్పించిందని తెలిపారు.రైతే రాజు అన్న మాటను నిజం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే సత్యానందరావు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ),కరుటూరి నరసింహారావు, కాయల జగన్నాధం,దాట్ల సూర్యనారాయణ,కల్లూరి సత్తిపాండు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యాగణపతి ఆలయంలో కూటమి నాయకులు పూజలు....

### మార్క్ శంకర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరు కుంటూ అభిషేకాలు, గరిక పూజ....



,భీమవరం : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కుమారుడు మార్క్ శంకర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ భీమవరం విద్య గణపతి ఆలయంలో గురువారం కూటమి నాయకులు పూజలను నిర్వహించారు. సింగపూర్ పాఠశాలలో ఫైర్ ఆక్సిడెంట్ జరిగి గాయాలతో ఉన్న మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని ఆలయంలో చిన్నారి పేరున పూజలు చేశారు. విద్యా గణపతి స్వామి వారికి అభిషేకాలు, సహస్ర గరిక పూజ కార్యక్రమాలను ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షులు కోటికలపూడి చినబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ కనకరాజు సూరి, జనసేన పట్టణ చెనమల్ల చంద్రశేఖర్ ఆదేశ మేరకు పూజా కార్యక్రమాలు నిర్వహించామని కూటమి నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో భీమవరం జనసేన నాయకులు వేలూరి బుజ్జి, తెలుగుదేశం జిల్లా సాధికారిక అధ్యక్షులు చెరుకుపల్లి సంతోష్, బ్రహ్మజ్యోసుల సత్యప్రసాద్. చందూరి కామేష్, బ్రహ్మజ్యోసుల సుబ్రహ్మణ్యం, పచ్చళ్ళ శ్రీనివాస్.

# కూటమి ప్రభుత్వంలో రహదారి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే బండారు



ఆత్రేయపురం :డా. బి. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో అమలాపురం – బొబ్బర్లంక ప్రధాన రహదారి నుండి రజకుల పేటకు వయా ఏటిగట్టు మీదుగా ఎంపీ లాడ్స్ (రాజ్యసభ) నిధుల నుంచి 50 లక్షల రూపాయల అంచనాలతో వేయనున్న నూతన తారు రోడ్డుకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.అలాగే గోదావరి గట్టు నుంచి ఎస్సీ కాలనీ మీదుగా వద్దిపర్రు పంచాయితీ కార్యాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని అభివృద్ధి పరుచుటకు ఎంపీ లాడ్స్ (రాజ్యసభ) నుండి 50 లక్షల రూపాయలతో నిర్మాణ పనులకు ఎమ్మెల్యే సత్యానందరావు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ), కరుటూరి నరసింహారావు,కాయల జగన్నాధం,పి ఎస్ రాజు,జుజ్జవరపు శ్యామల హరిబాబు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపి చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభం




విశాఖ బ్యూరో:: మండె ఎండలలో పాదచారులు వాహనచోదకు లకు ఎండదెబ్బ కు గురికాకుండా వారి దాహార్తిని తీర్చేందుకు శ్రీదేవి చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ చేతుల మీదుగా గురుద్వారా జంక్షన్ బస్టాప్ వద్ద చలివేంద్రాన్ని గురువారం ఉదయంప్రారంబించారు,ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎండలో తిరుగుతున్నపుడు సూర్యతాపానికి గురై వడదెబ్బకు గురికాకుండా ఇటువంటి చలివేంద్రాలను ఏర్పాటు చేయటం మంచి ఆలోచన అన్నారు,నగరంలో ఇటువంటి చలివేంద్రాలను ఏర్పాటు చేసిన ట్రస్ట్ అద్యక్షురాలు శ్రీదేవిని కమీషనర్ అభినందించారు, కార్యక్రమంలో ఆడారి కిషోర్, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అంజిబాబు....



భీమవరం:శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకుని పసుపులేటి వారి వీధిలో నిర్వ హించిన అన్న సమారాధన కార్యక్ర మంలో రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొన్నారు. స్వామివారికి పూజ చేశారు. ఎమ్మెల్యే అంజిబాబు ను కమిటీ సభ్యులు సత్కరించారు.

# ప్లాస్టిక్ ను నిషేధిస్తే మన ఆరోగ్యాన్ని కాపాడుకున్నట్లే....



,భీమవరం : ప్లాస్టిక్ ను నిషేధిస్తే మన ఆరోగ్యాన్ని కాపాడు కున్నట్లేనని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ నిర్మల జ్యోతి అన్నారు. భీమవరం పురపా లక సంఘం, శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం బ్యాంక్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ సీసీ మేజర్ డా వీరయ్య మాట్లా డుతూ మన ఆరోగ్యాలను మనమే పరిరక్షించుకోవాలంటే ఆరోగ్య సూత్రాలను పాటిం చాలని, ప్లాస్టిక్ నిషేధంపై ప్రభుత్వాలు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుం దన్నారు. న్యాయవాదులు ఉండపల్లి రమేష్ నాయుడు, షేక్ రోషన్ మాట్లాడుతూ నేడు ప్లాస్టిక్ మహమ్మారితో క్యాన్సర్ వ్యాధి వస్తుందని చెపుతున్నా అదే వాడటం నిర్లక్ష్య ధోరణిగా ఉందని, అందరూ క్షేమంగా ఉండాలంటే ప్లాస్టిక్ ను నిషేధిం చాలని అన్నారు.అనంతరం వినియోగదారులకు అవగా హన కల్పించి ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిష నర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి నాటక పోటీల కళా వేదికకు శంకుస్థాపన....



భీమవరం : భీమవరంలోని డిఎన్నార్ కళాశాల గన్నాబత్తుల వారి క్రీడా మైదానంలో చైతన్య భారతి,సంగీత నృత్య నాటిక పరిషత్ 18వ జాతీయస్థాయి నాటిక పోటీల కళా వేదికకు గురువారం పరిషత్ సభ్యులు శంకుస్థాపన చేశారు. ఈనెల 24 నుంచి 27వ తేదీల్లో భీమవరంలో చైతన్య భారతి నాటి కల పోటీలను నిర్వహిస్తు న్నట్లు నాటక పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు రాయప్రోలు భగవాన్, మంతెన రామ్ కుమార్ రాజు, పి. ర్. ఓ. భట్టిప్రోలు శ్రీనివాస రావు తెలిపారు. దీనిలో భాగం గానే నేడు వేదిక నిర్మాణానికి గం.9.36 ని.ల ముహూర్తానికి శంకుస్థాపన చేసుకున్నామని, 17 ఏళ్లుగా భీమవరంలో చైతన్య భారతి నాటక పరిషత్ ఆధ్వర్యంలోజాతీయస్థాయిలో నాటక పోటీలను నిర్వహిస్తు న్నామని అన్నారు. కార్యక్రమం లో డి ఎన్. ర్. కళాశాల జాయింట్ సెక్రటరీ కూనపరాజు రామకృష్ణ%శీ%రాజు, అసిస్టెంట్ సెక్రటరీ బోసురాజు, ఆర్గనై జింగ్ కార్యదర్శి రాయప్రోలు శ్రీనివాసమూర్తి,వి.హెచ్.పి. ప్రాంతీయ అధ్యక్షులు వబిలిశెట్టి వెంకటేశ్వరులు, నాటక పరిషత్ సభ్యులు కోశాధికారి బొండా రాంబాబు, కోట్ల నాని, కె. సత్యకుమర్, పేరిచర్ల లక్ష్మణ వర్మ,పెన్నాడశ్రీను, కనగర్లరామకృష్ణ,కొణకంచి వెంకటరమణమూర్తి, సహాయ కార్యదర్శియమ్. హేమ సుందర్, అంగరచిన వీరాస్వామి తది తరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అంగన్వాడి కేంద్రాలు పోషక ఆహార నిలయాలు





**నారాయణఖేడ్ డివిజన్ రిపోర్టర్ పెద్ద శంకరంపేట ఏప్రిల్ 10 :**అంగన్వాడి కేంద్రాలు మూషిక ఆహార నిలయాలుగా మారి బాలింతలకు గర్భిణీలకు కోర్టుకు ఆహారం అందిస్తున్నాయని అంగన్వాడి ఉపాధ్యాయిని సరళ అన్నారు గురువారం పెద్ద శంకరంపేట పట్టణంలోని తొమ్మిదో నంబర్ అంగన్వాడి కేంద్రంలో పోషన్ కూడా కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయిని మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ వరకు పోషణ్ పక్వాడ కార్యక్రమాలను అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు గర్భిణీ బాలింతలకు పోషక విలువల ఆహారం విషయమై ముందుకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు పోషకాహార లోపం వల్ల కలిగే నష్టాలను వారికి వివరిస్తూ పోషక ఆహార పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు పోషణ లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారికి పోషక ఆహారాన్ని అందిస్తామని అన్నారు రక్తహీనత తక్కువ బరువుతో జననాలు పోషకాహారం లోపాలను తగ్గించడానికి అంగన్వాడీ కేంద్రాలు కృషి సలుపుతాయని అన్నారు ఈ భూషణ్ పక్వాడ కార్యక్రమంలో పిల్ల తల్లులు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# శంకరపట్నంలో చెక్కుల పంపిణీ



**శంకరపట్నం** మండల కేంద్రంలోని మాధవ సాయి గార్డెన్స్ లో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు గురువారం సీఎంఆర్ ఎఫ్ చెక్కులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు. మండలానికి చెందిన 50 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 11,56,500 రూపాయల విలువ గల చెక్కులతోపాటు 105 మందికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. వివిధ పథకాల ద్వారా ప్రభుత్వం అందించే సహాయాలతో లబ్ధిపొందాలన్నారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల తహసీల్దార్ బత్తుల భాస్కర్,ఎంపీడీవో గోల్కొండ కృష్ణప్రసాద్, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బసవయ్య,టి.పద్మ,కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,బండారి తిరుపతి కేశవపట్నం గ్రామశాఖ అధ్యక్షుడు సదానందంతోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరేపల్లి లో అన్నప్రాసన పోషకాలు చిన్నారులకు అన్న ప్రాసన

**సిడిపిఓ లక్ష్మమ్మ**



**వనపర్తి జిల్లా ఆత్మకూర్ ఏప్రిల్ 10 :**ఆత్మకూర్ మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో గురువారం బాలింత లకు పౌష్టికాహారము చిన్నారులకు అక్షర అభ్యాసం ఆరోగ్య పరీక్షలను అన్న ప్రాసన కార్యక్రమాన్ని ఒకటి. రెండు. మూడు. సెంటర్లలో ఐ సి డిఎస్ సూపర్వైజర్లు శ్రీలత మెడికల్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ మెడికల్ ఆఫీసర్ నందకిషోర్ ఏఎన్ఎం వాసిన్ అంగన్వాడి టీచర్స్ సూర్యలక్ష్మి ఆశమ్మ నర్సులు ఆశా వర్కర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రెండు పడకల ఇళ్లు ఇప్పించేదుకు చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే మాధవరం





**కూకట్ పల్లి: :**(మేడ్చల్ డిస్టిక్)ఫతేనగర్ డివిజన్ అమృత్ నగర్ తండాలో పర్యటించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ పరిధిలోని అమృత్ నగర్ తండాలో స్థానిక తండావాసులతో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ సతీష్ గౌడ్ సమస్యలపై చర్చించ డం జరిగింది. అందులో భాగంగా అమృత్ నగర్ తండా లో నివసించే నివాసితులు 127 డబల్ బెడ్ రూములకు కాను 69 మందికి డబల్ బెడ్రూంలో మంజూరైనవి మిగతా 58 మందికి కూడా డబల్ బెడ్ రూమ్ లు ఇప్పించినట్టయితే మేము సుఖమైన జీవితం గడపడానికి ఆస్కారం ఉంటుంది. దయతలిచి మాకు డబల్ బెడ్ రూమ్ 58 గృహస్తులకు ఇప్పించాలని ఎమ్మెల్యే ని కోరడం జరిగింది.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజలపై చిత్త శుద్ధితో డబల్ బెడ్రూంలు పేద ప్రజలకు లక్కీ డిప్ ద్వారామంజూరు చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక అటువంటి చర్యలు ఏమి తీసుకోకుండా కాలయాపన సాగిస్తుంది.అతి త్వరలో జి హెచ్ ఎం సి కమిషనర్ తో మాట్లాడి డబల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇప్పించేదుకు చర్యలు తీసుకుంటానని అక్కడి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమృత్ నగర్ తండా వాసులు నాయకుడు కూడా నాయక్, ముత్య నాయక్ మోహన్ నాయక్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచి బిక్షపతి సుదర్శన్ రెడ్డి వీరేశం బాగయ్య శేఖర్ గట్ల తదితరులు పాల్గోన్నారు.

# నూతన కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణారావు,కార్పొరేటర్ సతీష్ గౌడ్



**కూకట్ పల్లి (మేడ్చల్ డిస్టిక్):**ఫతేనగర్ డివిజన్ పరిధిలోని సమతా నగర్ కాలనీలో 50 లక్ష ల వ్యయంతో నిర్మించబడ్డ మహిళా మండలి, కమ్యూనిటీ హాల్ భవనాన్ని గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కలిసి ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూస్థలం కోర్టు వివాదంలో ఉన్నప్పటికీ కాలనీవాసుల కోరిక మేరకు కార్పొరేటర్ ఆధ్వర్యంలో కాలనీవాసులు నా దృష్టికి తీసుకురావడంతో స్థలం వ్యవహారం కోర్టులో ఉన్న చర్చల ద్వారా నేను ఐదులక్షలు, కార్పొరేటర్ రెండు లక్షలు ఇచ్చి స్థల వివాదాన్ని పరిష్కరించాను.అనంతరం 50 లక్షల రూపాయలు ఎమ్మెల్యే నిధులతో నిర్మించాం. కమ్యూనిటీ హాల్, మహిళా రెండంతస్తుల భవనాన్ని అందుబాటులోకి తీసుకొచ్చాం.మిగతా మౌలిక సదుపాయాలు కూడా దాదాపు అన్ని పూర్తి చేయడంతో కాలనీ అభివృద్ధి చెందింది ఇంకా ఏ సమస్య ఉన్న తమదృష్టికి తీసుకురావాలని కాలనీవాసులకు సూ చించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు కంచి బిక్షపతి, జనరల్ సెక్రెటరీ సుదర్శన్రెడ్డి,రాజేందర్ సతీష్గౌడ్ నరసింహ,కన్నయ్య ,సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ ,లింగస్వామి,ఏఎస్ ప్రసాద్, కేబీఎన్ నారాయణ,వెంకటేష్ మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకంతో సామాన్యుడి కలను ప్రభుత్వం నెరవేరుస్తుంది

**శంకరపట్నం/ ఏప్రిల్ 10:**కరీంనగర్ జిల్లా మాన కొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలం వంకాయ గూడెం గ్రామంలో చలిగంటి గణేష్ ఇంట్లో జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ,మరియు అదనపు కలెక్టర్లు లక్ష్మి కిరణ్, ప్రఫుల్ దేశాయ్ స్థానిక అధికారులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సన్న బియ్యం పథకం పేదవారి ఆత్మగౌరవ పథకం అని తెలిపారు.దేశ చరిత్రలోనే సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మకమని పేర్కొన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అందులో భాగమే సన్న బియ్యం పంపిణీ పథకం అని తెలిపారు.జిల్లా ప్రజలంతా సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించా రు. సన్న బియ్యం లబ్ధిదారుడు చలిగంటి గణేష్ మాట్లాడుతూ..



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ బియ్యంతో వండిన అన్నంతో ఎమ్మెల్యే కలెక్టర్ కు తమ ఇంట్లో భోజనం వడ్డించడం వారితో పాటు భోజనం చేయడం చెప్పలేని ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్



గౌడ్,తహసిల్దార్ బత్తుల భాస్కర్, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీఓ ప్రభాకర్,డిప్యూటీ తాసిల్దార్ పార్థసారథి,కార్యదర్శి నరసయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య,కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో 44 ఎస్బిఐ బ్రాంచులు

**ప్రభుత్వ పథకాలు బ్యాంకు నుండి లబ్దిదారులకు అందిస్తాం**
**ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్**

**శంకరపట్నం / ఏప్రిల్ 10:**కరీంనగర్ సిరిసిల్ల జిల్లాలో 44 ఎస్బిఐ బ్రాంచుల్లో సేవలందిస్తున్నామని ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకటేష్ అన్నారు.శంకరపట్నం మండలం కేశవపట్నం బ్రాంచ్ ను కోటి రూపాయలతో ప్రపంచ తరహాలో బ్రాంచ్ ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.బ్రాంచ్ ప్రారంభం సందర్భంగా ఖాతాదారులకు బ్యాంకు పాస్ బుక్ లను బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్తో కలిసి అందజేశారు.బ్యాంకులో ఖాతాదారు లతో సమావేశం నిర్వహించారు.రైతులకు పంట రుణాలు, విద్యార్థులకు విదేశీ వేతనాల రుణాలు వ్యాపారులకు వ్యాపారం లో అభివృద్ధి చెందేందుకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు





ఖాతాదారులు ప్రమాదవశాత్తు మృతి చెందితే 40 లక్షల ప్రీమియం చెల్లించే విధంగా పెన్షన్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు. శంకరపట్నం మండలంలో వ్యాపారులు రైతులు కూలీలు మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలందించనునట్లు తెలిపారు.గ్రామాలలో ప్రజలు ఎస్బిఐ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,బ్యాంకులో 24 గంటలు క్యాష్ డిపాజిట్ మిషన్ ,విత్ డ్రా సౌకర్యం కల్పించినట్లు వివారించారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్,క్యాషియర్ అజయ్, తహసిల్దార్ భాస్కర్,ఎస్సై రవి, వైద్యాధికారి శ్రావణ్, మార్కెట్ డైరెక్టర్ తనుకు ప్రభాకర్,గాజుల వెంకటేశ్వర్లు,టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్,మాజీ ప్రజా ప్రతినిధులు మోత్కూరి సమ్మయ్య ,గోడిశాల రాజకోమురయ్య,గుర్రం రామస్వామి,వ్యాపారస్తులు తనకు ఓంకారం,శంకర్ లింగం,బాబన్న,రవీందర్ రెడ్డి, మహేందర్, సోమేశ్వర్, కుమారస్వామి,తదితరులు పాల్గొన్నారు

# 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు అపూర్వ స్పందన

**పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**

**శంకరపట్నం/ ఏప్రిల్ 10:**శంకరపట్నం మండలం లోని అంబాలపూర్,ఇప్పలపల్లి, కరీంపేట గ్రామాల్లో గురువారం నిర్వహించిన 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. అంబాలపూర్ నుంచి కొనసాగిన ఈ పాదయాత్రలో మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ జాతీయ నాయకులను బీజేపీ నాయకులు అవమానించడం వెనుక కుట్రలను పాదయాత్రల సందర్భంగా ప్రజల ముందు బహిర్గతం చేశామన్నారు. జాతిపిత గాంధీజీని, రాజ్యాంగ నిర్మాణత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ను అవమానించడమే కాకుండా రాజ్యాంగాన్నిఅగౌరవపర్చడం సహించరాని విషయమని ఆయన పేర్కొన్నారు. మహానాయకుల







పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఒత్తిడి తెచ్చేందుకు 'జై బాపు, జై భీమ్, జై సంవిధాన్' పేరిట కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్రలు రాష్ట్ర మంతటా విజయవంతమయ్యాయని, పాదయాత్ర సందర్భంగా ప్రజలను చైతన్యవంతులను చేశామన్నారు.ఈ పాదయాత్రలో టీపీసీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,కొత్తగట్టు దేవస్థానం చైర్మన్ ఉప్పుగళ్ల మల్లారెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు కె.పద్మ, పవన్ కుమార్,బండారి తిరుపతి,ఎండి షారుక్,గొల్లపల్లి తిరుపతి, మొలంగూరి సదానందం, ఈసముద్దీన్,అంబాలపూర్, చింతలపల్లి,కరీంపేట గ్రామాల పార్టీ అధ్యక్షులు ఏగుర్ల ఎల్లయ్య, బొల్లెడ్ల జగన్ రెడ్డి, ఎగ్గని రమేశ్ తోపాటు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అధికారుల పనితీరుపై కమిషనర్కు పిర్యాదు:ఎమ్మెల్యే కృష్ణారావు

**కూకట్ పల్లి/** (మేడ్చల్ డిస్టిక్)కుకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ శాఖలో జరుగుతున్న అవినీతిపై గళమెత్తారు. నేరుగా హైడ్రా కమిషనర్కు పిర్యాదు చేస్తూ, కొంతమంది మున్సిపల్ అధికారుల అక్రమ కార్యకలాపాలను ఎత్తిచూపారు. ఎమ్మెల్యే తన ఫిర్యాదులో పేర్కొన్న మేరకు, టౌన్ ప్లానింగ్ శాఖకు చెందిన కొన్ని అధికారులు సాధారణ ప్రజలను బెదిరిస్తూ, అధి కారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. అనుమతుల మంజూరు చేయు విషయంలో ఆలస్యం చేయటం, లంచాలు డిమాండ్ చేయటం వంటి ఘటనలు నియోజకవర్గం లోని పలు చోట్ల వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలకు సేవ చేయాల్సి న వారు వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన మున్సిపల్ అధికారులు, వారి పదవిని ఉపయోగించి అక్రమ మార్గాన లాభపడతున్నారని





ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తీవ్రంగా మండిపడ్డారు. జి.హెచ్.ఎం.సి లోని అన్ని చోట్ల ఒకే విధమైన నిబంధనలు ఉన్న కొన్ని సర్కిళ్లలలో ఒకలా మరికొన్ని సర్కిళ్లలో మరోలా అమల వుతున్నాయి తెలియచేశారు.నియోజకవర్గంలోని కొంత మంది చోటమోట రాజకీయ నాయకులతో టౌన్ ప్లానింగ్ అధి కారులు చేతులు కలిపి అవినీతికి పాల్పడుతున్నారని పేర్కొన్నా రు.తమకి అనుకూలంగా ఉన్న బిల్డర్ల అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసు కోకుండా ఒకటి లేదా పెంట్ హౌస్ నిర్మించుకున్న అమాయక ప్రజల భవనాలపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలను భయభ్రాం తులకు గురి చేస్తున్నారు. ఇలాంటి చర్యలు ప్రజల్లో ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకాన్ని కోల్పోయేలా చేస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై కఠినచర్యలుతీసుకోవాలని ఆయనకమిషనర్కు పిర్యాదు చేశారు.

# రజతోత్సవ సభ ను విజయవంతం చేద్దాం - మాజీ ఎమ్మెల్యేలు

**- వికారాబాద్ లో బిఆర్ఎస్ నాయకుల ముఖ్య సమావేశం**
**- రజతోత్సవ చలో వరంగల్లి పోస్టర్ ని విడుదల చేశారు.**





**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 10 :** ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ ని విజయవంతం చేయాలని టిఆర్ఎస్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్,అధ్యక్షతన గురువారం వికారాబాద్ పట్టణంలోని ఎన్నెపల్లిలో గల బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఏ ముఖ్య సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి,పైలెట్ రోహిత్ రెడ్డి,టీఎస్ ఈ డబ్బులు ఐడీసీ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్,బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏళ్ళు కావొస్తున్న శుభ తరుణంలో వరంగల్ లో రజిత సభ నిర్వహించడం జరుగుతుం ది కాబట్టి ఈ సభకు మన వికారాబాద్ జిల్లా నుండి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశానికి వికారాబాద్ జిల్లా నుంచి సుమారు 150 నుండి 200 వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేయడం జరుగు తుంది.ఇట్టి సమావేశానికి బయలుదేరే ముందు ఉదయం జిల్లాలోని అన్ని పంచాయ తీలు,వార్డుల్లో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేసి అందరి కలిసి బయలుదేరాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో గారు, గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి, వికారాబాద్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, జడ్పిటిసిలు,ఎంపీపీలు, కార్య నిర్వాహక అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# గర్భవతులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలి

**- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వైద్య అధికారికి సూచించారు.**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 10 :** దారూర్ మండలం, నాగసముందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఈ సందర్భంగా అక్కడి డాక్టర్లతో ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పరీక్షలు నిర్వహించాలని అదేవిధంగా వారికి కావాల్సిన ఐరన్, క్యాల్షియం, విటమిన్ మందులను అందిస్తూ వాటిని తప్పనిసరి వాడే విధంగా వారిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ వైద్య అధికారి డాక్టర్ మాధవిలతకు సూచించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో కావలసిన అవసరాలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో అవసరాలకు అనుగుణంగా ఏర్పాటు చేసుకునేందుకు ఫ్యాన్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లను ఆసుపత్రిలో అంది స్తున్న సేవలపై కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కు వినతి పత్రం

**డాటా ఎంట్రీ నిధులను వెంటనే విడుదల చేయాలి.... బొంగోని అభిలాష్**



**శంకరపట్నం / ఏప్రిల్ 10:** శంకరపట్నం మండలంలో గురువా రం బీసీ ఆజాది రాష్ట్ర అధికార ప్రతినిధి బొంగోని అభిలాష్ గౌడ్ కులగణన సర్వేని ప్రభుత్వం టెంపరరీ డాటా ఎంట్రీ ఆపరేటర్ల ద్వారా సుమారు 20 రోజుల వరకు ఎంపీడీ వో ఆఫీసుల్లో విధులు నిరుద్యోగ యువతీ యువకులు నిర్వహించారు. దాదాపు 6 నెలలు కావస్తున్న ఇంతవరకు నిధులు విడుదల జాప్యంపై ఆవేదన వ్యక్తపరుస్తూ వెంటనే నిధులను విడుదల చేయాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ గారికి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాప్యం అవడం వల్లన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని వెంటనే కలెక్టర్ గారి ఫండ్స్ నుండి నిధులు విడుదల చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ఈ సమస్య ఉన్నందున వెంటనే ప్రభుత్వం నిధులు విడుదల చేసి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర రెడ్డి,గూళ్ళ రాజు,అలోక్,సాగర్, అభిరత్ పాల్గొనారు.

## జిల్లాల ప్రతాపరెడ్డి జన్మదిన వేడుకలకు హాజరైన టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవి కుమార్ యాదవ్



**వనపర్తి జిల్లా ఆత్మకూరు ఏప్రిల్ 10:**బి ఆర్ ఎస్ నాయకులు జిల్లెల ప్రతాప్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎం.రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలకు ఘనంగా జరుపుకున్నారు . ఇట్టి కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు టి జానకి రాములు, మాజీ వార్డ్ మెంబర్ కొత్త బోయ శేఖర్, గాడి శేషు, ఎ. సోంబాబు, గోపన్ పేట మాజీ సర్పంచ్ ఆంజనేయులు, ఈనాడు సీనియర్ పాత్రికేయులు జిందే శీను, బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూర్ ఎస్సీ సెల్ టౌన్ అధ్యక్షుడు ఎనుముల కిషోర్, శంకర్, అనిల్. తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**శంకరపట్నం/ ఏప్రిల్ 10:** శంకరపట్నం మండలం తాడికల్ శివారులో ఫ్లైఓవర్ దగ్గర ద్విచక్ర వాహనాన్ని కారు వెనుక నుంచి ఢీ కొట్టిన ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురిలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడగా ఒకరు చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాల మేరకు సైదాపూర్ మండలం గర్రెపల్లి గ్రామానికి కౌడగాని కిషన్ రావు తన భార్య శోభ కోడలు అరికెల అశ్వినితో కలిసి ద్విచక్ర వాహనంపై గర్రెపల్లి నుండి మానకొండూరు మండలం నిజాయితీ గూడెంలో బంధువులు మృతి చెందితే అంత్యక్రియల కోసం వెళుతున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనము తాడికల్ శివారులోని ఫ్లైఓవర్ వద్దకు చేరుకోగా నే AP 09 CW 0882 నెంబర్ గల కారు డ్రైవర్ సిరిసిల్లకు చెందిన ఇల్లందుల కనకయ్య అతివేగంగా జాగ్రత్తగా నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కిషన్ రావుకు తలకు అతని భార్య శోభకు తల తొంటి ఎముకకు, కోడలు అశ్వినికి రెండు కాళ్లకు కంటి వద్ద తీవ్రంగా గాయాలయ్యాయి.చికిత్స నిమిత్తం వీరిని 108 లో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. శోభను మెరుగైన వైద్యం కోసం సన్ షైన్ హాస్పిటల్కు తరలించారు. శోభ age 50 చికిత్స పొందుతూ మృతి చెందిందని కిషన్ రావు బావ మరిది బూరాల సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కొత్తపల్లి రవి తెలిపారు.

# కేంద్రం ప్రభుత్వం పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని

## పరిగి లో సిలిండర్లతో సిపిఎం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**గ్యాస్ సబ్సిడీ తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య డిమాండ్**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 10 పరిగి :** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ పై పెంచిన ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం పరిగి ఏరియా కమిటి ఆధ్వర్యంలో పరిగి బస్ స్టాండ్ ఎదుట నేషనల్ హైవే రోడ్డు పై సిలిండర్ల తో నిరసన వ్యక్తం చెయ్యడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య, బుస్స చెంద్రయ్య మాట్లాడుతూ...అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2014 కంటే ముందు బ్యారల్ ధర 96 డాలర్ లు ఉంటే పెట్రోల్ ధర 75రూ /-లు,డీజిల్ ధర 50 రూ.కాని మోడీ అధికారంలోకి వచ్చిన ఈ 11 సంవత్సరాలలో అంతర్జాతీయ ముడి చమురు ధర బ్యారల్ 65 డాలర్స్ కు తగ్గాయి. కాని పెట్రోల్ ధర 110రూ. డీజిల్ 100రూ. లకు పెంచడం దారుణమని అన్నారు. వీటి ప్రభావం వల్ల నిత్యవసర ధరలు 200 శాతం పెరగడం జరిగింది. గ్యాస్ 1000 రూపాయలు దాటింది. వీటన్నిటి పైన కేంద్రనికి వచ్చే ఆదాయం పెట్టుబడుదారులకు రాయితీలు ఇచ్చి, పేదలపై పెను బారలు మోపుతున్నారాని వారు విమర్శించారు. అందుకే మోడీ ప్రభుత్వం పేదల వ్యతిరేక ప్రభుత్వం అన్నారు. గ్యాస్ పై సబ్సిడీని తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని విమర్శించారు.దేశంలో పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర ధరలు పెంచడం వల్ల దేశ ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు.ఈ అసంతృప్తితో ప్రజలు కేంద్ర ప్రభుత్వంపై తిరగబడకుండా మతపరమైనటువంటి చట్టాలను తీసుకొచ్చి ప్రజలలో మతపరమైన విభజనను తీసుకొస్తున్నారు.అందుకని దేశ ప్రజలంతా కేంద్ర బిజెపి మత రాజకీయాలపై ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు.గ్యాస్ పై 50 రూపాయల పెంచడం వల్ల తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం పై ప్రభావం పడుతుందని అన్నారు.కేంద్రం పెంచిన గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలకు వ్యతిరేకంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై పోరాటం కోరారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు,హబిబ్,సత్యయ్య,యాదయ్య,రఘురాం, వెంకటయ్య ,సీఎహ్.సత్యయ్య, మొగులయ్య,బాలరాజ్, మొగులయ్య, జంగయ్య తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాలి

**భారతీయ జనతా పార్టీ కార్యాలయ సభ్యులు సదానంద రెడ్డి**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ పరిగి :** పట్టణ కేంద్రంలోని ఎస్ వి గార్డెన్లో భారతీయ జనతా పార్టీ క్రియాశీల సభ్యుల సన్నాక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సదానంద రెడ్డి,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం తెలంగాణకి ఇచ్చినటువంటి నిధులు అభివృద్ధి పనుల గురించి ప్రజలకు తెలియజేసే వికసిద్భారత యొక్క విశిష్టతను సాధించు టకై అటల్ బీహార్ వాజ్పేయి శతజయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం కోసం అందులో భాగంగా “గావ్ చలో గర్ చలో “ అనగా బస్తి బాట కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో నిర్వహించడం తద్వారా గ్రామంలో ఉన్నటువంటి పార్టీ ఇచ్చినటు వంటి తొమ్మిది కార్యక్రమాలు అనగా స్వచ్ఛభారత్ నిర్వహించడం గ్రామంలో ఉన్నటువంటి ప్రభుత్వ కార్యాలయం పరిశీలన దళితవాడలో భోజన కార్యక్రమం, మాజీ సైనికులను సన్మానించు కోవడం, వివిధ కుల పెద్దలను కలవడం, జాతీయ నాయకుల విగ్రహాలను శుభ్రం చేసుకోవడం రచ్చబండ కార్యక్రమం మొదలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అదేవిధంగా జాతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ విధంగా పార్టీ శ్రేణులు ప్రజల కు చేరువై స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో అత్యధిక సర్పంచ్ స్థానాలను కైవాసం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సదానంద రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య గారు, పరిగి అసెంబ్లీ కన్వీనర్ నరసింహ గారు, పరిగి పట్టణ అధ్యక్షులు జి బాలకృష్ణ రెడ్డి గారు, మండల అధ్యక్షులు ఆంజనేయులు గారు , హరికృష్ణ, శ్రీశైలం, ఆంజనేయులు మండల మరియు పరిగి పట్టణ క్రియాశీల సభ్యులు పాల్గొనడం జరిగింది.

# ఔషధాలపై సుంకాలు.. ఫార్మా ఉత్పత్తులనూ వదలని డొనాల్డ్ ట్రంప్!



**న్యూయార్క్, ఏప్రిల్ 10 :**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఫార్మా ఉత్పత్తులను వదలడం లేదు. ఇప్పటికే పలు ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలను విధించిన ఆయన..త్వరలో ఔషధాలపై టారిఫ్‌లను విధించబోతున్నట్టు సంకేతాలిచ్చారు. ఎంతమేర విధించేదానిపై స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ దెబ్బకు దేశీయ ఫార్మా కంపెనీల షేర్లు కుప్పకూలాయి. మరోవైపు, విదేశాల్లో ఉన్న ప్లాంట్లను అమెరికాకు తరలిస్తే ఆయా కంపెనీలకు రాయితీలు ఇచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్టు అక్కడి ప్రభుత్వ ప్రతినిధి చెప్పారు. ఈ నిర్ణయంతో అత్యధికంగా ఔషధాలను ఎగుమతి చేస్తున్న భారత్‌పై ప్రతికూల ప్రభావం చూపనున్నది.2024లో భారత్ నుంచి అమెరికాకు 12.73 బిలియన్ డాలర్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి. అమెరికా హెల్త్‌కేర్ విభాగంలో కీలక పాత్ర పోషిస్తున్న దేశీయ ఫార్మా సంస్థలకు ఇది ఎదురుదెబ్బలాంటిదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ఎగుమతులతో అమెరికా హెల్త్‌కేర్ రంగం భారీ స్థాయిలో లాభపడుతున్నదని, 2022లో 219 బిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. 2013 నుంచి 2022 మధ్యకాలంలో అమెరికా ఆర్థిక వ్యవస్థకు 1.3 ట్రిలియన్ డాలర్ల మేర లబ్ధిపొందింది. వచ్చే ఐదేండ్లలో జనరిక్ ఔషధాలతో ఆయ దేశానికి 1.3 ట్రిలియన్ డాలర్ల మేర ఆదాకానున్నదని పేర్కొంది. రాష్ట్ర ఫార్మా సంస్థలకు దెబ్బ రాష్ట్రానికి చెందిన ఫార్మా సంస్థలకు ఇది చేదువార్త. అమెరికా ఎగుమతులపై అత్యధికంగా ఆధారపడ వున్న రాష్ట్ర ఫార్మా సంస్థలకు ట్రంప్ నిర్ణయం షాక్‌నకు గురి చేసింది. అమెరికాకు ఎగుమతవుతున్న దేశీయ ఫార్మా ఉత్పత్తుల్లో తెలంగాణ వాటా 28.16 శాతంగా ఉండటమే ఇందుకు కారణం. ప్రస్తుతం తెలంగాణ నుంచి వ్యాక్సిన్లు, ఫార్మాస్యూటికల్ ఔషధాలు 150 దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. 2023-24లో ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.36,893 కోట్ల విలువైన ఔషధాలు ఎగుమతి అయ్యాయి.మొత్తం దేశీయ ఎగుమతుల్లో రూ.1,16,182 కోట్ల ఎగుమతుల్లో వీటి వాటా 32 శాతంగా ఉన్నది. ఔషధాల దిగుమతులపై భారీ సుంకాలను విధించే ప్రణాళికలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పునరుద్ఘాటించడంతో ఫార్మా సూచీలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్నాయని మోతీలాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ సిద్ధార్థ తెలిపారు. దీంతో బ్లూ జెట్ హెల్త్‌కేర్ షేరు అత్యధికంగా 10 శాతం నష్టపోగా..మార్ఫిన్స్ ఫార్మా షేరు 6.69 శాతం, వొకార్డ్ 5.14 శాతం, గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ 4.35 శాతం, అరబిందో ఫార్మా 3.54 శాతం చొప్పున పతనం చెందాయి. వీటితోపాటు లుపిన్ 3.09 శాతం, గ్లాండ్ ఫార్మా 2.27 శాతం, సన్ ఫార్మా 2.18 శాతం, డాక్టర్ రెడ్డీస్ 1.20 శాతం నష్టపోయాయి.

# ఇలాంటి ప్రదేశంలో నివసించే వ్యక్తి జీవితంలో ధనవంతుడు కాలేడట.. వెంటనే బయటపడండి..

మనిషి జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలు ఆచార్య చాణక్యుడి విధానాల్లో పేర్కొన్నాడు. వాటిని అనుసరించిన వ్యక్తికి సమాజంలో గౌరవం పెరుగుతుంది. అందుకే మౌర్యుల కాలం నుంచి ఆధునిక కాలం వరకు ఆచార్య చాణక్య విధానాలు విజయాన్ని సాధించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. వాటిని ప్రజలు పురోగతి సాధించడానికి, సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి చాణక్య నీతిని అనుసరిస్తారు. అలాంటి చాణక్య నీతిలో మనిషి ధనవంతులు కావాలనుకుంటే కొన్ని నియమాలు పాటించాలని.. కొన్ని ప్రదేశాల్లో ఉంటే జీవితమలో పురోగతి ఉండదని పేర్కొన్నాడు. కనుక ఈ ప్రదేశాల నుండి బయటపడండి ఆచార్య చాణక్యుడు మౌర్యుల కాలం నాటి సమకాలీనుడు.చాణక్యుడి తెలివైన వ్యక్తి రాజనీతజ్ఞుడు. సామాన్య యువకుడు చంద్రగుప్తుడుని మగధ రాజుగా చేశాడు. మౌర్య సామ్రాజ్యాన్ని స్థాపించాడు. ప్రాచీన కాలంలో చాలా మంది రాజులు తమ సామ్రాజ్య అభివృద్ధి , విస్తరణ కోసం చాణక్యుడి విధానాలను స్వీకరించారు. నేటి కాలంలో కూడా చాణక్యుడి విధానాలను అనుసరిస్తున్నారు. చాణక్యుడు ప్రపంచవ్యాప్తంగా తెలివితేటలు ఉన్న వ్యక్తిగా, ఆర్థికవేత్తగా, నైపుణ్యం కలిగిన రాజకీయవేత్తగా, దౌత్యవేత్తగా ప్రసిద్ధి చెందాడు. నేటికీ, చాణక్యుడి విధానాలు మానవ జీవితానికి గొప్ప సందేశంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాయి. జీవితాన్ని సంతోషంగా, విజయవంతం చేయడంలో, సమాజంలో హోదా , ప్రతిష్టను పొందడంలో చాణక్యుడి విధానాలు చాలా ఉపయోగకరమని పెద్దలు చెబుతారు.ఆచార్య చాణక్యుడు ధనవంతులు కావడం గురించి, అభివృద్ధి చెందడం గురించి కూడా చెప్పాడు. చాణక్యుడి ప్రకారం మనిషి జీవితాంతం పేదవాడిగా ఉన్నాడంటే అతను తప్పు ప్రదేశంలో నివసిస్తున్నాడని అర్ధమట. అవును ఆచార్య చాణక్యుడి ప్రకారం వ్యక్తి పేదరికానికి కారణాలలో ఒకటి అతను నివసించే ప్రదేశం కూడా కారణం కావచ్చు. కొన్ని ప్రదేశాల్లో నివసించే ప్రజలు ఎప్పటికీ అభివృద్ధి లేదరని.. ఆ ప్రదేశాలు ఇవే అంటూ చాణక్యుడు చెప్పాడు. ఈ రోజు ఆ ప్రదేశాలు ఏమిటో తెలుసుకుందాం..ఈ ప్రదేశాలలో నివసించే ప్రజల పురోగతి ఆగిపోతుంది.చాణక్యుడి ప్రకారం మీరు నివసించే ప్రదేశం చుట్టూ వ్యాపారవేత్త లేకపోతే.. మీరు అలాంటి ప్రదేశంలో నివసించకూడదు. అలాంటి ప్రదేశంలో నివసించే ప్రజల జీవితం పేదరికంలోనే గడిచిపోతుంది.మీ ఇల్లు వేదాలు తెలియని ప్రదేశంలో ఉన్నా లేదా బ్రాహ్మణుడు లేని ఊరులో కూడా నివసించకూడదు. ఎందుకంటే మతం



బ్రాహ్మణులచే మాత్రమే రక్షించబడుతుంది. కనుక ఆధ్యాత్మిక లేని స్థలాన్ని వదిలివేయాలి.నీరు లేని ప్రాంతంలో.. మానవ జీవితానికి నీరే ప్రాణాధారము. కనుక చెరువులు, బావి మొదలైనవి లేని ప్రదేశాలలో నివసించవద్దు. అలాంటి ప్రదేశాలలో నివసించడం కష్టం అవుతుంది.వైద్యుడు లేని ఊరులో.. మీరు నివసించే చోట లేదా ఊరులో వైద్యుడు, వైద్యశాల ఉండాలి. ఒకవేళ వైద్యుడు లేకపోతే అక్కడ నివసించడం మంచిది కాదు. ఎందుకంటే వ్యాధి, ప్రమాదం, జ్వరం వంటి వ్యాధులను నయం చేయడానికి, చికిత్స అవసరం. ఇది వైద్యుడు లేకుండా సాధ్యం కాదు. అందువల్ల వైద్య చికిత్స లేని ప్రదేశంలో నివసించడం కూడా ప్రయోజనకరం కాదు.

# వేగంగా భోజనం తినేవారికి అలర్ట్.. మీరు తినే విధానమే మీ ఆరోగ్యానికి శ్రీరామ రక్ష

సరైన ఆహార అలవాట్లు తెలుసుకోవాలంటే మన ఇళ్లలోని పెద్ద వాళ్లను ఓల్డేజ్ హోమ్‌కు తరలించకుండా ఇంట్లోనే ఉంచు కోవాలి. వేరు కాపురాలకు బదులు ఉమ్మడి కుటుంబాలను కొనసాగించాలి. ఇంట్లో పెద్దొళ్లు ఉంటే ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ప్రాణాంతకంగా మార్చుకోకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారు. వేగంగా భోజనం తినేవారికి అలర్ట్.. మీరు తినే విధానమే మీ ఆరోగ్యానికి శ్రీరామ రక్ష నేటి ఆధునిక జీవనశైలి మన అలవాట్లను పూర్తిగా మార్చేశాయి. ఎంతగా అంటే మన ఆరోగ్యాన్ని కూడా పూర్తిగా మార్చేసింది. ఆరోగ్యం విషయంలో మన పెద్దలు చెప్పిన నియమాలను మనం పాటించాలి. మనం వానిని మన భవిష్యత్ తరాలకు నేర్పించాలి. ముఖ్యంగా ప్రతి ఇంట్లో మన పెద్దలు ఆహారం గురించి ఎప్పుడూ కొన్ని నియామాలు చెబుతుంటారు. అది మనపై చూపే ప్రభావాల గురించి కూడా తరచూ హెచ్చరిస్తుంటారు. మన ఆరోగ్యానికి, దీర్ఘాయువుకు ఆహారపు అలవాట్లు చాలా ముఖ్య మైనవి. ఆహారం తీసుకునేటప్పుడు పాటించాల్సిన నియమాలు ఏమిటో తెలిస్తే..

అస్తవ్యస్తమైన మన జీవనశైలి కారణంగా ఎంత పెద్ద చిక్కుల్లో చిక్కుకున్నామో తెలుస్తుంది. వీటిని తెలుసు కోవాలంటే మన ఇళ్లలోని పెద్ద వాళ్లను ఓల్డేజ్ హోమ్‌కు తరలిం చకుండా ఇంట్లోనే ఉంచుకోవాలి. వేరు కాపురాలకు బదులు ఉమ్మడి కుటుంబాలను కొనసాగించాలి. ఇంట్లో పెద్దొళ్లు ఉంటే ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ప్రాణాం తకంగా మార్చుకోకుండా ఎప్పటికప్పుడు హెచ్చరిస్తుంటారు.అందుకే ఆరోగ్యం, ఆచారాలు, నమ్మకాలు, జీవనశైలి విషయంలో పెద్దల సలహా ఉత్తమమైనది. సరైన అలవాట్లు లేకపోతే చిన్న వయసులోనే గుండెపోటు, ఊబ కాయం వంటి అనేక ఇతర ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. ఆహార అలవాట్లే మన సోమరితనానికి కూడా మూలకారణం. నేటి బిజీ షెడ్యూల్‌లో ప్రతిదీ హడావిడిగా మారిపోయింది. దీంతో ఉరుకులు పరుగులు తీస్తూ వేగంగా భోజనం తినేసి మమా అనిపించేస్తుంటాం. ముఖ్యంగా ఆహారం విషయానికి వస్తే పెద్దలు దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తారు. ఇది సరైన పద్ధతి కాదని వారు చెబుతారు. ఎందుకంటే ఆహారం ఆరోగ్యానికి, మనసుకు సంబంధిం చినది.

అందుకే మన ఆలోచనలు మన ఆహారంతో సరిపోలుతాయి. ఇలా వేగంగా భోజనం తినడం వల్ల ఆహారం వృధా అవుతుంది. అలాంటి ఆహారం కడుపులో జీర్ణం కాదు. హిందూ మతంలో ఆహారాన్ని బ్రహ్మ అని అం టారు. మనం అలాంటి ఆచారాన్ని అనుసరిస్తే, అది మనకు శాపంగా మారుతుంది. అన్నపూర్ణ దేవిని అవమానించినట్లే అవుతుందని పెద్దలు అంటారు. హిందూ మతంలో ఆహారాన్ని తయారుచేసే ప్రక్రియ కూడా పూజ లాంటిది. కాబట్టి ఆహారాన్ని స్వచ్ఛమైన మనస్సుతో, మంచి భావాలతో తీసుకోవాలి. ఆహారం వేగంగా తినడం మంచిది కాదు. ఇది అనారోగ్యానికి దారి తీస్తుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వరుస సినిమాలతో బిజీగా ప్రభాస్

**● యాడ్స్ కోసం పనిచేయలేనంటూ..తిరస్కరణ**




రెబల్ స్టార్ ప్రభాస్ వరుస చిత్రాలు లైన్‌లో పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ లిస్ట్‌లో సక్సెస్ ఫుల్ డైరెక్టర్ మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'రాజా సాబ్' సినిమాను పూర్తి చేసే పనిలో ఉన్నాడు. మరోవైపు హను రావిపూడి తో 'ఫౌజీ' చిత్రంలోను నటిస్తూ బిజీగా ఉన్నారు ప్రభాస్. ఈ రెండు ప్రాజెక్టులు ఇలా ఉంటే మరోవైపు సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ 'స్పిరిట్' కోసం ప్రభాస్‌ని సరికొత్త లుక్‌లో రెడీ చేస్తున్నారు. అలాగే ప్రశాంత్ నీల్, నాగ్ అశ్విన్ లు సలార్ 2, కల్కి 2 సీక్వెల్స్ లను తెరకెక్కించే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇలా తీరిక లేకుండా గడుపుతున్న ప్రభాస్‌కు వరుస ఆఫర్లు వచ్చి పడుతున్నాయి. టాప్ డైరెక్టర్లు, టాప్ ప్రొడ్యూసర్లు ప్రభాస్ తో కలిసి పని చేయాలని ఎదురుచూస్తున్నారు. కానీ ఇప్పటికే పలు ప్రాజెక్టులకు సైన్ చేసిన ప్రభాస్ నిర్విరామంగా, ఏ మాత్రం ఖాళీ లేకుండా ఆ సినిమాలను పూర్తి చేస్తున్నాడు. ఇలాంటి సమయంలో ప్రభాస్‌కు ఒక బ్రాండ్ అడ్వర్టైజ్‌మెంట్‌లో నటించాలని ఆఫర్ వచ్చిందంట. కేవలం త్రీ వర్కింగ్ డేస్‌కి గాను ప్రభాస్‌కు ఏకంగా రూ.25 కోట్లు ఆఫర్ చేశారట. ప్రభాస్ మాత్రం సింపుల్‌గా నో చెప్పారట. కమర్షియల్ యాడ్స్‌లో నటిస్తూ ఇప్పటికే మహేష్ బాబు, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ పెద్ద మొత్తంలో ఛార్జ్ చేస్తున్నారు. కానీ ప్రభాస్ ఉన్న బిజీ షెడ్యూల్ కారణంగా ఇది అయ్యే పని కాదని,నో చెప్పేశారట.

# అల్లు అర్జున్ -అట్లీ కాంబినేషన్

**హీరోయిన్‌గా సమంత అంటూ వార్తలు**

కోలీవుడ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో, అల్లు అర్జున్ తన కొత్త సినిమాను చేయనున్నాడనే వార్త ముందు నుంచి వినిపిస్తుననప్పటి.. ఈ విషయాన్ని బన్నీ బర్త్ డే సందర్భంగా అధికారికంగా ప్రకటించారు మేకర్స్. ఈ సినిమాకు సంబంధించి ఓ కాన్సెప్ట్ వీడియోని కూడా వదిలారు. కాగా ఈ ప్రాజెక్టు ఇంటర్నేషనల్ రేంజ్ లో తెరకెక్కబోతున్నట్లుగా చూపించారు. అయితే అల్లు అర్జున్ తన తదుపరి చిత్రాని నిజానికి త్రివిక్రమ్‌తో వస్తుంది అనుకున్నారు. కానీ 'పుష్ప 2' లాంటి సూపర్ సక్సెస్ వచ్చిన తర్వాత, త్రివిక్రమ్ లాంటి తెలుగు కే పరిమితమైన దర్శకుడితో చేస్తే ఆయన మార్కెట్ పడిపోతుందనే ఉద్దేశ్యంతో అల్లు అర్జున్ అట్లి తో సినిమా చేయడానికి కమిట్ అయ్యి నట్లు- టాలీవుడ్ టాక్. ఇక.. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కి జోడీగా ఏ హీరోయిన్ నటిస్తుందా అనే చర్చ అప్పుడే మొదలైంది. అయితే అందుతున్న సమాచారం ప్రకారం ఈ భారీ బడ్జెట్ సినిమాలో బన్నీకి జోడీగా సమంతని తీసుకోబోతున్నారట. అవును.. సమంత



ఇప్పుడు గ్లోబల్ బ్యూటీ కాబట్టి ఈ పాన్ ఇండియా సినిమాలకి పర్ఫెక్ట్ ఛాయిస్ అని సామ్‌ని సెలక్ట్ చేసినట్లు-గా వార్తలు వినపడుతున్నాయి. ప్రజంట్ 'పుష్ప' తో అల్లు అర్జున్‌కి పాన్ ఇండియా ఇమేజ్ వచ్చింది. ఇక అట్లీ- ఎలాగూ 'జవాన్' తో బాలీవుడ్ లో రూ.1000 కోట్ల క్లబ్లో చేరాడు. కాబట్టి ఈ ముగురి కాంబినేషన్ అంటే బిజి నెస్‌కి బాగా హెల్ప్



అవుతుందని సమంతని సెలక్ట్ చే శారట. దీని గురించి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది.

# మరో దయ్యం కథతో... వస్తోన్న రామ్‌గోపాల్ వర్మ



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాంగోపాల్ వర్మ సక్సెస్ అందుకుని చాలా కాలమైంది. ప్రయత్నాలైతే చేస్తున్నాడు గానీ ఫలితం మాత్రం దక్కడంలేదు. ఆ సినిమా తీస్తాను? ఈ సినిమా తీస్తానని ప్రకటనలు చేస్తున్నాప్పటికి. అవి అక్కడికే పరిమితం అవుతున్నాయి తప్ప ప్రకటించిన ఏ ప్రాజెక్ట్ కూడా కార్యరూపం దాల్చడం లేదు. ఇటీవలే మళ్లీ పాత వర్మని చూపిస్తానని ప్రామిస్ చేసాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ మరో కొత్త చిత్రాన్ని ప్రకటించాడు. అది కూడా దెయ్యం మీద. కెరీర్ ఆరంభంలో వర్మ 'భూత్' '12 వ అంతస్థు', 'రాత్రి', 'కౌన్', 'దెయ్యం', 'మర్రి చెట్టు-' లాంటి చాలా సినిమాలతో ప్రేక్షకుల్ని భయపెట్టి సక్సెస్ అయిన సంగతి తెలిసిందే. హర్రర్ మూవీస్ బాగా తీసేవాడు. ఈ నేపథ్యంలో తాజాగా వర్మ 'పోలీస్ స్టేషన్ మే భూత్' అనే కొత్త హారర్ చిత్రాన్ని ప్రకటించారు. 'మీరు చనిపోయిన వారిని చంపలేరు' అనేది ట్యాగ్‌లైన్. ఇందులో మనోజ్ బాజ్‌పేయ్ ప్రధాన పాత్ర పోషిస్తున్నాడు. స్టోరీకి సంబంధించి ఇంకా లోతును వర్మ పంచుకున్నారు.. 'మనం భయపడినప్పుడు పోలీసుల దగ్గరకు వెలతాము. కానీ పోలీసులు భయపడినప్పుడు ఎక్కడికి పరిగెత్తుతారు? అన్న పాయింట్ మీదనే కథాంశం తిరుగుతుంది. ఒక ఘోరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఓ పోలీస్ స్టేషన్ దెయ్యాల స్టేషన్‌గా మారుతుంది. గ్యాంగ్‌స్టర్ల దయ్యాల నుండి తప్పించుకోవడానికి పోలీసులందరూ భయంతో పరిగెత్తుంటారు' అని తెలిపాడు. కాగ తన మాటలో ఈ సినిమాపై వర్మ చాలా కాన్ఫిడెంట్‌గా ఉన్నట్లు- కనిపిస్తున్నారు. ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

# రెడీ అవుతోన్న రానానాయుడు వెబ్ సిరీస్2



వెంకటేష్, రానా కాంబోలో తెరకెక్కిన 'రానానాయుడు' వెబ్ సిరీస్ ఎలాంటి హిట్ అందుకుందో తెలిసిందే. 2023 మార్చిలో రిలీజ్ కాగా బోల్డ్ అంశాలతో ఈ సిరీస్‌ను తెరకెక్కించిన తీరుపై చాలా విమర్శలు వచ్చాయి. ఫ్యామిలీ హీరోగా వెంకటేష్‌కు ఉన్న ఇమేజ్‌ను ఈ సిరీస్ కొంత డ్యామేజ్ చేసింది. దాంతో సెకండ్ సీజన్‌లో బోల్డ్‌నెస్ బాగా తగ్గించినట్లు- సమాచారం. ఇక 'రానా నాయుడు' సీజన్ 2కు సంబంధించిన షూటింగ్ పార్ట్ చాలా రోజుల క్రితమే పూర్తయినట్లు వార్తలు వినిపంచగా.. తాజాగా ఈ మూవీపై ఓ అప్‌డేట్ వైరల్ అవుతోంది. డీజే టిల్లు హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన 'జాక్' ప్రీ రిలీజ్ ఈవెంట్ రీసెంట్ గా హైదరాబాద్‌లో జరిగింది. ఈ వేడుకకు రానా దగ్గుబాటి ముఖ్య అతిథిగా హాజరు కాబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. కానీ వేడుకలో రానా దగ్గుబాటి కనిపించలేదు. అయితే రానా దగ్గుబాటి రాకపోవడం పై ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో సిద్ధు జొన్నలగడ్డ క్లారిటీ ఇచ్చాడు. రానా ముంబాయిలో 'రానా నాయుడు' వెబ్‌సిరీస్‌కు డబ్బింగ్ పనిలో ఉన్నాడు అని తెలిపాడు. ఇక ప్రస్తుతం వెంకటేష్‌తో పాటు- రానా తమ పాత్రలకు డబ్బింగ్ చెబుతోన్నట్లు తెలిసింది. అంతే కాదు మే నెలలోగా ప్రీ ప్రొడక్షన్ పనులు మొత్తం కంప్లీట్ చేసి, జూన్‌లో ఈ వెబ్‌సిరీస్ ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనే ఆలోచనలో మేకర్స్ ఉన్నారట. కాగా నెట్‌ప్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానున్న ఈ సీజన్ 2లో వెంకటేష్, రానాతో పాటు- అర్జున్ రాంపాల్, కృతి కర్బందా, సుర్వీన్ చావ్లా కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. యాక్షన్ -క్రైమ్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ వెబ్‌సిరీస్‌కు కరణ్ అన్షుమాన్, సూపర్న్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు.

# విశ్వంభర నుంచి 12న రామరామ లిరికల్ సాంగ్



మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న తాజా చిత్రం విశ్వంభర. బింబిసారా దర్శకుడు వసిష్ఠ మల్లిడి డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమా సోషియో ఫాంటాషి నేపథ్యంలో తెరకెక్కుతుంది. చిరు సరసన కోలీవుడ్ స్టార్ బ్యూటీ- త్రిష హీరోయిన్ గా నటిస్తోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ కు మంచి స్పందన లభించింది. చాలా కాలంగా సెట్స్ పై ఉన్న విశ్వంభర నుండి ఈ మధ్య రిలీజ్ అవుతున్న పోస్టర్స్ లో చిరు లుక్ మెగా ఫ్యాన్స్ ను ఫుల్ ఖుషి చేసింది. వింటేజ్ చిరు ఈజ్ బ్యాక్ అనేది కామెంట్స్ వినిపించాయి. ?ఆ సంతోషాన్ని మరింత రెట్టింపు చేసేందుకు యూనిట్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. విశ్వంభర ఫస్ట్ లిరికల్ సాంగ్ రిలీజ్ డేట్ ప్రకటించింది. ఈ నెల 12 న హనుమాన్ జయంతి సందర్భంగా విశ్వంభర ఫస్ట్ లిరికల్ ' రామ రామ' సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు. అందుకు సంబంధించి అధికారక పోస్టర్ రిలీజ్ చేసారు మేకర్స్. ఆస్కార్ విన్నర్ ఎం ఎం కీరవాణి ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. చిరు నుండి లాంగ్ గ్యాప్ తర్వాతవస్తున్న సినిమా కావడంతో మెగా స్టార్ ఫ్యాన్స్ విశ్వంభరపై భారీ అంచనాలు పెట్టు-కున్నారు. జగదేక వీరుడు అతిలోక సుందరి వంటి సినిమా రాబోతోందని అభిమానులు భావిస్తున్నారు. సోషియో ఫాంటాసి కథ నేపథ్యం కావడంతో గ్రాఫిక్స్ వర్క్ డీలే అవడంతో విశ్వంభర రిలీజ్ డేట్ ఎప్పుడనేది క్లారిటీ లేదు.





# రవితేజ 'మాస్ జాతర' నుంచి ఫస్ట్ సింగిల్ అప్‌డేట్

మాస్ మహరాజా రవితేజ హిట్టు కొట్టి చాలా కాలమవుతుంది. అప్పుడెప్పుడో ధమాకాతో హిట్టు అందుకున్న ఈ మాస్ హీరో ఆ తర్వాత మళ్లీ విజయం చూడలేదు. గతేడాది వచ్చిన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు పరాజయం అందుకున్నాయి. దీంతో ఎలాగైన హిట్టు కొట్టాలనే కసి మీదా ఉన్నాడు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. 'మనదే ఇదంతా' ట్యాగ్‌లైన్. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీలీల కథానాయికగా నటిస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు.

# కథాబలం లేకుండా కామెడీ..చేయాలనుకున్నారు

**● తికమక పెటించిన జాక్**

సిద్ధు జొన్నలగడ్డ, వైష్ణవి చైతన్య, ప్రకాశ్‌రాజ్, నరేశ్, రాజేశ్ ఖట్టర్, బ్రహ్మాజీ, వీటీవీ గణేశ్ తదితరులు నటించిన జాక్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. జోష్‌కు మారుపేరైన ఆయన 'బొమ్మరిల్లు' భాస్కర్‌తో జట్టు- కట్టి 'జాక్ - కొంచెం క్రాక్' అంటూ ఆశ్చర్యపరిచారు. 'బేబి' ఫేం వైష్ణవి చైతన్య కథానాయికగా నటించడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఫీల్‌గుడ్ మూవీలకు కేరాఫ్ అడ్రస్ అయిన 'బొమ్మరిల్లు' భాస్కర్ ఎలాంటి ప్రభావం చూపించారన్నదే ముఖ్యం. పాబ్లో నెరుడా అలియాస్ జాక్ (సిద్ధు జొన్నలగడ్డ) చురుకైన నేటితరం యువకుడు. జీవితంలో ఏం చేసినా అందులో ఫన్ ఉండాలనేది సిద్ధాంతం. ఫన్ లేకుండా చేసే పని నరకంతో సమానమని నమ్ముతుంటాడు. అతని తత్వం నచ్చకపోవడంతో చాలా ఇంటర్వ్యూల్లో తిరస్కరణకి గురవుతాడు. దేశాన్ని రక్షించడంలో ముందుండే 'రా' విభాగంలో చేరాలని ఇంటర్వ్యూకి వెళతాడు.




అందులో ఎంపిక కాకముందే ఆపరేషన్ బటర్ ఫ్లై పేరుతో ఓ మిషన్ మొదలుపెడతాడు. తనలాగే 'రా' విభాగంలో చేరాలనుకున్న ఐపీఎస్ అధికారి రంగనాథ్‌తో కలిసి పొంచి ఉన్న ఉగ్ర ముప్పుని పసిగట్టి, వాళ్లని పట్టుకునేందుకు రంగంలోకి దిగుతాడు. మరి ఉగ్రవాదుల పన్నాగాన్ని జాక్ తిప్పికొట్టాడా?'రా'లో అతనికి ఉద్యోగం వచ్చిందా లేదా అన్నదే చిత్రకథ. దేశానికి ముందుంటూ శత్రువుల కుట్రల నుంచి కంటికి రెప్పలా కాపాడేదే 'రా' ..అంటూ ఆ విభాగం ఎంత కీలకమైందో ఈ సినిమాలో దర్శకుడు చెప్పాడు. అలాంటి కీలక విభాగం ఎంత పకడ్బందీగా పనిచేస్తుందో.. దేశభద్రత, ప్రతిష్టకి సంబంధించిన ఆ వ్యవహారాలు ఎంత సీరియస్‌గా సాగుతుంటాయో ఊహించుకోవచ్చు. అలాంటి నేపథ్యాన్ని 'ఫన్' కోణంలో ఆవిష్కరించాలని ఎవరైనా అనుకుంటారా? కానీ, ఆ అవసరం బలంగా పడినట్టుంది దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్‌కు. 'టిల్లు స్క్వేర్' తర్వాత సిద్ధు జొన్నలగడ్డ చేసిన చిత్రమిది. టిల్లులా ఫన్ పంచుతాడనే అంచనాలతో ప్రేక్షకులు వస్తే? ఆ అంచనాకి తగ్గట్టుగా హీరో అల్లరి చేయకపోతే ప్రేక్షకులు నిరుత్సాహపడతారేమోననే సందేహాలు బలంగా వెంటాడినట్టు-న్నాయి. అందుకే సన్నివేశాల్ని టిల్లు ఇమేజ్‌కు అనుగుణంగా మార్చేసి, 'రా' విభాగంలోకి తీసుకెళ్లి అల్లరి చేయించాడు. ఎదురుగా ఉన్నది ఉగ్రవాదులైనా, రా అధికారులైనా ఇంకెవరైనా సరే ఓ ఆట ఆడుకుంటూ ఉంటాడు జాక్. ఐపీఎస్‌గా పనిచేస్తున్న రంగా దగ్గరికి వెళ్లి 'నువ్వూ, నేను రా ఏజెంట్స్, మనం ఓ మిషన్‌లో భాగంగా పనిచేస్తున్నామని తన చుట్టూ తిప్పుకొంటాడు హీరో.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861